


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:67:- సోమవారం 20 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు18:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

### ఏఐకి చిరునామాగా

# ఏపీని మార్చుతాం

- గూగుల్ రాకపై మూర్ఖుల విమర్శలను పట్టించుకోం జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 15 వేలు ఆదా
- రాష్ట్రాన్ని పీడించిన రాక్షసుణ్ణి ప్రజలు ఓటుతో తరిమేశారు
- వైకుంఠపాళి వద్దు సుస్థిర పాలనతోనే అభివృద్ధి
- విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో సీఎం చంద్రబాబు
- బీసెంట్ రోడ్‌లో చిరు, వీధి వ్యాపారులతో మాట్లాడిన సీఎం...
- జీఎస్టీ సంస్కరణలతో ధరల తగ్గింపు గురించి అడిగి తెలుసుకున్న చంద్రబాబు






**విజయవాడ,అక్టోబర్ 19,(మనసులోమాట):** విశాఖపట్నానికి గూగుల్ ఏఐ డాటా సెంటర్ రావడాన్ని జీర్ణించుకోలేని కొందరు మూరు?లు రాజకీయ కక్షతో అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, అటువంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏర్పాటు వల్ల 12 దేశాలకు సేవలు అందుతాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల, విదేశాల్లో పెడుతున్న అతి పెద్ద పెట్టుబడి కూడా ఇదే కావడం గర్వకారణమన్నారు. హైదరాబాద్ అభివృద్ధి వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం అక్కడి నుంచే వస్తోందని, ఇప్పుడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీని ఏఐకి చిరునామాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఏఐ వల్ల రాబోయే పదేళ్లలో ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని... ప్రపంచంలోనే తెలివైన వారికి చిరునామాగా ఏపీ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన దీపావళి వేడుకల్లో సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2

## దీపకాంతుల నగరి అయోధ్యాపురి



- సరయు నది తీరంలో అట్టహాసంగా దీపోత్సవ్
- ఏకకాలంలో 26.17 లక్షల దీపాలు వెలిగించిన భక్తులు
- ఒకేసారి 2,128 మంది నదీ మాతకు హారతి
- గిన్నిస్ బుక్ రికార్డ్స్‌లో రెండు ఫీట్లకు స్థానం

**లక్నో, అక్టోబర్ 19,(మనసులోమాట):** దీపావళి పర్వదినా న్ని పురస్కరించుకుని రామజన్మభూమి అయోధ్యాపులోని రామ్ కీ పైడీ ఘాట్‌లో

మిగతా 2

# ఈ మారీచులతో జాగ్రత్త



- ప్రజాస్వామ్య యుద్ధంలో అంతా కలసి ఓడించారు
- ఆ అక్కసుతో ప్రజల మధ్య విభేదాల సృష్టికి కుట్రలు
- ఈ నయా నరకాసురులకు గుణపాఠం చెప్పాలి
- ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తి అందిపుచ్చుకోవాలి
- ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు

**అమరావతి, అక్టోబర్ 19,(మనసులోమాట):** దీపకాంతులతో శోభాయమానంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలుగు

మిగతా 2

### ఇద్దరూ విప్లవ

# ద్రోహులే..శిక్ష తప్పదు..

### మావోయిస్టు కేంద్ర కమిటీ సంచలన లేఖ



**అక్టోబర్ 19,(మనసులోమాట):** దేశంలో మావోయిస్టుల లొంగుబాట్లు జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. లొంగుబాట్లపై మావోయిస్టు కేంద్ర కమిటీ తాజాగా లేఖ విడుదల చేసింది.ఈ లేఖలో పోలీసులు ఎదుట లొంగి పోయిన వారికి ప్రజలకే బుద్ధి చెబుతున్నారని హెచ్చరించడం సంచలనంగా మారింది. ఇటీవల మావోయిస్టుల కీలక నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలు పోలీసులు ఎదుట లొంగిపోయిన విషయం

మిగతా 2

### ప్రవాసులే బ్రాండ్

# అంబాసిడర్లు

- ఆస్ట్రేలియాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన
- సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో తెలుగు డయాస్పారాతో సమావేశం
- ఆస్ట్రేలియాలో తెలుగు వారి జోష్ మాస్ జాతరను తలపిస్తోందంటూ హర్షం
- రాష్ట్ర పునర్నిర్మాణానికి ఎన్నారైలు బ్రాండ్
- అంబాసిడర్లుగా మారాలని పిలుపు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని ఉద్ఘాటన




**అమరావతి, అక్టోబర్ 19,(మనసులోమాట):** రాష్ట్రం కోసం ప్రవాసాంధ్రులు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. అందరం ఐక్యంగా రాష్ట్రాన్ని పునర్నిర్మిద్దామని వ్యాఖ్యానించారు. తెలుగువారు మళ్లీ గర్వంగా తలెత్తుకునే రోజులు రావాలని ఆకాంక్షించారు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన లోకేశ్‌కు ఆదివారం సిడ్నీలో ఘనస్వాగతం లభించింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రవాసాంధ్రుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని.. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. కేంద్రం సహకారం వల్లే గూగుల్ డేటా సెంటర్ రాష్ట్రానికి వచ్చిందన్నారు. గూగుల్ ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యమని స్పష్టంచేశారు.కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతాలు, ఎన్‌టీపీసీ గ్రీన్ ప్రాజెక్టు.. ఇలా అనేక కార్యక్రమాలను శర వేగంగా చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పీపీ ఏలను రద్దు చేసి ఖజానాకు ఆర్థికంగా నష్టం చేస్తే.. తాము అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకెళ్తున్నామన్నారు. రాష్ట్రా భివృద్ధికి ప్రవాసాంధ్రులు బ్రాండ్ అంబాసిడార్లుగా మారాలని అభ్యర్థించారు. ఈ 16 నెలల్లో విశాఖ ఉక్కును కాపాడు కున్నామని.. అక్కడే రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకున్నామని.. ఆగిపోయిన అమరావతికి నిధులు తెచ్చుకుని వేగంగా పనులు చేస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని.. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తంచేశారు. ఇంకా ఏం చెప్పారంటే..

కసితో పనిచేస్తున్నాం..

రాష్ట్రంలో 50 మంది ఎమ్మెల్యేలు కొత్తవారే. వారిలో నేనూ ఒకడిని. 25 మంది మంత్రుల్లో

మిగతా 2



# దీపకాంతుల నగరి అయోధ్యాపురి

మొదటి పేజీ తరువాయి

ఆదివారం రాత్రి అట్టహాసంగా దిపోత్సవం జరిగింది. ఏకకాలంలో భక్తులు 26.17 లక్షల దీపాలు వెలిగించారు. 2,128 మంది ఒకేసారి నదీ మాతకు హారతినిచ్చారు. ఈ రెండు అరుదైన ఫీట్లకు గిన్నిస్‌బుక్‌లో స్థానం లభించింది. డ్రోన్‌ల సాయంతో గిన్నిస్ బుక్ ప్రతినిధులు దీపాలను లెక్కించారుఅనంతరం ఆ రాష్ట్ర పర్యాటక, సాం స్కృతిక శాఖ మంత్రి జైవీర్ సింగ్‌కు రికార్డు పత్రాలు అందజేశారు. రాష్ట్ర పర్యాటక శాఖ, అయోధ్య ఆలయ పాలకవర్గం, రామ్ మనోహర్ లోహియా అవధ్ యూనివర్సిటీ యాజమాన్యం సంయుక్తంగా గిన్నిస్ అవార్డులు అందుకున్నాయి. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి రిచర్డ్ స్టెన్నింగ్ మాట్లాడుతూ.. సరయూ నదీ తీరంలో రామ్ కీ పైడి వద్ద దీపావళి పండుగ సందర్భంగా జరిగిన ఈ దీపోత్సవం అద్భుతమైన ప్రదర్శన అని కొనియాడారు.అంతకుముందు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ నదీమాతకు హారతినిచ్చారు. అయోధ్య రామమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి ఆయన రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు వేషధారణలోని కళాకారులు ఆశీనులైన రథాన్ని లాగారు. దీపోత్సవం నేపథ్యంలో అయోధ్యకు దేశ నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు. వేడుకలకు హాజరైన వారితో అయోధ్యాపురి కిటకిటలాడుతున్నది.

యూపీకి అంతర్జాయ ఖ్యాతి: సీఎం యోగి ఆదిత్యనాథ్

అయోధ్యలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన దీపోత్సవ్ ఉత్తరప్రదేశ్‌కు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చిందని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజల విశ్వాసాలకు గౌరవిస్తూ, వారి మనోభావాలకు అనుగుణంగా తమ 'డబుల్ ఇంజిన్' సర్కా ర్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్సవంలో 26.71 లక్షలకు పైగా దీపాలు వెలిగించిన వారికి అభినందనలు తెలిపారు. వేడుక విజయవంతం కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతున్నదన్నారు.

# ఏఐకి చిరునామాగా ఏపీని మార్చుతాం

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. అనాథ పిల్లలతో కలిసి క్రాకర్ షోను వీక్షించారు. అనంతరం సభను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**రాక్షసుణ్ని ప్రజలు ఓటుతో తరిమేశారు**

ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పట్టి పీడించిన రాక్షసుణ్ని ప్రజలు ఓటు ఆయుధంతో తరిమేశారని, ఎన్డీఏ కూటమిని 94 శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందించింది. రాష్ట్రంలో మళ్లీ వైకుంఠపాళి వద్దు. డబుల్ ఇంజన్ సర్కారుతో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతోంది. 2019-24 మధ్య ప్రజలెవరూ సంతోషంగా పండుగలే జరుపుకోలేదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలంతా సుఖంగా ఉన్నారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవాలు దసరాతో ప్రారంభించి దీపావళి వరకూ నిర్వహిస్తున్నాం. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది. జీఎస్టీ వల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేలు ఆదా అవుతోంది. దీపావళి పండుగ ఒక సందేశం ఇస్తుంది. నరకాసురుడు సమాజాన్ని అతలాకుతలం చేస్తే శ్రీ కృష్ణుడు ఆ రాక్షసుణ్ణి వధించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాడు. అదే దీపావళిగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నాం**

'15 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం. తల్లికి వందనం, పింఛన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2 , అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి హామీలన్నీ అమలు చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యోగులకు దీపావళి సందర్భంగా ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ ఇస్తున్నాం. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తున్నాం. 4వ తరగతి ఉద్యోగుల గౌరవం పెంచేలా రీ డిజిగ్నేట్ చేస్తాం. ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్య సహా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తున్నాం. తెలుగుజాతి ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 25 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. మోదీ సారథ్యంలో మనదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. 'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పున్నమి ఘాట్‌లో నిర్వహించిన క్రాకర్ షోను అనాథ పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు వీక్షించారు.

**బీసెంట్ రోడ్డులో సీఎం**

దీపావళి వేడుకలకు హజరయ్యే ముందు బీసెంట్ రోడ్డులో సీఎం చంద్రబాబు పర్యటించారు. పలువురు చిరు, వీధి వ్యాపారులు, జనరల్ స్టోర్, చెప్పుల షాపు నిర్వాహకులతో మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు కారణంగా వస్తువుల ధరల తగ్గుదలను గురించి ఆయా వర్గాల వారిని అడిగి తెలుసుకున్నారు. చింతలపూడి దుర్గారావు అనే వీధి వ్యాపారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. తాను ప్రమిదలు, జ్యూట్ బ్యాగులు విక్రయిస్తానని తెలిపారు. ఆయనకున్న సమస్యలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. మరో వీధి వ్యాపారి యక్కలి బాలకృష్ణతో మాట్లాడారు. చదలవాడ వెంకటకృష్ణారావు అనే చెప్పుల షాపు యజమానితో మాట్లాడారు. వ్యాపారం నడుస్తున్న తీరు, చెప్పులపై జీఎస్టీ ఏ మేరకు తగ్గింది, విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. బట్టల షాపునకు వెళ్లి అందులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోన్న గొడవర్తి లక్ష్మీ అనే మహిళతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం కిరాణా షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడు బొడ్డు శ్రీనివాస్‌తో చంద్రబాబు ముచ్చటించారు. నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ఎంత వరకు ఉందని, ధరల వ్యత్యాసం గతానికి ఇప్పటికీ ఉన్న తేడా ఏ మేరకు ఉన్నాయనే అంశాన్ని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసెంట్ రోడ్‌కు వచ్చిన పలువురు కొనుగోలు దారులనూ సీఎం పలకరించారు. వారితో ఫోటోలు దిగి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు

# ఈ మారీచులతో జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. 'మన దేశంలో ప్రతి పండుగకూ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలిసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ, తమను ఓడించారనే అక్కసుతో, ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతిని రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. వీరిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి' అని ఆదివారం ఓ ప్రకటనలో పవన్ పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కాగా, దీపావళి పండుగ ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆకాంక్షించారు. ఆరోగ్యం కంటే గొప్ప సంపద లేదని, ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొంటూ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇద్దరూ విప్లవ
# ద్రోహులే..శిక్ష తప్పదు..

మొదటి పేజీ తరువాయి

తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ స్పందించింది. తాజాగా అభయ్ పేరుతో నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. మల్లోజుల, ఆశన్నలు విప్లవ ద్రోహులుగా అభివర్ణించింది. విప్లవ ద్రోహులుగా మారి శత్రువులు ఎదుట లొంగిపోయిన ఇద్దరికి తగిన శిక్ష ప్రజలే విధిస్తారు. అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. అలాగే, 2018లో ఒకసారి పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసింది. అప్పటి నుంచి మల్లోజుల బలహీనతలు బయటపడ్డాయి. 2020 కేంద్ర కమిటీ సమావేశంలో మల్లోజుల తప్పుడు భావజాలాన్ని లేవనెత్తారు. ఆయుధాలను వదిలిపెట్టడంపై మల్లోజుల వితండవాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇప్పుడు లొంగిపోతున్న వ్యవహారం.. పార్టీకి తాత్కాలిక నష్టం మాత్రమే. ప్రాణ భీతితో ఎవరైనా లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ.. పార్టీకి నష్టం కలిగితే ప్రజలే బుద్ధి చెబుతారు. కేంద్ర కమిటీతో చర్చించకుండానే మల్లోజుల లొంగిపోయాడు అని రాసుకొచ్చింది. ప్రస్తుతం లేఖ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది

# ప్రవాసులే బ్రాండ్ అంబాసిడర్లు

మొదటి పేజీ తరువాయి

17 మంది కొత్తవారే. మేమంతా కసితో, పట్టుదలతో పనిచేస్తున్నాం. 1995లో చంద్రబాబు ఏ మ్యాజిక్ చేసి తెలుగువారు తలెత్తుకుని తిరిగేలా చేశారో అదే మ్యాజిక్ మళ్లీ చేయాలని ఆయన అహర్నిశలూ కష్టపడుతున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా తీసుకెళ్తున్నారు. అంతర్జాతీయంగా ఏ దేశానికి వెళ్లినా తెలుగువారు కనిపిస్తారు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా దాకా తెలుగువారు లేని దేశమేదీ ప్రపంచంలో లేదు. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక తెలుగువాడిని అధికారిగా నియమించింది. ఆస్ట్రేలియా ప్రధానికి కూడా ఈ స్థాయిలో స్వాగతం ఉండదని సదరు అధికారి నాతో చెప్పారు. ఇక్కడి తెలుగువారి జోష్ వేరు. జాతర మాస్‌గా ఉంది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. తెలుగువారి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేశారు. సీఎంగా గద్దె దింపితే ఢిల్లీని గడగడలాడించి తిరిగి గద్దెనెక్కారు. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటారు. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు అమలు చేసి రాష్ట్రాభివృద్ధికి మార్గం చూపారు.

అప్పుడు ఎగతాళి చేశారు..

కంప్యూటర్ కూడు పెడుతుందా అని ఆనాడు చాలా మంది చంద్రబాబును ఎగతాళి చేశారు. ఫ్లైఓవర్లు కడితే అభివృద్ధి జరిగినట్టా అని గేలి చేశారు. విమానాశ్రయాలు నిర్మిస్తే ఏం జరుగుతుందని ఆనాడు అవమానకరంగా మాట్లాడారు. అలా మాట్లాడిన వారి నోట ఇప్పుడు మాట రావడం లేదు. క్వాంటమ్ కంప్యూటింగ్ మాకే అర్థం కావడం లేదు. చంద్రబాబు మాత్రం నిశితంగా విశ్లేషిస్తున్నారు. అందుకే ఆయన్ను విజనరీ అంటాం. ఇంకొకరిని (పరోక్షంగా జగన్‌ను ప్రస్తావిస్తూ) ప్రిజనరీ అంటాం. ఇప్పుడు అర్థమైందా రాజా! ఆస్ట్రేలియాలోని తెలుగువారిని నాన్ రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐ) అంటారు. నేను మాత్రం మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్ (ఎంఆర్ఐ) అని అంటాను. భారతీయులు సముద్రాలు దాటి వచ్చినా తమ దేశాన్ని, పుట్టిన ఊరును మరచిపోరు. విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారికి సొంత గడ్డపై ప్రేమాభిమానాలున్నాయి.

రాజకీయాలు మనకు అవసరమా అని నాడు బ్రాహ్మణి అడిగిందిభావోద్వేగానికి గురైన లోకేశచంద్రబాబును నాడు జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసినప్పుడు.. రాజకీయాలు మనకు అవసరమా అని తన భార్య బ్రాహ్మణి తనను ప్రశ్నించిందని లోకేశ్ వెల్లడించారు. గౌరవంగా బతుకుతున్న మనం రాజకీయాలతో ఇన్ని అవమానాలు భరించాలా అని అడిగిందని చెప్పా రు. ఈ సమయంలో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. 'చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు ప్రవాసులు ఎంతో బాధపడ్డారు. ఆయనకు, మా కుటుంబానికి మద్దతుగా నిలబడ్డారు. ఆస్ట్రేయాలోని ప్రతి నగరంలో నిరసనలు చేపట్టారు. ఆరోజు హైదరాబాద్‌కు 45 వేల మంది ప్రవాసులు వచ్చి చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇదే.. ప్రజాసేవ ద్వారా నాయకుడిగా ఆదరణ పొందేందుకు నాకు స్ఫూర్తినిచ్చింది. మంచి నాయకుడికి ప్రపంచమే అండగా నిలిచిందని.. అందుకే రాజకీయాల్లో కొనసాగాలని ఆరోజున బ్రాహ్మణితో చెప్పాను. చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతూ ప్రవాసులు తమ తమ గ్రామాలకు వెళ్లి పార్టీలు, ఎజెండాలు చూడకుండా కూటమి అభ్యర్థుల విజయం కోసం కష్టపడడం వల్లే 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో గెలిచాం. ఇలాంటి వేవ్ వస్తుందని నేనూహించలేదు. ఈ గెలుపు వెనుక ప్రతి ఒక్కరి కష్టం దాగి ఉంది. ఈ అద్భుత విజయం నాలో స్ఫూర్తిని నింపింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మరింత కష్టపడతా' అని హామీ ఇచ్చారు.

# ధూమ్ ధామ్ దీపావళి

**భారత సాంప్రదాయంలో అతి ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా చిన్నా, పెద్దా అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి. దీపాల వెలుగుల్లో ధూమ్.. ధామ్.. గా తారాజువ్వల మోతలతో సందడిగా మారే దీపావళి జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ.**

అమరావతి ప్రత్యేక ప్రతినిధి ( మనసులో మాట):

దీపావళి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ. ఇంట్లోకి నూతన వెలుగులు తీసుకొచ్చే మహత్తర పండుగ. అందరి ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినం. మతంతో సంబంధం లేకుండా చాలా వరకు అందరూ కలిసి ఆనందోత్సాహంతో దీపావళి జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ అమవాస్య రోజు ఈ పర్వదినం వస్తుంది. ఈ ఏడాది అక్టోబరు 20వ తేదీ సోమవారం జరుపుకోనున్నారు.

పురాణ కథనం ప్రకారం..భూదేవి, వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు.. శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వర గర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన శ్రీ మహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేశాడు. నరకాసుర సంహారంతో అందరూ అనందంగా పండుగ చేసుకున్నారు. చతుర్దశి నాడు నరకుడి మరణించగా, ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. రాత్రి వేళలో ఈ పండగను జరుపుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, రకరకాల పండి వంటలు తయారు చేస్తారు. సంధ్యా సమయంలో గోగు



కర్రలకు గుడ్డ పీలికలతో కాగడాలు కట్టి, వెలిగించి, గుమ్మాల్లో నేల మీద కొడుతూ... 'దిబ్బీ దిబ్బీ దీపావళి, మళ్ళీ వచ్చే నాగుల చవితి, పుట్ట మీద జొన్నకర్ర, పుటుక్కు దెబ్బ!' అని పాడతారు. గోగు కర్రల్ని ఎవరూ తొక్కని చోటవేసి, వెనక్కి తిరిగి చూడకుండా కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్లి శుభానికి మిఠాయి తింటారు. ఇలా చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని నమ్మకం.ఆతర్వాత ఇంటిని దీపాలతో అలంకరిస్తారు. మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిది. లక్ష్మీదేవికి ఇష్టమైన నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే అమ్మ అనుగ్రహం లభిస్తుంది. గుమ్మం, తులసి దగ్గర మాత్రం తప్పనిసరిగా మట్టి ప్రమిదలో నువ్వుల నూనె లేదా ఆవు నేతితో దీపాలు వెలిగించాలి. ప్రదోష సమయంలోనే లక్ష్మీ దేవి పూజ చేస్తారు. ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధన ధాన్యాలు, అష్ట ఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. దీపావళి రోజున లక్ష్మీపూజతో తమ వ్యాపారం వృద్ధి చెందుతుందని వ్యాపారులు నమ్ముతారు. కొత్త బంగారు, వెండి ఆభరణాలు పూజలో పెడితే శుభప్రదం.



# వైకాపాది రాజకీయ దిగజారుడుతనం

**కులాల కుంపట్లు రాజే యాలనుకోవడం రాక్షస మనస్తత్వం - గుణపాఠం చెప్పినా బుద్ధి మారలేదు**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం**



నెల్లూరు **అక్టోబరు 19(మనసులో మాట), :**

ఘటనకు కుల రంగు పులిమి వైకాపా విష ప్రచారం చేయడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి, దివాళా కోరుతనానికి పరాకాష్ట అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.. ఆదివారం ఆయన పాలకొల్లులో మీడియాతో మాట్లాడారు. నెల్లూరు ఘటనకు కుల రంగు పులిమి.. అక్కడి శవ రాజకీయాల సృష్టించి ఆ మంటల్లో చలికాచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఇద్దరు వ్యక్తిగత గొడవలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆ రెండు కులాలకు ఏమిటి సంబంధం..? అని ఆయన నిలదీశారు. నిందితుడ్ని, అతని తండ్రిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపించిందన్నారు. బాధిత కుటుంబానికి వెన్నుదన్నుగా నిలచిందన్నారు. వాస్తవాన్ని వక్రీకరించి వైకాపా అవాకులు చావాకులు పేలడం కుల రంగు పూలమాలనుకోవడం ఆ పార్టీ రాజకీయ గజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కోడి గుడ్డు కి.. బోడి గుండుకి ముడి పెట్టినట్టు వైకాపా వికృత చేష్టలను, దిగజారుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారని మంత్రి పేర్కొన్నారు.కాపులపై వైకాపా వలకబోస్తోన్న మొసలి కన్నీరు చూసి ఆ సామాజిక వర్గీయులే నివ్వెరచేశారు పోతున్నారని ఎద్దేవా చేశారు.అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ కాపులకు చేసిన మేలు కాపుల గుండెల్లో ఉందన్నారు..కాపులకు రాజకీయ అధికారంలో అత్యధిక భాగస్వామ్యం కల్పించిన పార్టీ.. తెలుగుదేశమే అన్న సంగతి గణాంకాలు తీస్తే వాస్తవాలు వెల్లడవుతాయని రామానాయుడు స్పష్టం చేశారు. పేటీఎం బ్యాచులతో, పెయిడ్ ఆర్టిస్టులతో సాక్షి మీడియాతో కులాల మధ్య చిచ్చు రగల్చటం దేశద్రోహ నేరం కన్నా దారుణమన్నారు. విష ప్రచారాలు చేసే అసాంఘిక శక్తుల పైన, వారిని వెనక ఉండి నడిపిస్తున్న వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే రాజకీయ ముసుగులో నేరగాళ్లు సృష్టించే వదంతులు, చేసే విష ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చే చేశారు. కూటమి ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత గడచిన 16 నెలల్లో జరిగిన అభివృద్ధిని,. అమలు గణాంకాలతో సహా వివరించారు. కూటమి ప్రభుత్వానికి రోజురోజుకీ ప్రజల్లో పెరుగుతున్న జనాదరణను చూసి ఓర్వలేని వైకాపా విష ప్రచారం చేస్తూ తన రాక్షస ప్రవృత్తిని బయట పెట్టుకుంటుందన్నారు.. అ కృత్యాలు, అరాచకాలు, అవినీతి, శవ రాజకీయాల పునాదుల మీద ఏర్పడ్డ వైకాపా ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్నా పాఠాలు, గుణ పాఠాలు నేర్వలేదని రామానాయుడు విమర్శించారు

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి అక్టోబరు 19(మనసులో మాట), :**



దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో చీకట్లను చెరిపేసి సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కాలని, సాంస్కృతిక, కళా వైభవం విలసిల్లాలని, ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థించారు. పర్యావరణ హితంగా దీపావళిని ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

## రష్యా కీలక గ్యాస్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ దాడి..

- ఓరెన్‌బర్గ్ : రష్యాలోని ఓరెన్‌బర్గ్ ప్రాంతాంలోని అతిపెద్ద గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. కీవ్‌కు తూరువైపు 1,700 కిలోమీటర్ల దూరం చొచ్చుకొచ్చి మరీ ఈ దాడి చేయడం గమనార్హం. ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి దాడుల శక్తిని గణనీయంగా పెంచుకొందనడానికి ఈ దాడి ఉదాహరణగా నిలిచింది. ఈ దాడి కారణంగా ప్లాంట్లలోని ఓ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత వీటిని అదుపులోకి తెచ్చినట్లు ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని వెల్లడించారు. దాడి చోటు చేసుకొన్న ప్రదేశం జనావాసాలకు అతి దగ్గరగా ఉందని చెప్పారరష్యాలోని సుదూర ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ దళాలు డ్రోన్లు దాడులు చేస్తున్నాయి. గత నెలలో దాదాపు 2,000 కిలోమీటర్ల మేరకు లోపలకు చొచ్చుకొచ్చి దాడికి తెగబడ్డ ఘటనలున్నాయి. రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు ఇది



సవాలుగా మారింది. సైబీరియా, ఊరల్ పర్వతాల్లో చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొంటున్నాయి. తాజాగా సమర రీజయన్‌లో కూడా డ్రోన్ దాడి జరిగినట్టు తెలుస్తోంది. స్థానికులు ఇది చమురు రిఫైనరీని లక్ష్యంగా చేసుకున్నట్టు చెబుతున్నారు.

# వెలుగులు నింపే దీపావళి

**అమరావతి ప్రత్యేక ప్రతినిధి ( మనసులో మాట):**

దీపావళి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ. అమావాస్య కారుచీకటిని తొలగించడానికి దీపాలతో వెలుగు నింపడం ఈ పండుగ సంప్రదాయం. మనలోని అజ్ఞాన అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించాలనేది దీని అంతరార్థం. అందరి క్షేమం, సంతోషాన్ని కోరుకుంటూ జరుపుకునే ఈ దీపావళి పండుగను కులమతాలకు అతీతంగా భారతదేశ వ్యాప్తంగా కలిసి ఆనందోత్సాహంతో జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ అమవాస్య రోజు ఈ పర్వదినం వస్తుంది. ఈ ఏడాది నవంబరు 20వ తేదీ సోమవారం జరుపుకోనున్నారు. దీపావళి పండుగ అంటే అందరికీ ఇష్టమే. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ సంతోషంగా కలిసి పిండివంటలు చేసుకుంటారు. దీపాలంకరణతో ఇంటిని ముస్తాబు చేసి.. కాంతులు విరజిమ్మే టపాసులతో ఎంతో వైభవంగా జరుపుకునే ఈ దీపావళి నాడు సిరిసంపదలకు ప్రతీక అయిన లక్ష్మీదేవిని, గణపతిని కూడా ఆరాధిస్తారు.

**పురాణ కథనం ప్రకారం..**

భూదేవి, వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు.. శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వర గర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన శ్రీ మహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింప జేశాడు. నరకాసుర సంహారంతో అందరూ ఆనందంగా పండుగ చేసుకున్నారు. చతుర్దశి నాడు నరకుడి మరణిం చగా, ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకు న్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. రాత్రి వేళలో ఈ పండగను జరుపుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, రకరకాల పండి వంటలు తయారు చేస్తారు. సంధ్యా సమ యంలో గోగు కర్రలకు గుడ్డ పీలికలతో కాగడాలు కట్టి, వెలిగించి, గుమ్మాల్లో నేల మీద కొడుతూ... 'దిబ్బీ దిబ్బీ దీపావళి, మళ్ళీ వచ్చే నాగుల చవితి, పుట్ట మీద జొన్నకర్ర, పుటుక్కు దెబ్బ!' అని పాడతారు. గోగు కర్రల్ని ఎవరూ తొక్కని చోటవేసి, వెనక్కి తిరిగి చూడకుండా కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్లి శుభానికి మిఠాయి తింటారు. ఇలా చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని నమ్మకం. తర్వాత ఇంటిని దీపాలతో అలంకరిస్తారు. మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిది. లక్ష్మీదేవికి ఇష్ట మైన నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే అమ్మ అను గ్రహం లభిస్తుంది. గు మ్మం, తులసి దగ్గర మాత్రం తప్పనిసరిగా మ ట్టి ప్రమిదలో నువ్వుల నూనె లేదా ఆవు నేతితో దీపాలు వెలిగించాలి. ప్రదోష సమయంలోనే లక్ష్మీ దేవి పూజ చేస్తారు. ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధన ధాన్యాలు, అష్ట ఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. దీపావళి రోజున లక్ష్మీ పూజతో తమ వ్యాపా రం వృద్ధి చెందు తుందని వ్యాపారులు నమ్ముతారు. కొత్త బంగారు, వెండి ఆభరణాలు పూజలో పెడితే శుభప్రదం అంటారు మన పూర్వీకులు.

దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. మనం వెలిగించే దీపం మనలోని చెడుచీకట్లను పారద్రోలి, వెలుగులను ఆహ్వానించే దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, సంతోషం, శుభాలను నింపుతుంది. ఈ పర్వదినం చీకటిపై వెలుగు, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుంది. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలలో అతి ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా చిన్నా, పెద్దా అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి. దీపాల వెలుగుల్లో తారాజువ్వల మోతలతో ధూమ్.. ధామ్..సందడిగా మారే దీపావళి జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే అతిపెద్ద పండుగ. దీపావళి వచ్చిందంటే.. వీధుల్లో, రోడ్లపై ఎక్కడ చూసినా పటాకుల మోతే. పండుగకు రెండు, మూడు రోజుల ముందుగానే యువకులు, పిల్లలు బాణాసంచా కాల్చడం మొదలుపెడతారు. ఈ పండుగ మనకు మంచి మీద నమ్మకం, వెలుగు మీద విశ్వాసాన్ని నేర్పుతుంది.



## దీపావళి శుభాకాంక్షలు

దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటాము. దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం కాదు. చీకట్లను పారద్రోలి మన జీవితంలో సంతోషం, శాంతి, ప్రేమను వెలిగించడం. దీపావళి పర్వదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, జర్నలిస్టులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, కంచర్ల మీడియా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు. నేటి నుండి మీ అందరి జీవితం మరింత శోభాయమానంగా వెలుగొందాలని, లక్ష్మీ దేవి కటాక్షంతో సిరిసంపదలు, సకల శుభాలు కలగాలని.. కోరుకుంటూ...



**డా.కంచర్ల అచ్యుతరావు చైర్మన్ మరియు**
**మేనేజింగ్ డైరెక్టర్**
**కంచర్ల మీడియా గ్రూప్**

## జీవితాల్లో వెలుగులు నింపాలి

అజ్ఞానమనే చీకట్లను పారద్రోలి, మన జీవితాల్లో కాంతులు నింపే వెలుగుల పండుగ దీపావళి. దీపకాంతుల జ్యోతులతో.. సిరిసం పదల రాసులతో.. టపాసుల వెలుగులతో.. ఇం టిల్ల పాదికీ ఆనందాలు పంచే ఈ పర్వదినం సం దర్భంగా సకల శుభాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరు కుంటూ మీకు, మీ కుటుంబ సభ్యులందరికీ దీపావళి శుభాకాం క్షలు. మీ, మా, మన అందరి ఇంట శుభం జరగాలని కోరుకుంటూ... లక్ష్మీ అనుగ్రహ ప్రాప్తిరస్తు



**మేడవరపు రంగనాయకులు**
**వ్యవస్థాపక అధ్యక్షులు**
**తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం**

# కంచర్ల మీడియా కార్యాలయంలో దీపావళి వేడుకలు







**ఉద్యోగులు పాఠకులకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కంచర్ల అచ్యుతరావు.**



విశాఖపట్నం (మనసులో మాట) అక్టోబర్ 19: విశాఖ మహానగరం ఎంవిపి కాలనీ ఉషోదయ కూడలిలో గల కంచర్ల మీడియా సంస్థల కార్యాలయంలో దీపావళి వేడుకలు ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉద్యోగులు, సిబ్బంది ఒకరికొకరు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కంచర్ల మీడియా సంస్థల అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు ఉద్యోగులు పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బాణాసంచా సామగ్రిని కంచర్ల మీడియా సంస్థల సీఈవో శంకర నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం శంకర నాయుడు మాట్లాడుతూ మీడియా రంగంలో విప్లవాత్మక ఆలోచనలతో వస్తున్న కంచర్ల టీవీ న్యూస్, కంచర్ల ఎంటర్టైన్మెంట్ టీవీ, మనసులో మాట దినపత్రిక తెలుగు రాష్ట్రాల్లో సంచలనాలు సృష్టించబోతోందని వెల్లడించారు. అలాగే ఉద్యోగుల ఉజ్వల భవిష్యత్తు కోసం యాజమాన్యం మంచి ఆలోచనలు చేస్తోందని తెలిపారు. కంచర్ల గ్రూపులో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కుటుంబ సభ్యులు మాదిరిగా కలిసి మెలిసి సాగడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగులు సిబ్బందితోపాటు కంచర్ల గ్రూపు మీడియా సంస్థల పాఠకులకు సీఈవో శంకర నాయుడు దీపావళి శుభాకాంక్షలు కంచర్ల మీడియా కార్యాలయంలో దీపావళి వేడుకలు.



















# ఘనంగా జరిగిన సిజెఎఫ్ దీపావళి ఉత్సవాలు







విశాఖపట్నం అక్టోబర్ 20 (మనసులో మాట): సిటీ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దీపావళి ఉత్సవాలు ఘనంగా జరిగాయి సిఎజెఫ్ యూనియన్ లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్క పాత్రికేయునికి క్రాకర్ బాక్స్ మరియు మిఠాయి పంపిణీ విజయవంతంగా నిర్వహించారు నూతనంగా ప్రారంభించిన సిటీ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గడిచిన ఆరు నెలల్లోనే తారస్థాయికి చేరుకున్నాది అన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు.. అని కొంతమంది జర్నలిస్టు మిత్రులు వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు ముఖ్యంగా గతంలో విజయవంతంగా జరిపించిన దసరా సంబరాలు మరియు దీపావళి పండుగని పురస్కరించుకుని జరిపించిన దీపావళి ఉత్సవాలు వారిలో ఎంతో ఆతిథిగా నందాన్ని కలగజేశాయని కొంతమంది జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతి కంచర్ల మీడియా గ్రూప్ సీ ఈఓ శంకర్ కే సిటీ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమంతుల మనోజ్ కుమార్ గౌరవ అధ్యక్షులు ఆల్ఫా కృష్ణ ఉప అధ్య క్షులు రేగిడి రూప గుణ శేఖర్.. సెక్రటరీ కందుకూరి మహాలక్ష్మి పి ఆర్ ఓ మామిడి రవికుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.. ఈ యొక్క కార్యక్రమానికి కొంతమేరకు ఫైనాన్షియల్ సపోర్ట్ అందించిన ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ సినీ నిర్మాత డైరెక్టర్ మరియు వ్యాపారవేత్త. మనసులో మాట పత్రిక చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అయినటువంటి శ్రీ కంచర్ల అచ్యుతరావు కి యూనియన్ తరపున సభ్యులు అందరి తరపున అధ్యక్షులు శ్రీమంతుల మనోజ్ కుమార్ మరియు రేగిడి గుణశేఖర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి యొక్క ఆనందాన్ని పాత్రికేయులతో పంచుకున్నారు..!...









మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## విద్యుత్ బిల్లు (2025) వినాశకరం

విద్యుత్ (సవరణ) బిల్లు-2025 ముసాయిదాను కేంద్ర ప్రభుత్వ విద్యుత్ శాఖ అక్టోబర్ 9న వెలువరించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు అడ్రెస్ చేసిన ఈ ముసాయిదాపై తమ అభిప్రాయాలను 30 రోజుల్లోగా కేంద్ర విద్యుత్ శాఖకు పంపాలని ఆదేశించారు. ఈ బిల్లు, అందుకు కేంద్రం సమర్ధనలతో 57 పేజీల సుదీర్ఘమైన పత్రాలను పరిశీలిస్తే దేశానికి, ప్రజలకు, విద్యుత్ రంగానికీ పొంచివున్న ప్రమాదం బోధపడుతుంది. సూటిగా చెప్పాలంటే ఇది విద్యుత్ పంపిణీ రంగాన్ని ప్రైవేటీకరించడానికి, విద్యుత్ రంగంలో రాష్ట్రాలను ఉత్సవ విగ్రహాలుగా మార్చి కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని పెంచడానికీ అని స్పష్టమవుతోంది. బిల్లులోని కొన్ని అంశాలు, వాటి పర్యవసానాల గురించి చర్చిద్దాప్రైవేటుకు పెత్తనఇప్పుడు మన రాష్ట్రంలో మూడు డిస్కాముల్లా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 67 డిస్కాములున్నాయి. అందులో 16 ప్రైవేటు సంస్థలు నడిపేవి. ఢిల్లీ, ముంబాయి, గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఒడిషా తదితర రాష్ట్రాల్లో అదానీ పవర్, టాటా పవర్, టోరెంట్, సిఇఎస్సి వంటి కార్పొరేట్ సంస్థలవే ఆ డిస్కాములు. ఢిల్లీలో విద్యుత్ బిల్లుల మాయ గురించి గత పదేళ్లలో కథలు కథలుగా చెప్పుకోవడం గురించి అందరికీ తెలిసిందే! ప్రపంచ బ్యాంకు సంస్కరణలు వచ్చిన తొలినాళ్లలోనే ఒడిషాలో ప్రైవేటు డిస్కాములు వచ్చినా, పెను తుఫాను సందర్భంగా వారు చేతులెత్తేయడం, తిరిగి ప్రభుత్వపరం కావడం మరీ పాత చరిత్ర కాదు. తాజా బిల్లు ప్రధాన లక్ష్యం డిస్కాముల ప్రైవేటీకరణ లేదా ప్రభుత్వ రంగ డిస్కాముల మౌలిక వసతులను ప్రైవేటువారు యథేచ్ఛగా వాడుకోవడం. కుక్కను చంపాలంటే ముందు దానికి పిచ్చిది అని పేరు పెట్టాలన్న సూత్రం ప్రకారమే ఇప్పుడున్న డిస్కాములు నష్టాల ఊబిలో కూరుకుపోయాయన్న అభియోగాన్ని ఈ బిల్లులోనూ ఏకరువు పెట్టారు. డిస్కాములన్నిటికీ కలిపి రూ. 6.9 లక్షల కోట్ల నష్టాలున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలు, ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణం. కానీ డిస్కాములను బదనాం చేయడానికి పూనుకోవడం 'పిచ్చి కుక్క' సిద్ధాంతం తోనేప్రభుత్వ డిస్కాములను ముంచి%ప్రైవేటు డిస్కాములకు అధికారాలు కల్పించేందుకు ఈ బిల్లులో 'ఎలక్ట్రిక్ లైన్ అథారిటీ' అన్నది కొత్తగా తీసుకొచ్చారు. ఒకప్పటి రాష్ట్ర విద్యుత్ బోర్డులు, వాటి వారసత్వంగా ఏర్పడిన డిస్కాములకు ఎలక్ట్రికల్ లైన్లు వేయడానికి, శాశ్వత కట్టడాలు, స్థిరాస్తుల విషయంలో అవసరమైన చర్యలు తీసుకునే అధికారాలున్నాయి. ఇప్పుడు అలాంటి అధికారాలన్నీ ఈ అథారిటీ పేరిట ప్రైవేటు డిస్కాములకు అప్పగించాలని ప్రతిపాదించింది. మరోవైపున ఇప్పటికే వున్న ప్రభుత్వ డిస్కాముల మౌలిక వసతులను ఎలక్ట్రిక్ లైన్ అథారిటీ (ప్రైవేటు డిస్కాములు) వాడుకునేందుకు కొత్తగా కొన్ని సెక్షన్లు చేర్చారు. కొత్తగా ఒక పోల్ కూడా వెయ్యకుండానే ప్రైవేటు డిస్కాములు తమకు నచ్చిన వినియోగదారులకు (ప్రధానంగా సంపన్నులకు) కనెక్షన్లు ఇచ్చేసి చార్జీలు వసూలు చేసుకుంటాయి. మౌలిక వసతులు వాడుకున్నందుకుగాను డిస్కాములకు రుసుము చెల్లించాలి అని బిల్లులో పేర్కొన్నారు కానీ అది నామమాత్రంగానే వుంటుందన్న విషయం బహిరంగ రహస్యమే. తామే కొత్తగా ఏర్పాటు చేసుకోదలిస్తే సొంతంగా మౌలిక వసతులతో సహా సమకూర్చుకుంటాయి. ప్రభుత్వ డిస్కాముల మౌలిక వసతులను ఉపయోగించుకొని సొంత కనెక్షన్లు ఇవ్వొచ్చనుకుంటే ఆ మార్గంలోనూ ప్రైవేటు డిస్కాములు వస్తాయి. అయితే, చౌకగా పాలు దొరికితే గేదెను కొని సంరక్షించే అమాయకులెవరూ వుండరు. కార్పొరేట్లు అమాయకులు కానే కాదు. కాబట్టి ప్రైవేటు మాయాజాలంతో ప్రభుత్వ డిస్కాములను ముంచేయడం ఖాయం. అందుకు బాటలు వేయడమే ఈ కొత్త బిల్లు లక్ష్యంక్రాస్ సబ్సిడీలు కుదరవుక్రాస్ సబ్సిడీలను ఎత్తివేయాలన్నది ఈ బిల్లులో మరో ప్రధానాంశం. అంటే ఇప్పుడు నెలకు 30 యూనిట్లు వాడే పేద గృహస్తు నెలకు యూనిట్‌కు హెూర్డింగులకు యూనిట్‌కు రూ12.25 వసూలు చేస్తారు. అలాగే ఫంక్షన్ హాళ్లకు, పరిశ్రమలకు, రైల్వేలకు కూడా గృహ వినియోగదార్లతో పోల్చితే కొంచెం ఎక్కువగానే చార్జీలుంటాయి. అంటే పేదలకు, బలహీనమైన

డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక



# ఆధ్యాత్మిక శీర్షిక....

## మానవ జన్మ! ఇంద్రియాలను ఎలా అదుపు చేయాలో తెలుసా...!?



భగవంతుడు ప్రసాదించిన - మానవ జన్మ ఎలా తరింప చేసుకోవాలో - నిర్ణయం మనదే!

సృష్టిలో మానవజన్మ ఎంతో క్లిష్టమైనది. అతడు పుట్టడంతోనే అతనిలో మమేకమై ఉన్నవి పదకొండు ఇంద్రియాలు. అవి లేకుంటే అతడు మనుగడ సాగించలేడు.

**ఆ పదకొండులో....**

1. అయిదు జ్ఞానేంద్రియాలు,
2. అయిదు కర్మేంద్రియాలు,

మనసు ఆలోచన ఉన్నాయి.

1. శ్రోత్రం (చెవి),
2. త్వక్ (చర్మం),
3. చక్షుషీ (కన్నులు),
4. జిహ్వా (నాలుక),
5. నాసికా (ముక్కు)

అనేవి జ్ఞానేంద్రియాలైతే,

1. పాయు (మలద్వారం),
2. ఉపస్థ (మూత్రద్వారం),
3. హస్త (చేతులు),
4. పాద (కాళ్లు),
5. వాక్(మాట)అనేవి కర్మేంద్రియాలు.

ఈ పదింటికి చివర మనసు.

**ఇదీ ఇంద్రియ సమూహం.**

ఈ పదకొండు ఇంద్రియాలు పదకొండు విధాలుగా మనిషిని కష్టపెడతాయి. ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తాయి.

**ఇంద్రియనిగ్రహం అనేది మనిషికి బతుకు సమస్య.**

ఇంద్రియాలు గుర్రాల వంటివని, రథాన్ని నడిపే సారథి పగ్గాలను సమర్థంగా పట్టుకొని అదుపు చేయకపోతే గుర్రాలు ఇష్టం వచ్చిన దిక్కుకు ప్రయాణిస్తాయని, అప్పుడు ప్రమాదాలు సంభవిస్తాయని, కనుక సారథి వంటి మనిషి ఇంద్రియాలు అనే గుర్రాల పగ్గాలు లాగి అదుపులో పెట్టుకోవాలని అంటాడు మనువు.

1. మనిషి సంయమనాన్ని కోల్పోతే చెవులు చెడు మాటలనే వింటాయి.
2. చర్మం పనికిరాని స్పర్శను కోరుతుంది.
3. కళ్లు అశ్లీలాన్ని చూస్తాయి.
4. నాలుక అనారోగ్యకరమైన రుచులను కోరుతుంది.
5. ముక్కు దుర్గంధాలనే స్వీకరిస్తుంది.
6. మల, మూత్రద్వారాలు పనిచేయకుండా పోతాయి.
7. కాళ్లూచేతులూహింసను ఆచరిస్తాయి.
8. మాటఅదుపుతప్పుతుంది. ఇలా పది ఇంద్రియాలు చేసే నష్టం ఒక ఎత్తయితే,
9. మనసుఅనేఆలోచన పదకొండో ఇంద్రియం చేసే నష్టం ఒక ఎత్తు.


అసలు పది ఇంద్రియాలను మంచిగాను, చెడుగాను మార్చేది మనసే.ఆలోచన మనసు ఆలోచన చెప్పినట్లే ఇంద్రియాలు వింటాయి.అందుకే వాల్మీకి- 'ఇంద్రియాల సత్ప్రవర్తనకు, అసత్ప్రవర్తనకు మనసే మూలకారణం' అని రామాయణ మహాకావ్యంలో అంటాడు.చెడు వినకుండా, చెడు కనకుండా, చెడు అనకుండా, చెడు తినకుండా, చెడు ఆఘ్రాణించకుండా ఉండగలిగేవాడే జితేంద్రియుడని శాస్త్రాల ప్రబోధం.ఇలా ఉండాలంటే మనిషి మొదట జ్ఞానవంతుడు కావాలి. జ్ఞానం లేని కర్మాచరణ పిచ్చివాడి చేతిలో రాయి వంటిదే. అది ఎవరిమీదనైనా పడవచ్చు. నిప్పును తాకితే కాలుతుందని తెలిసిన జ్ఞాని, నిప్పును తాకడానికి సాహసించడు.ఆ విషయం తెలియని బాలుడు నిప్పును తాకి చేతులు కాల్చుకుంటాడు. కనుక ఏ పనిచేసే సమయంలో అయినా ఆ పనికి సంబంధించిన జ్ఞానం అవసరం. లేకుంటే ఇంద్రియాలు మనిషిని పక్కదారి పట్టిస్తాయి. ఇంద్రియాలు అదుపులో ఉన్నంతవరకు మనిషి ఉజ్జ్వలంగా వెలిగిపోతాడు.

ఇంద్రియాల్లో ఏ ఒక్కటి అదుపుతప్పినా, అన్ని ఇంద్రియాలూ క్రమంగా పట్టుతప్పిపోతాయి.

పర్యవసానంగా మనిషిలోని ప్రజ్ఞ నశించిపోతుంది.

ప్రకృష్టమైన(విశిష్టమైన) జ్ఞానమే ప్రజ్ఞ. అంటే అన్నింటినీ చక్కగా గుర్తించే గుణం. అది ఉన్నంతకాలం మనిషి మెదడు అనే యంత్రం పనిచేస్తుంది.మెదడును చక్కగా ఉంచుకోవడానికి శంభాల 360 ఇలా మార్గోపదేశం చేస్తోంది-..'పరిశుద్ధమైన నీరు గాలి ఆహారాన్ని మాత్రమే ప్రతినిత్యం స్వీకరించాలి. అలా స్వచ్ఛమైన ఆహారాన్ని తినడంవల్ల ఇంద్రియాలన్నీ పటిష్ఠంగా ఉంటాయి. అవి దృఢంగా ఉన్నప్పుడే మెదడు బాగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తి వర్ధిల్లుతుంది'. దైవనుగ్రహం కావాలి అంటే ఇంద్రియల జయంచాలి ఇంద్రియాల వెనక ఉన్న ఇంతటి సాంద్రమైన విషయాన్ని మనిషి ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

అందువల్ల జితేంద్రియుడు (ఇంద్రియాలను జయించినవాడు) కావాలో, ఇంద్రియజితుడు (ఇంద్రియాలతో ఓడిపోయినవాడు) కావాలో తేల్చుకోవలసింది మనిషే!



**మీ ...**

**హరి హర నాథ రాజు**

**శంభాల 360 సొల్యూషన్స్**

# ఆనంద దీపావళి' లక్ష్యం కావాలి

అగ్ని, పేలుడు ప్రమాదాలను నివారించటానికి పేలుడు పదార్థాల నియమాలు-2008కు అనుగుణంగా బాణసంచా తయారీదారులు, విక్రేతలు, నిల్వలు ఉంచేవారు వ్యవహరించాలి. తద్వారా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా నివారించగలం. ఏ మాత్రం అజాగ్రత్త, ఏమర పాటుతో ఉండొద్దని విక్రేతలు, వ్యాపారులు, ప్రజానీకాన్ని కోరుతున్నాం. ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ శాఖలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయి. బాణ సంచా తయారీ సమయంలో అత్యంత మండే, పేలుడు పదార్థాల నిర్వహణతో కలిగే పేలుళ్లు, మంటలను నివారించటానికి కఠినమైన భద్రతా చర్యలు పాటించాలి. లైసెన్స్ పొందిన ప్రాంగణంలో బాణా సంచా తయారీని చేపట్టాలి. నిల్వవుంచటానికి సురక్షితమైన సౌకర్యాలు ఏర్పాటుచేయాలి. సమగ్ర అగ్ని రక్షణ వ్యవస్థలు పాటించాలి.

ఆనందంతో జరుపుకోండి

దీపావళి పండుగలో చిచ్చుబడ్డలు, కాకర పువ్వొత్తులు, బాంబులు, మతాబులు, టపాసులు ఇలా అనేక రకాలైన మందుగుండు సామగ్రి కాల్చి సంతోషాన్ని వెలిబుచ్చుతుంటారు. పండుగను తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంతోషంగా జరుపుకోవాలి. అజాగ్రత్తగా ఉండొద్దు. ఆయిల్ క్యాన్లు, గ్యాస్ సిలిండర్లు, తదితర మండే పదార్థాలకు దూరంగా టపాసులు కాల్చాలి. అందరూ ఒకేచోట గుమిగూడి కాల్చొద్దు. పొడవాటి క్యాండిల్స్, అగర వత్తులను మాత్రమే వాడి టపాసులను కాల్చాలి. కాల్చేటప్పుడు కళ్లద్దాలను ధరించటం మేలు. ప్రమాదం జరిగినప్పుడు అధైర్య పడకుండా కొద్దిసేపు ధైర్యంగా ఉండి ఆలోచన చేయటం, అగ్నిమాపకశాఖకు తెలియజేయటం ద్వారా చాలావరకూ ప్రాణనష్టం, ఆస్తినష్టం కూడా జరగకుండా కాపాడొచ్చు.

**భద్రతా చర్యలు ఇలా**

భవనాల ఎంపిక : బాణా సంచా తయారీకి ఉపయోగించే భవనాలు, కర్మాగారాలు బేస్‌మెంట్లు లేకుండా ఒకే అంతస్తులో నిర్మాణాలు ఉన్నవి ఉపయోగించటం మేలు. పొరపాటును పేలుళ్లు జరిగితే మంటలను బయటకు పంపించే ఏర్పాట్లు ఉండాలి.

లైసెన్స్ తప్పనిసరి : లైసెన్స్ పొందిన కర్మాగారాల్లో మాత్రమే తయారీ జరగాలి. ఉత్పత్తి షెడ్లు, ఒకదానికొకటి జనావాసాల ప్రాంతాల నుంచి సురక్షితమైన దూరంలో ఉండాలి. జన జీవనానికి



దూరంగానూ, ఇతర ప్రభుత్వ ప్రదేశాల నుంచి కనీసం 45 మీటర్ల దూరంలో ఉండాలి.మండే వ్యర్థాలు ఉండకూడదు : పేలుడు దుమ్ము, మండే వ్యర్థాలు పేరుకుపోకుండా నిరోధించటానికి కర్మాగారాల్లో సేఫ్టీ గృహ నిర్వహణ పద్ధతులను పాటించాలి. ప్యాక్టరీ లోపల ఓపెన్ జ్వాలలు, ఎలక్ట్రిక్ హీటర్లు, ధూమ పానం ఉపయోగించటం ఖచ్చితంగా నిషేధం. ఎలక్ట్రికల్ వైరింగ్, పరికరాలు పేలుడు నిరోధకంగా ఉండాలి.ఆటోమేషన్ : సాధ్యమైన చోట మానవ తప్పిదాల ప్రమాదాలను తగ్గించడానికి రసాయన మిక్సింగ్ వంటి ప్రక్రియలను ఆటోమేట్ చేయాలి.పగటి పూటకే అనుమతి : ఉదయం 7.30 గనుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మాత్రమే తయారీ కార్యకలాపాలు చేయాలి. ఇలాంటి ప్రాంగణంలో ఇతర అదనపు లైటింగ్‌లకు అనుమతి లేదు.

**ఇవి నిషేధం**

ఏరోజు కారోజు ఉత్పత్తికి అవసరమైన రసాయన మిశ్రమాన్ని మాత్రమే తయారీ గదుల్లోకి తీసుకురావాలి. రసాయనాలను కలిపిన వెంటనే ఫిల్లింగ్ ఆపరేషన్లు చేయాలి. ప్రతి చర్యలను నివారించటానికి అనుకూల రసాయనాలను విడిగా నిల్వ చేయాలి. అన్ని రకాల ప్రమాదకర పదార్థాల నిర్వహణ ఖచ్చితంగా అమలు చేయాలి. ఉపయోగించిన రసాయన మిశ్రమాలు, ఇతర అవశేష వ్యర్థాలను సురక్షిత సమయాల్లో కాల్చటం ద్వారా సురక్షితంగా పారవేయాలి. ఇనుప ఉపకరణాలు, స్పార్కులను సృష్టించే ఇతర ఫెర్రస్ పదార్థాలను ఉత్పత్తి ప్రాంతాల్లో ఉపయోగించకూడదు. బహిరంగ ప్రదేశాల్లో కాకుండా అగ్ని నిరోధక ఫ్లోరింగ్‌తో ఆమోదించబడిన ఎండబెట్టే ప్లాట్‌ఫారంలలో ఆరబెట్టాలి.

**ప్రాసెస్ భవనాల లోపల ఎండబెట్టకూడదు.**

**అగ్నిమాపక సిబ్బంది సన్నద్ధం**

రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన, నిపుణులైన అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలను నిరోధించేందుకు అందుబాటులో ఉన్నారు. సంఘటనలు జరగకుండా చర్యలు, జరిగితే ప్రమాద రిజిస్టర్లలో నమోదు. దర్యాప్తు చేస్తారు. గాయాలైతే ఆసుపత్రికి చేర్పించే ఏర్పాట్లు చేస్తారు.రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్, విజయవాడ

**ఇవి పాటించండి**

టపాసులు కాల్చేటప్పుడు ఎల్లప్పుడూ బిగుతుగా ఉండే కాటన్ దుస్తులనే ధరించాలి పిల్లలు ఎప్పుడూ పెద్దల సమక్షంలో, పర్యవేక్షణలో మాత్రమే కాల్చాలి ఎల్లప్పుడూ ఇంటిబయటే వెలిగించండి. జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో కాల్చొదు సగం కాలిపోయిన, కాలిపోని టపాకాయల మంటలను ఎల్లప్పుడూ నీరులేదా పొడి ఇసుకతో ఆర్పేయాలి ఎల్లప్పుడూ శరీరం, బట్టలకు దూరంగా ఉంచి కాల్చాలి గుడిసెలు, గడ్డివాములు, పెట్రోలు బంకులకు దూరంగా వెలిగించా ఎల్లప్పుడూ ఫైర్‌క్రాకర్‌ను గట్టి ఉపరితలంపై ఉంచి వెలిగించాబట్టలకు మంట అంటుకుంటే మెల్లగా నేలపై పడి దొర్లాలి. రాకెట్లు, ఫైర్ క్రాకర్స్ వంటి క్షిపణులను ఎల్లప్పుడూ గట్టిగా తెరిచిన ఉపరితలంపై మాత్రమే ఉంచటం ద్వారా మండించాలి మందుగుండు కాల్చేటప్పుడు ఆ స్థలానికి దగ్గరగా రెండు బకెట్లు నీటిని అందుబాటు లో ఉంచుకోవాలి ఎల్లప్పుడూ అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇవి చేయొద్దు కాల్చేటప్పుడు సిల్క్, సింథిటిక్ దుస్తులను ధరించొద్దు ఒంటరిగా టపాసులు కాల్చొదు ఇంట్లో, మెట్ల లోపల, బాల్కనీలో ఎలాంటి మందుగుండు సామగ్రి వెలిగించొద్దు ఫైర్‌క్రాకర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు శరీరానికి, దుస్తులకు చాలా దగ్గరగా ఉంచొదు మరీ దగ్గరగా రాకెట్లను వెలిగించొదు జేబుల్లో ఎలాంటి ఫైర్‌క్రాకర్లను ఉంచుకోవదు కూర్చొని టపాసులు వెలిగించొదు దుస్తులకు మంటలు అందుకుంటే భయపడకుంటే ఆర్పేసే ప్రయత్నం చేయా రాకెట్లు, ఫైర్‌క్రాకర్లను టిన్ బాటిళ్లు, డబ్బాల్లో పెట్టి వెలిగించొద్దుఅగ్గిపెట్టెలు , ఓపెన్‌లైట్లు గ్యాస్‌లైటర్లు వంటి వాటికి సమీపంలో క్రాకర్లను ఉంచొదు కాల్చేటప్పుడు ఖచ్చితంగా బకెట్‌తో నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.

# ఆ పిల్లల చిరునవ్వుల్లో నిజమైన దీపావళి

దీపావళి అంటే నిజమైన అర్థం మార్పుకు ముందడుగు' అని అంటారు. విశాఖపట్నంలోని ప్రజ్వల వాణి వెల్ఫేర్ సొసైటీ ప్రతి ఏడూ ఈ పండుగకి ఆ అర్థాన్ని తీసుకొస్తోంది. సంస్థ తరపున ఏర్పాటుచేసే స్టాళ్లల్లో మట్టి ప్రమిదలు, రంగుల్లో ఉన్నవి, ప్యాక్ చేసినవి.. ఇలా రకరకాలుగా వరుసలు పేర్చి విక్రయానికి సిద్ధం చేస్తారు. ఎంతో అందంగా, చూడముచ్చటగా ఉన్న వీటిని డౌన్‌సింద్రోమ్‌తో బాధపడుతున్న చిన్నారులు చేశరంటే ఆశ్చర్యపోతాం. అంతలా ఆ పిల్లలు వాటిని తయారుచేస్తారు. ఈ ఏడాది కూడా స్టాల్‌ని ఏర్పాటుచేసిన ఆ చిన్నారుల గురించి తెలుసుకుందావైకల్యంతో బాధపడుతున్న పిల్లలతో ప్రమిదలు, కొవ్వొత్తులు, ఇతర అలంకరణ వస్తువులు తయారుచేయడం 2013 నుండి సంస్థ విధిగా చేస్తోంది. ఈ ఏడాది 2000 ప్రమిదలు తయారుచేయించింది. వాటిల్లో వెయ్యి వరకు కొవ్వొత్తులు ఉన్నాయి. ఈసారి ప్రత్యేకంగా ఏనుగు ఆకారంలో, చిమ్నీ రూపంలో తయారుచేసినట్లు సంస్థ నిర్వాహకురాలు సుజాత చెప్పారు. వీటి వెనుక ఉన్న లక్ష్యాన్ని కూడా ఆమె ఇలా వివరించారు'ఈ పిల్లలకి దీపావళి కేవలం పండుగ కాదు.. అది వారి ఆత్మవిశ్వాసానికి, సాధికారతకి ముందడుగు' అంటున్న సుజాత ఈ ఏడాది వినూత్నంగా తయారుచేసిన ప్రమిదల గురించి ఇలా చెప్పారు. 'దీపావళి రోజు ప్రమిదలు వెలిగించుకుని, ఆ తరువాత వాటిని



చాలామంది పక్కన పడేస్తారు. మళ్లీ దీపావళికే వాటిని ఉపయోగిస్తారు. అయితే ఈసారి మేము తయారుచేయించిన ఏనుగు, చిమ్నీ ఆకారంలోని ప్రమిదలు ఏడాదంతా ఉపయోగించుకోవచ్చు. మా పిల్లలు ప్రమిదలు మాత్రమే తయారుచేయలేదు. వాటికి రంగులు కూడా అద్దారు. వీటిని పరిశీలిస్తే ఇవన్నీ ఎరుపు, ఆకుపచ్చ, నీలం రంగుల్లో ఉంటాయి. డౌన్‌సింద్రోమ్ పిల్లలు ఈ రంగులని ఎక్కువగా ఇష్టపడతారు. అందుకే వాటిని వినియోగించాప్రమిదలకి రంగులు వేయడం వెనుక మరో లక్ష్యం కూడా ఉంది. అలా చేస్తే వాటిని గుర్తించడం, లెక్కించడం చాలా సులభం. పిల్లలు తయారుచేసిన ఈ ప్రమిదలని వారే స్వయంగా విక్రయిస్తారు. డబ్బులు లెక్కపెట్టుకుని బాక్సులో వేసుకుంటారు. ఆ సమయంలో వారి ముఖాలు ఎంతలా వెలిగిపోతాయో చూస్తేనే అర్థమౌతుంది. మా లక్ష్యం కూడా అదే. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, యాజమాన్య లక్షణాలు పెంపొందిస్తాం' అని ఆమె అంటున్నారుఒక్కొక్కరిది ఒక్కో కథప్రమిదలు తయారు చేసిన పిల్లల్లో ఆదిత్య వర్మ ఉంది. వైకల్యంతో మాటలు, నడక రాక ఆరేళ్ల వరకు ఇంటికే పరిమితమైంది. సంస్థకి వచ్చిన తరువాత తను మాట్లాడింది. నడిచింది.. ఇప్పుడు రాస్తోంది. స్నేహితులని సంపాదించుకుంటోంది. ఇక్కడికి వచ్చాకే ఆదిత్య ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి పూర్తిచేసింది. ప్రస్తుతం ఎస్‌కెఎంఎల్ కాలేజీలో రెగ్యులర్ డిగ్రీ చేస్తోందినవీన్‌కి ఉన్న వినికిడి లోపం కారణంగా 4 ఏళ్ల వరకు అక్షరాలు నేర్చుకోవడమే ప్రారంభించలేదు. కానీ ఇప్పుడు డిగ్రీ చదువుతున్నాడు. ఒక్కడే బస్సు, యాప్ ఆధారిత ఏదేని రవాణాలో ఒంటరిగా ప్రయాణిస్తున్నాడు. స్టాల్లో పెట్టిన మొత్తం ప్రమిదల్లో తను ఒక్కడే 200 వరకు తయారుచేశాడు. ఇంకా విశేషమేమంటే డిగ్రీతో పాటు ఐటిఐ కూడా చేస్తున్నాడుప్రణరు సాధించిన విజయాలు గురించి అయితే చాలా చెప్పుకోవాలి. వైకల్యంతో బాధపడే నవీన్ చిన్నతనంలోనే తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయాడు. సంస్థకి చేరుకున్నాక సైక్లింగ్‌లో సత్తా చాటుతున్నాడు. పారా అథ్లెటిక్‌గా జాతీయస్థాయిలో రాణిస్తున్నాడు. రజత పతకం కూడా సాధించాడవైకల్యం వ్యాధి కాదని నిరూపిస్తూ.. ప్రతి దీపావళికి తమలోని కళలని వెలికితీస్తున్న ఈ పిల్లల చిరునవ్వుల్లో నిజమైన దీపకాంతి వెల్లివిరుస్తోంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 20అక్టోబర్ 2025 పేజీ :5

# 21 నుండి సాయి దత్త పీఠంలో కార్తీక మాసోత్సవాలు

పెందుర్తి మనసులో మాట అక్టోబర్ 19: జీవీఎంసీ 96 వ వార్డు పెందుర్తి బిఆర్టిఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న శ్రీ సాయి దత్త పీఠంలో అక్టోబర్ 21 నుండి నవంబర్ 20 వరకు కార్తీక మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని పీఠాధిపతి లోకేశ్వరానంద స్వామి తెలియజేశారు. ఉత్సవాలలో ముఖ్యంగా 21న కేదార్ గౌరీ వ్రతం, 22న గోవర్ధన పూజ 23 భగిని హస్తభోజనం 25 సర్ప పూజ నవంబర్ 1న దేవోత్థాన ఏకాదశి, 5న కార్తీక పౌర్ణమి, అక్టోబర్ 27,నవంబర్ 3,10,17 తేదీలలో పార్టీ సోమవారం పూజలు జరుగుతాయని లోకేశ్వరానంద తెలియజేశారు నవంబరు 19న అమావాస్య తర్వాత 20న ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయని వెల్లడించారు. ఉత్సవాలలో పెందుర్తి ప్రాంత ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు





# కేఎన్ఆర్ కి అభినందనల వెల్లువ

గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 19,

రాష్ట్ర భాజపా ప్యానలిస్టుగా కే ఎన్ ఆర్ నియమితులైన సందర్భంగా గాజువాకలో అభినందన సత్కారం.ప్రధాని మోదీ ఆశయ స్ఫూర్తితో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఇటీవల రాష్ట్ర బీజేపీ ప్యానలిస్టుగా నియమితులైన భాజపా గాజువాక ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు.ఈ మేరకు పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో జిల్లా ప్యానలిస్ట్ గూటూరు శంకరరావు అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు.జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భాజపా శ్రేణులు పూలదండలు,బొకేలు,శాలువలతో కేఎన్ఆర్ ని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించిన తాను నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేశానని ఆ క్రమంలోనే తనకు విమానాశ్రయ అభివృద్ధి



కమిటీలో చోటు కల్పించారని,అప్పటి నుంచి మరింత బాధ్యత పెరిగి పార్టీ అభివృద్ధి,కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో తనవంతుగా సేవలు అందించానని గుర్తు చేశారు.తాజాగా రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పలువురు ప్యానలిస్టుల నియామకాన్ని చేపట్టి అందులో తనకు అవకాశం కల్పించారని తెలిపారు.మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళ్తోందని,రాష్ట్రంలో కూటమి సర్కారు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసిందని ఈ నేపథ్యంలో కేంద్రం రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న తోడ్పాటు,సహకారాన్ని ప్రజలకు చెప్పే గొప్ప అవకాశాన్ని కల్పించే బాధ్యతను తనకు అప్పగించడం గౌరవగా భావిస్తున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు సూచనలను తీసుకుంటూ ముందుకు వెళ్తామని చెప్పారు.కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు,కిలని ముసలయ్య, ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు, ఎల్లాజీరావు, బాటా శ్రీనివాస్, నాగేశ్వరరావు,శశిధరన్ పిళ్లై,కట్టా పద్మ,యువశ్రీ,పావని,లక్ష్మీ ,అప్పలరాజు,ఒమ్మి రంగనాయకులు, అశోక్ చేబ్రోలు,గీతా సింగ్,భవాని, తాతారావు, అప్పారావు ,నాగరాజు, త్రినాథ్,కృష్ణారెడ్డి,దుర్గా ప్రసాద్, మనోహర్ , సురేష్, ఈశ్వరరావు, సంతోష్ , వెంకటరావు, జగదీష్, సూరిబాబు,రామారావు తదితరులు పాల్గొన్నారు

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

గాజువాక (మనసులోమాట ) అక్టోబర్ 19) 87వ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యం లో వడ్లపూడిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రగడ శ్రీనివాస్, చిత్రాడ వెంకటరమణ, ముద్దపు దామోదర్ రావు, ప్రకట శంకర్రావు, బడ్డ సన్యాసిరావు,



పిన్నింటి సంతోష్, బోండా గోవిందరాజులు, దుగ్గపూ దానపుల, ముద్దపు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో

# కార్తీక మాసోత్సవాలు నిర్వహణకు సన్నాహాలు

**అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చే ఉత్సవ పోస్టర్స్ అవిష్కరణ**



అనకాపల్లి, అక్టోబర్ 19 (మనసు లో మాట):ప్రసిద్ధి చెందిన స్వయంగా వెలిచిన అనకాపల్లి గవరపాలెం శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీకమా సోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నహాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్థానిక రింగు రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం లో ఆదివారం శ్రీ భోగలింగేశ్వర స్వామి ధర్మకర్తల మండలి సమక్షంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఉత్సవ పోస్టర్స్ నుఅవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ భక్తుల పట్ల గౌరవప్రదమైన స్నేహపూర్వకం పాటించాలన్నారు. స్వామి వారి దర్శనాలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి మురళీకృష్ణ కు ధర్మకర్త మండలి కు సూచనలు చేశారు. అగ్గిమరి చెట్టు జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య ఉన్న దృష్ట్యా పోలీసులు సహాయం తీసుకోవాల్సిందిగా రామకృష్ణ ఆదేశించారు. నెల రోజులపాటు జరిగే కార్తీక మాసం పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో హాజరవుతారన్నారు. అందువల్ల మహిళా పోలీసులు బందోబస్తు కూడా ఏర్పాటు చేసుకోవాలని రామకృష్ణ సూచించారు. ఈనెల 22 న కార్తీకమాస ఆకాశదీపం ప్రారంభం, నవంబర్ 9 న మహాశివుని జన్మ నక్షత్రం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు దేవస్థాన ప్రధాన అర్చకులు పేరూరి చిన్నస్వామి, స్వాత్విక్ నిర్వహించడం జరుగుతుందని దేవస్థాన ఛైర్మెన్ కాండ్రేగుల సత్యనారాయణ తెలిపారు. అలాగే నవంబర్ 18 న మాస శివరాత్రి లక్ష పత్రిక పూజ శాంతి కళ్యాణం, లక్ష కుంకుమార్చన, దీపారాధన, హోమం ప్రత్యేక పూల అలంకరణ బ్రహ్మశ్రీ చంద్రమౌళి ప్రభాకర సత్యనారాయణ శర్మ దత్త ఉపవాసకులు కొత్తలంక పల్లంరాజు శిష్యులు ఆలయ అర్చకులు చే నిర్వహించనున్నట్లు దేవస్థాన ఛైర్మెన్ సత్యనారాయణ తెలియజేశారు. ఇదిలావుంటే నవంబర్ 21 న పోలి పాడ్యమి పర్వదినాన భక్తుల సహకారంతో పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి శ్రీ నూకాంబిక దేవస్థాన చైర్మన్ పీలా నాగ శీను (గొల్లబాబు), అనకాపల్లి శ్రీ జగన్నాథ స్వామి దేవస్థాన చైర్మన్ దాడి బుజ్జి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వేదుల సూర్య ప్రభ, ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట అనూష, గణేష్, రాపేటి లీల, సంతోష్, మల్ల సూరిబాబు, దూలం సత్యవతి, కొ్ట్ర హరి, కూటమి నాయకులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


### ఎపి రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి గా

# ప్రముఖ కవి జిఎల్ఎన్ శాస్త్రి నియామకం

**శ్రీ శ్రీ కళావేదిక టీం అభినందన**

అనకాపల్లి, అక్టోబర్ 19 (మనసు లో మాట):

అనకాపల్లి కి చెందిన ప్రముఖ కవి, రచయిత, విద్యావేత్త, సామాజిక సేవకులు జిఎల్ఎన్ శాస్త్రి ఎపి రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి గా నియమితులయ్యారు. శాస్త్రి నియామకం పట్ల శ్రీ శ్రీ కళావేదిక టీమ్ అభినందనలు వ్యక్తం చేస్తున్నార మంచి కవి, సాహిత్య రచయిత మాత్రమే కాకుండా, వారు అద్భుతమైన ఉపాధ్యాయులు, సృజనాత్మక ఆలోచనలతో సంపన్నమైన



వ్యక్తిత్వం కలిగిన శాస్త్రి రచనలు మన తెలుగు సాహిత్యలో మానవీయత, భావోద్వేగం, జ్ఞానప్రవాహం కలిగిన రత్నాలుగా వెలుగొందుతున్నాయి. కాగా వారి సాహిత్య ప్రావీణ్యం, రచన శైలి, వాక్పటుత్వం శ్రీ శ్రీ కళావేదిక లో సాంస్కృతిక, సృజనాత్మక లక్ష్యాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంఅందువల్లే శ్రీ శ్రీ కళావేదిక టీం తరుపున, వారి ఉన్నత వ్యక్తిత్వం, సాహిత్య పరిజ్ఞానం, సమన్వయ సామర్థ్యంకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నారవారి నేతృత్వంలో, శ్రీ శ్రీ కళావేదిక తెలుగు సాహిత్య, కళా, సాంస్కృతిక సమాజానికి మరింత వెలుగును ప్రసరింపజేస్తుందని శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ అన్నారు. మార్గనిర్దేశకత్వం లో, ఈ నియామకం శ్రీ శ్రీ కళావేదిక ఉన్నత సాధనల, సాహిత్య అభివృద్ధి, రచయితలకు ప్రేరణగా నిలుస్తుంది. జి.ఎల్.ఎన్ శాస్త్రి సృజనాత్మక శక్తి, నిబద్ధత శ్రీ శ్రీ కళావేదిక ను సాహిత్య పరిసరాల్లో ప్రతిష్టాత్మకంగా నిలబెడతుందని విశ్వసిస్తున్నారు. శ్రీ శ్రీ కళావేదిక సాహిత్య, కళా, సృజనాత్మక రంగాల్లో ఉన్నత శిఖరాలను అందుకునే దిశగా శాస్త్రి నియామకం సాక్ష్యమవుతుందనిశ్రీ శ్రీ కళావేదిక టీం ఆశిస్తోంది.

# మత్తు పదార్థాల వాడకం తో జీవితాలు చిత్తు

**: సీనియర్ సైకాలజిస్ట్ డా. ఎన్.వి.ఎస్.ఎస్. సూర్యనారాయణ**



విజయనగరం: (మనసులో మాట): అక్టోబర్ 19::"మత్తు పదార్థాల వ్యసనం, నివారణ మరియు పునరావాసం" అనే అంశంపై మహారాజా ఫార్మసీ కళాశాల విద్యార్థులు తమ నెలరోజుల ఇంటర్న్‌షిప్‌లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఈ రోజు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలోని సెమినార్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ మనోవైజ్ఞానికుడు మరియు కౌన్సిలింగ్ నిపుణుడు డా. ఎన్.వి.ఎస్.ఎస్. సూర్యనారాయణ ప్రధాన వక్తగా పాల్గొని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరించి యువతలో ఆరోగ్యకరమైన జీవనశ్కెలిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. మత్తు పదార్థాల రకాలు, వాటివల్ల కలిగే మానసిక, శారీరక మరియు సామాజిక హానులు, అలాగే వ్యసనం ఏర్పడే దశలు, లక్షణాలు మరియు నివారణ చర్యలు గురించి విపులంగా వివరించారు.తదనంతరం మాట్లాడుతూ, కుటుంబ మద్దతు, భావోద్వేగ నియంత్రణ, సానుకూల ఆలోచన వంటి అంశాలు వ్యసన నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి మనోపరమైన కౌన్సిలింగ్, ప్రవర్తన మార్పు, ప్రేరణాత్మక చికిత్సలు, సమాజ ఆధారిత పునరావాస పద్ధతులు ఎంతో మేలు చేస్తాయని పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో చర్చాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి చందక మన్మథరావు, ఫార్మసీ కళాశాల ప్రతినిధులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని మత్తు వ్యసనం తగ్గించడానికి సంబంధించిన పలు ప్రశ్నలు అడిగి, తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# పర్యావరణ హితంగా దీపావళి:ఎం.ఎస్.ఎం.ఇ మంత్రి శ్రీనివాస్

విజయనగరం: (మనసులో మాట): అక్టోబర్ 19:: జిల్లా ప్రజలకు ఎం.ఎస్.ఎం.ఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.చెడు పై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి వెలుగు, సంతోషం, ఐక్యత, ఆనందం నింపే పండుగ అని, ప్రతి ఇంటిలో వెలుగు, ఆనందం, సుఖశాంతులు నిండాలని ఆశిస్తూ పటాకులు భద్రతగా, పర్యావరణ హితంగా పేల్చి పండుగను జరుపుకోవాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, ఎన్ ఆర్ ఐ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారుదీపావళి కి దేశ సంస్కృతిలో ప్రత్యేక స్థా జిల్లా కలెక్టర్ ఎస్ రాసుందర్ రెడ్డిదీపావళి పండుగ వెలుగుల పండుగగా, చెడుపై మేలును ప్రతిబింబించే మహోత్సవంగా మన దేశ సంస్కృతిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేసార దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంటిలో ఆనందం, సౌభాగ్యం,



సుఖశాంతులు నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. టపాసులు కాల్చే సందర్భంలో పిల్లలు, పెద్దలు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ దీపావళి ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, వెలుగులు, విజయాలు తెచ్చిపెట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# భారీ వర్షంతో జలమయమైన ఆనంద నగర్ కాలనీ



పాయకరావుపేట అక్టోబర్ 19 (మనసులో మాట).

పాయకరావుపేట పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న ఆనంద్ నగర్ కాలనీ శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా జలమయమైంది.వర్షపు నీరు పోయే మార్గం లేకపోవడంతో రోడ్లు మునిగిపోయి ఇళ్లల్లోకి నీరు చేరడంతో ఆ ప్రాంతవాసులు నానా అవస్థలు పడ్డారు. ప్రధానంగా కల్వర్టులు పాతవై కుంగిపోవడం, డ్రైనేజ్ కాలువలు సరిగ్గా లేకపోవడంతో నీరు పోయే మార్గం లేక వర్షం పడినప్పుడల్లా ఈ ప్రాంతం ముంపుకి గురవుతుంది. అధికారులు,ప్రజా



ప్రతినిధులు స్పందించి నూతన కల్వర్టులు,కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# శ్రీ ప్రకాష్ లో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



పాయకరావుపేట అక్టోబర్ 19 (మనసులో మాట).

శ్రీ ప్రకాష్ ఆయుర్వేద హాస్పిటల్ లో ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకుని ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ రీసెర్చ్ ట్రస్ట్ వ్యవస్థాపకలు సిహెచ్.వి.కే నరసింహారావు రామ సీత దంపతులు,వేద పండితులు శాస్త్రోక్త మంత్రోచ్చారణల నడుమ ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు కన్నాలయం గోపాలన్ రవీంద్రన్, ప్రవచన కర్త,ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు విచ్చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు.ఇందులాల్, సైకలాజికల్ కౌన్సిలర్ అపర్ణ శర్మ, శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్,ఆలపాటి రాజేంద్రప్రసాద్,డాక్టర్ టి.రమేష్ బాబు,డాక్టర్ ఎం.ఏ సుమయ్య, ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సాంస్కృతిక, కళారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**:- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

విజయనగరం, (మనసులోమాట): అక్టోబర్ 19:: భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి మార్గదర్శక మైన కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సాంస్క ృతిక, కళారంగానికి పెద్దపీట వేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిరచారు. ఆదివారం విజయనగరం జిల్లా రాజాంలోని వస్త్రపురి కాలనీలో జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రంను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. పలువురు కళాకారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కళల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాటక సమాజాలను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.కళాకారులకు ఏ సౌకర్యం కల్పించాలన్నా సంబంధిత డేటా బ్యాంకు ఉపయోగపడుతుందన్నారు. కళారంగం పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తిగా కళాకారుల సంక్షేమానికి క ృషి చేస్తానని, రాజాం శాసనసభ్యులు కోండ్రు మురళి కళాకారుల అభ్యున్నతి కోసం అందించిన ప్రతిపాదనలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కళారంగం అభివ ృద్ధికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని స్థానిక నాయకులకు, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలక ృష్ణకు సూచించారు. ఆంగికం, అభినయం, వాచకంల సమ్మేళనమే కళ అని మంత్రి దుర్గేష్ అన్నారు. అందమైన రూపంతో పాటు మంచి కంఠస్వరం, హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేదే కళ అని అభివర్ణించారు. అంతరించిపోతున్న కళను, కళాకారులను గౌరవించడంతో పాటు మానవ జీవితాల్లో కళ ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని వెల్లడిరచారు. సుస్థిరమైన సమాజ నిర్మాణం కోసం సాహిత్యం, కళలు, సంస్క ృతి, వారసత్వ సమ్మేళనాలు,



కళాత్మకమైన ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలుపుతూ కళల విలువ నేటి యువత తెలుసుకోవాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో కళలకు ప్రాధాన్యతనివ్వలేదని, కళారంగాన్ని పట్టించుకోలేదని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. . కళాకారులకు డబ్బు ముఖ్యం కాదని కానీ కళాకారులు అన్న పేరుతోనే పెన్షన్ ఇస్తేనే తమకు ఆత్మగౌరవంగా ఉంటుందని చెప్పిన మాటలను తాను సీఎం చంద్రబాబునాయుదు దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్ది అతి త్వరలోనే కళాకారుల పేరుతోనే గౌరవ వేతనంగా అందించేందుకు క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. కళాకారులను అవార్డులతో సత్కరిస్తుందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను ఏపీకి కేటాయించాలని విజ్ఞప్తి చేయగా అందుకు సూత్రప్రాయంగా అంగీకరించారని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా వచ్చి తీరుతుందన్నారు. ఎంతో మంది లబ్ధ ప్రతిష్టులను తయారు చేసిన సంస్థగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ద్వారా సినిమా ఇండస్ట్రీలో పేరుగాంచిన నటుడు నజీరుద్దీన్ షా వచ్చారని గుర్తుచేశారు..కళారంగానికి ఇతోధికమైన సేవలు అందించడంతో పాటు కళాక్షేత్రానికి స్థలంతో పాటు కళాక్షేత్రం నిర్మించిన నాటక రంగ కళాకారుడు, పద్మనాటక పద్మశ్రీ యడ్ల గోపాలరావు క ృషిని కొనియాడారు.చాలా మంది కళాకారులకు జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రం మంచి వేదిక అవుతుందని . కళలను పోషించాలన్న ఉద్దేశంతో 7 రోజుల పాటు ఈ కళాక్షేత్రంలో వారోత్సవాలు నిర్వహించాలని సూచించారు. నిరంతరం కళా ప్రక్రియలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాటకాలను ప్రజలందరికీ తెలియజేయాలని ఈ క్రమంలో ఏపీ సాంస్క ృతిక శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రం లో కేవలం నటనలు ప్రదర్శించడమే కాకుండా ఔత్సాహిక కళాకారులకు జానపద కళలు, కూచిపూడి న ృత్యాల్లో తర్ఫీదు అందించేందుకు నటనా శిక్షణాలయం కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంతకుముందు విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, స్థానిక జనసేన పార్టీ ఇంచార్జ్ పొగిరి సురేశ్, జిల్లా కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, పాలకొండ ఎమ్మెల్యే జయక ృష్?, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలక ృష్ణ,ఏఎంసీ ఛైర్మన్ బుర్రా నారాయణరావు, నాటక రంగ కళాకారుడు, పద్మనాటక పద్మశ్రీ యడ్ల గోపాలరావు, కూటమి నాయకులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఘనంగా డైట్ లో దీపావళి వేడుకలు

అనకాపల్లి, అక్టోబర్ 19 (మనసులో మాట):

అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ లో ఆదివారం డైట్ లిటరరీ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ముందుగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ దీపావళి జ్యోతులను వెలిగించారు . డైట్ లిటరరీ అండ్ కల్చరల్ క్లబ్ కమీటీ నిర్వహించిన మండల ఆర్ట్స్ మరియు దియా పెయింటింగ్స్ వంటి పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ వి భార్గవి, విభాగధిపతి, సివిల్ డాక్టర్ కే సుజాత విభాగధిపతి, కంప్యూటర్ సైన్స్ వ్యవహరించారు. పోటీలో గెలుపొందిన విజేతలైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ రత్నాకర్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ పర్యావరణం కలుషితం కాకుండా మట్టి ప్రమిదలతో దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని తెలియజేసారు. ఈ దీపావళి పండుగ మనలోని చీకటిని తొలగించి జ్ఞానం, ప్రేమ, సత్సంకల్పం, వెలుగును నింపే పవిత్ర దినం ఇది కేవలం పండుగ మాత్రమే కాకుండా మనసులోని అజ్ఞానం మరియు



చెడు ఆలోచనలను దూరం చేసి సత్యం మరియు ధర్మం వైపు నడిపించే స్ఫూర్తిదాయక పర్వదినం అని పేర్కొన్నారు .బాణా సంచా వెలిగించే టప్పుడు కాటన్ దుస్తులు ధరించి చిన్నపిల్లలు రోడ్లమీదకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఈ దీపావళిని సుఖ సంతోషములతో జరుపుకోవాలని అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ . వైకుంఠ రావు మాట్లాడుతూ కాలుష్య రహిత బాణా సంచా తో దీపావళిని జరుపుకోవాలని కోరారు .ఈ కార్యక్రమం లో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ వి. వెంకట ఫణిబాబు, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కే. ఈశ్వరరావు, డి ఎల్ సి సి కన్వీనర్ షబీనా బేగం, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన కార్పొరేటర్ కన్నా.

పెందుర్తి ( మనసులో మాట) అక్టోబర్ 19: జీవీఎంసీ 93వ వార్డు విరాట్ నగర్. చందన పూరి కాలనీలో జీవిఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను స్థానిక కార్పోరేటర్ రాపర్తి కన్నా ప్రారంభించారు. అసోసియేషన్ సభ్యులు కోరిక మేరకు కార్పోరేటర్ కన్నా ప్రత్యేకంగా శ్రద్దపెట్టి జీవిఎంసీ నుండి ఐమాక్స్ లైట్లు కోసం నిధులు మంజూరు చేయించారు. ఇన్నాళ్లకు తమ చీకటి కష్టాలు తొలగడంతో చందనపురి కాలనీవాసులు హర్షం వ్యక్తం



చేశారు అలాగే కార్పొరేటర్ కన్నాకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధి దారులకు త్వరితగతిన టిడ్కో ఇళ్ళు కేటాయించాలి



గాజువాక (మనసులోమాట ), అక్టోబర్ 19, త్వరిత గతిన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల కేటాయించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఆదివారం జీ వి.ఎం.సి 88 వ వార్డు మంగళ పాలెం గృహ సముదాయం లో టిడ్కో గృహ లబ్ధి దారుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టిడ్కో గృహాలు నిర్మించి 10 ఏళ్లు గడిచి నప్పటి కి లబ్ధి దారులకు ఇళ్ళు కేటాయించక పోవడం సరైంది కాదన్నారు . కనీస మౌళిక సౌకర్యాలు కల్పించలేదని అన్నారు టిడ్కో గృహాలకు విద్యుత్ ,మంచి నీరు , డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు . తక్షణమే టిడ్కో ప్రాజెక్ట్ అధికారులు స్పందించి మౌళిక సౌకర్యాలు పూర్తి చేసి లబ్ధి దారులకు ఇళ్ళు కేటాయించాలని కోరారు. .ఇంకా ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ ,టిడ్కో గృహ లబ్ధి దారులు రో క్యాం శ్రీనివాస్ రావు , ఎ.గోపి పాల్గొన్నారు

# ఘనంగా జనసేన కార్యాలయం లో దీపావళి వేడుకలు

**అలరించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అబ్బురపర్చిన నరకసుర వధ**

అనకాపల్లి, అక్టోబర్ 19 (మనసులో మాట)

అనకాపల్లి రింగు రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం లో ఆదివారం సాయంత్రం దీపావళి వేడుకలు





ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆశీస్సులతో శ్రీ బాల గణపతి సేవా సమితి, శివరాధ్య ఆశ్రమం గవరపాలెం వారి సౌజన్యంతో కర్రీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నరకాసుని వధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ హజరయ్యారు. వివిధ సాంస్కృత కార్యక్రమాలు నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు రామ్కీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అత్యంత ఘనంగా చేయడం గొప్ప విషయంగా భావిస్తున్నానని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కర్రీ రామకృష్ణ కి అభినందనలు తెలిపి తదనంతరం నరక చతుర్దశి సందర్భంగా మందు గుండు సామగ్రి తో పాటు నరకాసుని వద సుమారు 15 అడుగుల బొమ్మను కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# తాడి గ్రామాన్ని వెంటనే తరలించాలి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్

అనకాపల్లి, అక్టోబర్ 19 (మనసు లో మాట): జిల్లా లోని పరవాడ మండలంలో ఫార్మా పరిశ్రమల అతి సమీపంలో ఉండి కాలుష్యాన్ని అనుభవిస్తున్న తాడి గ్రామాన్ని వెంటనే తరలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం తాడి గ్రామంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోటీశ్వరరావు మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల నుండి విడుదల అవుతున్న వాయు కాలుష్యంతో ప్రజలు ఒక్కరి బిక్కిరి అవుతున్నారని గ్రామాన్ని తరలించడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఎన్నికల్లో వాగ్దానం చేస్తున్న నాయకులు తర్వాత గ్రామాన్ని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గ్రామాన్ని తరలించడానికి సర్వే నిర్వహించి తరువాత గ్రామాన్ని తరలింపు చర్యలు ఊసే ఎత్తలేదని అన్నారు. మంచి నీరికి మంచి గాలికి మంచి నేలకి ప్రజల మొఖమోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామాన్ని వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రజల జబ్బులతో మంచాలు పడుతున్నారని అన్నారు. ప్రతిరోజు




ఘాడమైన వాయువులతో ప్రజల జీవించలేక పోతున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రామాన్ని సందర్శించిన పవన్ కళ్యాణ్ గ్రామాన్ని తరలించడానికి విశేషమైన కృషి చేస్తానని వాగ్దానం చేశారని మరి వాగ్దానం మాటే ఏమైందని ఆయన ప్రశ్నించారు. గ్రామాన్ని తరలించడానికి చర్యలు చేపట్టకపోతే ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, సిఐటియు నాయకురాలు సిఐటియు నాయకురాలు సేనాపతి వెంకటలక్ష్మి, టి రేవతి, జి అప్పారావు, జి అమ్మాజీ, పి సత్యవతి, నూకరత్నం, వరహాలమ్మ, భవాని, శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హెూంమంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి అక్టోబర్ 19 (మనసులో మాట).

రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మానవత్వం చాటుకున్నారు.నక్కపల్లి వద్ద బైక్ ప్రమాదంలో యువకుడు గాయపడగ అదే సమయంలో నెల్లూరు వెళ్తున్న హెూం మంత్రి అనిత వెంటనే స్పందించి తన కాన్వాయ్ ఆపి యువకుడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.



# సిద్దార్ధ అసోసియేషన్ అధ్వార్యన పేదలకు వస్త్రాలు, స్వీట్ లు పంపిణీ



అనకాపల్లి, అక్టోబర్ 19 (మనసు లో మాట):

అనకాపల్లి చినరాజుపేట లోని శ్రీ చౌడేశ్వరీ సాంబశివ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో దీపావళి వేడుకలును ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వరలక్ష్మి దేవి చిత్రపటానికి సంస్థ అధ్యక్షులు నాగభూషణంపూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు బట్టలుకళ్ళజోళ్ళు, దీపావళి సామాన్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బల్లా నాగభూషణం ప్రసంగించారు దీపావళి పర్వదినాన్ని అందరూ ఆనందం గా జరుపుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్ధ అసోసియేషన్ కార్యదర్శి వినకోట నీలేషగుప్తా, కార్యవర్గ సభ్యులు బొద్దు సోమరాజు,అయ్యగారు వెంకటరమణమూర్తి, బూడిద జోగారావు,దేవాలయ అర్చకులు గంటి రామనాధ శాస్త్రి, సచివాలయ ఉద్యోగి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కె.అకాడమీ విద్యార్థులకి బంగారు భవిష్యత్తు. భీశెట్టి

విజయనగరం, (మనసులోమాట): అక్టోబర్ 19:: గడచిన ఆరు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల్లో,బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల్లో సులువుగా ఉద్యోగం సంపాదించడానికి కావలసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో విద్యార్థుల కి పూర్తి శిక్షణ ఇచ్చి బంగారు భవిష్యత్తు ని అందిస్తున్న విజయనగరం ఆర్.కె.అకాడమీ అధినేతలు శ్రీను,శంకర్,వారి ఉపాధ్యాయులు బృందానికి ప్రత్యేక అభినందనలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు ఆదివారం ఆర్.కె.అకాడమీ వారు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్ ని అయన ప్రారంభించిన అనంతరం పోస్టర్ విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే ఫిజులతో అకాడమీని నిర్వహించడం గొప్ప విషయ మని,ఆదివారం జరిగిన గ్రాండ్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రధమ,ద్వితీయ, తృతీయ,బహుమతులను కూడా ఏర్పాటు చేశారని అన్నారు ఈ సందరభెగా అకాడమీ లో చదివి ఒకే సారి బ్యాంకింగ్ రంగంలో నాలుగు ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని లక్ష్మీ ప్రియ ని భీశెట్టి ఘనంగా సన్మానించారు,




ఈ కార్యక్రమంలో ఆర్.కె.అకాడమీ డైరెక్టర్లు శంకర్,శ్రీను,అడ్మినిస్ట్రేషన్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బృందం సీతారామరాజు,లక్ష్మణ్,వై.ఎస్.ఆర్. తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో జలమయం

అచ్యుతాపురం, అక్టోబర్ 19 (మనసు లో మాట):

మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. శనివారం అర్ధరాత్రి తర్వాత మొదలైన వర్షం.. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల వరకు ఆగకుండా కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. వర్షం నీరు రహదారులపై ప్రవహించడంతో కాలువలను తలపించాయి. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. వర్షం కారణంగా రహదారులపై ఎక్కడ గోతులు వున్నాయో తెలియక వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. వర్షం కారణంగా బాణసంచా విక్రయదారులు ఆందోళన చెందారు. వాతావరణం మసుగ్గా వుండడంతోపాటు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షాపుల ముందు బురదగా వుండడంతో సాయంత్రం వరకు దుకాణాలు తెరవలేదు. కాగా ఉదయం ఎనిమిది గంటల తరువాత వర్షం తెరిపిచ్చినప్పటికీ.. సాయంత్రం వరకు ఆకాశం మేఘావృతమై వుంది. పాయకరావుపేటలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో పలు కాలనీలు నీటమునిగాయి. ఆనందనగర్ కాలనీ, ఇందిరా కాలనీలో ఆదివారం మధ్యాహ్నం వరకు అడుగులోతున నీరు నిలిచి ఉండడంతోపాటు ఇళ్లలోకి చేరింది. దీంతో సామగ్రి తడిపోయి పలువురు ఇబ్బంది పడ్డారు. కొంతమంది ఇళ్లలోకి వచ్చిన వర్షం నీటిని బయటకు పంపేందుకు మోటార్లు




ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది. ప్రైవేటు లేఅవుట్లలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ ప్రణాళికాబద్ధంగా లేకపోవడంతో వర్షం నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. కాలనీల్లో కురిసిన వర్షం నీరు త్వరగా బయటకు పోవడానికి సరైన అవుట్‌లెట్‌లు లేకపోవడంతో డ్రైనేజీల్లో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నదికోటవురట్లలో కుండపోత.కోటవురట్ల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుగ్రామాల్లో శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు దఫదఫాలుగా భారీ వర్షం కురిసింది. వర్షం నీటితో రహదారులు వాగులను తలపించాయి. చెరువులు ఇప్పటికే నిండడంతో అలుగులు పారుతున్నాయి. గెడ్డలు, వాగులతోపాటు సర్పా, వరాహ నదుల్లో వరద ప్రవాహం పెరిగింది. రహదారులపై ఏర్పడిన గోతులు వర్షం కారణంగా మరింత పెద్దవి అవుతున్నాయి.

# వివాదాల్లో వంజంగి హిల్స్



పాడేరు (మనసులో మాట), అక్టోబరు 19:పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే పాడేరు మండలం వంజంగి హిల్స్ ప్రస్తుతం వివాదాల్లో చిక్కుకుంది. ఇప్పటి వరకు ఐటీడీఏ నేతృత్వంలో స్థానిక గిరిజనుల ఆధ్వర్యంలో వంజంగి హిల్స్ ఉండగా, తాజాగా అటవీ శాఖ స్వాధీనానికి చర్యలు చేపడుతుండడంతో వివాదం నెలకొంది. ఇన్నాళ్లు మిన్నకుండి తాజాగా కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడతామని అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదమైంది. దీని వలన తమకు అన్యాయం జరుగుతుందని స్థానిక గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఈ నెలాఖరు నుంచి ఏజెన్సీలో పర్యాటక సీజన్ మొదలు కానున్న నేపథ్యంలో ముఖ్యమైన వంజంగి హిల్స్‌పై వివాదాలు నెలకొనడంతో ప్రస్తుతం చర్చనీయాంశమైవంజంగి హిల్స్‌పై అధికారుల అనాలోచిత నిర్ణయమే ఇప్పుడు వివాదానికి కారణమైందనే వాదన బలంగా వినిపిస్తున్నది. పాడేరు మండలం వంజంగి కొండలు రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ప్రాంతాలు. అయితే ఆయా ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా గుర్తించి, ప్రకటించే క్రమంలోనే అధికార యంత్రాంగం పక్కా నిర్ణయం తీసుకుని అటవీ చట్టాలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ ఐటీడీఏ, అటవీ అధికారులు అప్పట్లో ఆ దిశగా కనీసం ఆలోచన చేయకుండా తమ అనాలోచిత నిర్ణయాలతో ఐదేళ్ల క్రితం వంజంగి హిల్స్‌ను పర్యాటక ప్రదేశంగా ప్రకటించి, స్థానిక గిరిజనులతో ఒక కమిటీని వేసి దాని నిర్వహణను అప్పగించారు. ఆ సమయంలోనే అటవీ శాఖాధికారులు తమ అభ్యంతరాలను తెలిపి, అటవీ చట్టాలకు లోబడి వంజంగి హిల్స్ నిర్వహణ జరిగేలా చూడాల్సి ఉండగా, కనీసం పట్టించుకోలేదు. దీంతో అది రిజర్వు ఫారెస్ట్ అనే విషయాన్నే ఐటీడీఏ అధికారులు మరిచి, మామూలు కొండల్లో వలే పర్యాటకులకు ప్రవేశం, స్థానికులకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. దీంతో గత ఐదేళ్లుగా అదే విధంగా పరిస్థితులు కొనసాగుతున్నాయి. వంజంగి కొండలు రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ప్రాంతాలు కావడంతో వాటిని స్వాధీనం చేసుకునేందుకు అటవీ శాఖ తాజాగా చర్యలు ప్రారంభించింది. ఇన్నాళ్లు ఊరుకుని తాజాగా కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడతామని అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిని స్వాధీనం చేసుకుంటామని అటవీ అధికారులు ముందుకు వెళ్లగా, స్థానికులు అభ్యంతరాలు తెలుపుతుండడంతో ప్రస్తుతం వివాదం నెలకొంది. దీంతో అటవీ సిబ్బంది వంజంగి హిల్స్ వైపు రాకూడదని స్థానికులు, అవి మా రిజర్వు ఫారెస్ట్ ప్రాంతాలని అటవీ శాఖ పేర్కొంటున్నది. ఈ నెలాఖరు నుంచి పర్యాటక సీజన్ ప్రారంభం కానుండడంతో ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో అర్థంకాక జిల్లా యంత్రాంగం తల పట్టుకుంటున్నది22న సమన్వయ సమావేశవంజంగి హిల్స్‌పై పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపడుతున్న క్రమంలో అటవీశాఖ, స్థానిక గిరిజనుల మధ్య వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఐటీడీఏ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ప్రజాప్రతినిధులు, వంజంగి, లగిశపల్లి, కాడెలి పంచాయతీల ప్రజలు, పలు సంఘాలు, కమిటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరుకావాలని సూచించారు. అలాగే ఈ సమావేశానికి ఐటీడీఏ పీవో టి.శ్రీపూజ. డివిజనల్ అటవీ అధికారి పీవీ.సందీప్‌రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు హాజరవుతారు. ఈ క్రమంలో వంజంగి హిల్స్‌పై స్థానికుల సహకారంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టేందుకు అందరి నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలు సేకరించి, అందరి సమన్వయంలో వంజంగి హిల్స్‌పై పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగం భావిస్తున్నది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
సోమవారం 20 అక్టోబర్ 2025

తెలుగు ప్రజలందరికీ

# దీపావళి శుభాకాంక్షలు!

## పిఠాపురం ఎమ్మెల్యే, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**పిఠాపురం (మనసులో మాట), అక్టోబరు 19:** దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండగ దీపావళి అని..తెలుగు ప్రజలందరికీ హృదయ పూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు పిఠాపురం ఎమ్మెల్యే, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆదివారం ఈ మేరకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. “మన భారత దేశంలో చేసుకునే ప్రతీ పండగకు ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ– తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను” అని పవన్ సూచించారు.



## నేడు ‘పీజీఆర్ఎస్’ లేదు

### - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 19:** దీపావళి పండుగ సందర్భంగా నేడు (సోమవారం) రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిన కారణంగా, ఈ రోజు జిల్లా, డివిజన్, మండల, సచివాలయ స్థాయిలో నిర్వహించాల్సిన పబ్లిక్ గ్రీవెన్స్ అండ్ రీడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరగదని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులు, అభ్యర్థనలు, సూచనలు 1100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా లేదా meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులో ఉంచడమే లక్ష్యమని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు.

## నేడు ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ రద్దు



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 19:** ఈ నెల 20 వ తేదీన సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం రద్దు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 20 వ తేదీ సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ను రద్దు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని ఆయన తెలిపారు. దీపావళి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుని దీపావళి పండుగ జరుపుకోవాలని, కాకినాడ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోకవరం నేడు పీజీఆర్ఎస్ రద్దు



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 19 :** 20వ తేదీ దీపావళి పండుగ సెలవు దినం కావడంతో ప్రజా సమస్యల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నట్లు గోకవరం తహశీల్దార్ పినిశెట్టి రామకృష్ణ తెలిపారు. దీపావళి సందర్భంగా బాణసంచా అమ్మే వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని వ్యాపారులకు ఆయన సూచించారు

జీఎస్టీ సంస్కరణలు

# సామాన్యులకు వరం

### - మంత్రి పార్థసారధి

**ఏలూరు జిల్లా/నూజివీడు, అక్టోబర్19(మనసులో మాట)** జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ‘సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ‘ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివృద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను గణనీయంగా




తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, టాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ సిహెచ్. దుర్గ ప్రసాద్, నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, టిడిపి పార్టీ నూజివీడు పట్టణ అధ్యక్షులు జగదీశ్, ప్రముఖులు వాసు, ప్రభు, ఆది, ఇళయరాజా, ప్రసాద్, వేణు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరుణ దేవుడా కరుణించయ్యా...

# ఈ రెండు రోజులు శాంతించయ్యా...

- దీపావళి సామాగ్రి వ్యాపారుల వేడుకోలు ఇది..
- గత రాత్రి నుంచి విస్తారంగా వర్షాలు
- లక్షల్లో పెట్టుబడి పెట్టిన వ్యాపారులు



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 19 :** నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గ్రౌండ్ మొత్తం నీటితో నిండిపోయింది. అడుగుపెట్టడానికి కూడా వీలు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో దీపావళి సామాగ్రి దుకాణాల ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారింది. ఈపాటికి దుకాణాల ఏర్పాటు, సామాగ్రి సమకూర్చుకోవడం తదితర పనులు పూర్తయ్యేవి. అయితే ఇప్పటివరకు కనీసం ఒక్క దుకాణం కూడా గ్రౌండ్లో ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో తమ పరిస్థితి ఏంటి అనే ఆందోళనలో వ్యాపారులు మునిగిపోయారు. పదుల సంఖ్యలో రాజా గ్రౌండ్ కి చేరుకుని దీనంగా చూస్తున్నారు. ప్రతి ఒక్కరూ కనీసం లక్ష రూపాయలు ఆపైన పెట్టుబడి పెట్టి సామాగ్రిని తెచ్చుకున్నారు. ఈ సమయంలో వరుణ దేవుడు జాలి చూపించకపోవడంతో రాత్రి నుంచి వారు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. అనుమతులు, వివిధ పత్రాల సమర్పణ, షామియానా సమకూర్చుకోవడానికి ఇప్పటికే కొంత మొత్తంలో ఖర్చు చేశామని, తీరా పరిస్థితి చూస్తే చాలా ఆందోళనకరంగా ఉందని వ్యాపారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గ్రౌండ్లో నీటిని బయటకు తోడే ఏర్పాట్లు చేసి, వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు. అయితే పరిస్థితి ఇలానే కొనసాగితే దీపావళి సామాగ్రి అమ్మకాలకు ప్రత్యామ్నాయ స్థలం ఏమిటనేదానిపై అధికారులు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది.

**చెయ్యి తడపనిదే అందని లెస్సనసులు...**

దీపావళి దేపథ్యంలో బాణసంచా దుకాణాల ఏర్పాటు పేరుతో కొందరు దండా నడుపుతున్నారు. రవాణాలు పెట్టాలంటే వివిధ శాఖల అధికారులు జేబులు తడపాల్సి వస్తుందంటూ వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. షాపులకు ఏర్పాటు చేసేందుకు అధికారులు సవాలక్ష నిబంధనలు విధించారు. వాస్తవానికి ఈ నిబంధనలు ఉండాలి. లేకపోతే ప్రమాణాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అయితే ఆ నిబంధనల పేరుతోనే కొందరు చందాను సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా లైసెన్సులు జారీ చేయాలంటే కొన్ని శాఖల సిబ్బందికి సొమ్ములు సమర్పించుకోవాల్సిందే. దీపావళికి ముందు రెండు, మూడు రోజులపాటు బాణసంచాను విక్రయించేందుకు అధికారులు తాత్యానిక లైసెన్సులకు ప్రతీ ఏడాని మంజూరు చేస్తారు. ఇందుకోసం ప్రభుత్వం కొన్ని నిబంధనలను జారీ చేసింది. ఆ నిబంధనలకు లోబడి అధికారులు సైతం తాత్యానిక అనుమతులు ఇవ్వడం పరిపాటి. నిబంధనలను అడ్డుపెట్టుడని కొందరు అధికారులు అందినకాడి దండుకునే పదిలో నిమగ్నమయ్యారు.జిల్లాలోని కాకినాడ మోరిస్ హైస్కూలు ప్రాంగణంలో సుమారు 100 షాపులు, కె.ఎన్టియుకె ఎదురంగా ఎదురంగా 10 పావులు, వ్వారా ప్రభుత్వం నిర్వహించే నీ పిలువు సామర్లకోట, పెద్దాపురం, తుని ఇలా ఒక్కో మున్సిపాలిటీలో 20 నుంచి 30 షాపులు, గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీ 20 షాపులు చొప్పడ అలాగే దూఘట్ ఏరియాల్లో మరో 20 నుంచి 25 పావులు, మండల కేంద్రాలు, జిల్లా వ్యాప్తంగా 500 పైనే విక్రయ షావులు ఏర్పాటవుతున్నాయి వీటికి రెండు నుంచీ రోజుల పాటు అధికార తాత్కాలిక లైసెన్సులు జారీ దేశారు.





## వాడపల్లి వెంకన్నను దర్శించిన ఆర్డీఓ శ్రీకర్

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబరు 19 :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయాన్ని ఆదివారం కొత్తపేట ఆర్డిఓ వి శ్రీకర్ దంపతులు దర్శించుకున్నారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ సిబ్బంది దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేశారు.

### జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

## కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 19 :** నేడు దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కోనసీమ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హృదయ పూర్వక దీపావళి శుభాకాం క్షలు తెలిపారు. దీపావళి దివ్య కాంతులు అందరికీ శాంతి, శ్రేయస్సు మరియు ఆనందాన్ని తేవాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చీకటి పై కాంతి, చెడుపై మంచి మరియు అజ్ఞానంపై జ్ఞానం సాధిం చిన విజయానికి సంకేతం గా నిలుస్తుందన్నారు. జీవిత మంటేనే చీకటివెలుగుల సమాహారమని, దీపావళి నేర్పేపాఠం ఇదేనన్నారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని వెలుగుల పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో వేల కాంతులు నింపాలని అభిలాషించారు.దీపావళి వెలుగులు చీకటి ఆలోచన లను నాశనం చేసి, సమా జంలోని చెడును నిర్మూ లిస్తూ, ఒకరికొకరు సహా యం చేసుకునే శక్తిని ఇంకా ఉత్సాహాన్ని ఇస్తాయన్నా రు.ఇలాంటి పండుగలు శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం మరియు మత సామరస్యంతో నిం డిన సమాజాన్ని నిర్మించడా నికి ఎంతో స్ఫూర్తిదాయకం గా నిలుస్తాయన్నారు.దీప కాంతులతో శోభాయ మానంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకొనే పండగన్నారు.భారత దేశం లో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉందని అది మనకు జీవన శైలిని నేర్పు తుందన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటామన్నా రు.ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకొని దీపావళిని పర్యావరణహితంగా సంతో షంగా జరుపుకోవాలని కోనసీమ జిల్లా ప్రజానీకానికి జిల్లా కలెక్టర్ సూచించారు.

## ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలి



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 19 :** దీపావళి పండుగ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రజలకు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆకాక్షించారు. కాలుష్యం లేని దీపావళి... ఆనందమైన దీపావళిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా ప్రజలు హరిత టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రమాదాలకు గురి కాకుండా దీపావళి జరుపుకోవాలని కోరారు. దీపావళి పండుగ ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు, ఆనందం తీసుకురావాలని వాంచించారు.

### ప్రమాదాలకు తావులేకుండా

## దీపావళి జరుపుకోండి

### - ఎస్పి రాహుల్ మీనా



**అమలాపురం( మనసులో మాట) అక్టోబరు19:** ప్రమాదాలకు తావులేని ప్రశాంతమైన వాతావరణం మధ్యలో కుటుంబ సభ్యులందరి సమక్షంలో ఆనందభరితంగా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా సూచించారు. ఆదివారం ఆయన జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలతో టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహిస్తూ, తల్లిదండ్రులు లేదా పెద్ద వారి పర్యవేక్షణలో వారు ఉండేలా చూడాలని సూచించారు. అధిక శబ్దం కలిగిన బాణసంచాను కాల్చే సమయంలో తోటి వారికి ఇబ్బంది కలగకుండా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు. అనధికారికంగా బాణా సంచా నిల్వలు కలిగి ఉండటం వలన ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంది కాబట్టి అలాంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. మందు గుండు సామాను, బాణసంచా విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పద్ధతులను అవలంబించాలని, దుకాణ యజమానులు నియమ నిబంధనలు తూచా తప్పకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు. ప్రమాదాలు లేని దీపావళి జరుపుకోవడానికి ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి ఎస్పీ రాహుల్ మీనా తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో

# అగ్ని ప్రమాదం



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 19.** పిఠాపురం మండలం కుమారపురం గ్రామంలో శనివారం అర్ధరాత్రి ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది, గ్రామంలోని మెయిన్ రోడ్డుపై ప్రభుత్వ కాలనీ లో అద్దెకు నివాసం ఉంటున్న పేచ్చేటి సుజాత ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది , స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపు చేశారు,పిఠాపురం అగ్నిమాపక అధికారి బి రామకృష్ణ రాజు షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగిందని నిర్ధారించారు, బాధితురాలు పెచ్చేటి సుజాత వివరాల మేరకు శనివారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని భయంతో కుమారుడు కుమార్తె మనవరాలు తో సహా కలిసి ఇంటి బయటకి వచ్చేసామని, కొద్ది క్షణాల్లోనే మంటలు ఇల్లంతా వ్యాపించి ఎలక్ట్రిక్ సామాన్లు గృహోపకరణాలు,వస్త్రాలు సహా విలువైన సామాగ్రి కాలిపోయాయని టైలరింగ్ చేస్తూ కుటుంబం పోషించుకుంటున్నానని కుట్టు మిషన్ కూడా మంటల్లో కాలి పోయిందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల ఆరోగ్యం పై అధికారులు

# దృష్టి పెట్టాలి



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 19.** పిఠాపురం పట్టణంలో గల బాలుర వసతి గృహాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) మండల కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షుడు ఖండవల్లి సిద్దు సందర్శించారు. శనివారం రాత్రి వసతి గృహంలో విద్యార్థులతో గడిపి వారి సమస్యలను తెలుసుకున్నారు, సదుపాయాల పట్ల ఆరా తీశారు, ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి వసతి గృహంలోనూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని, ఆహారం విషయంలో నాణ్యత పాటించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని,వసతి గృహాల యొక్క పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించాలని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా తరచూ వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, కాస్మోటిక్ చార్జీలను సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ పిఠాపురం సెక్రటరీ లోవరాజు మరియు జిల్లా గర్ల్స్ కన్వీనర్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధరావు మృతికి పలువురు సంతాపం



**తాళ్లరేవు(మనసులో మాట), అక్టోబరు 19:** మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ చిన్నాన్న పొన్నాడ జగన్నాధరావు మృతికి పలువురు ఆదివారం సంతాపం తెలియజేసారు. ఈ సందర్భంగా జగన్నాధరావు చిత్రపటం వద్ద పార్టీ జిల్లా నాయకులు అంకాడి అంజిబాబు, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్ర ప్రసాద్, గాడిమొగ ఎంపీటీసీ సభ్యుడు రేకాడి నరసింహమూర్తి, ఆకుల వెంకటేశ్వర్లు, పెస్సింగి వీరప్రసాద్, దడాల జగదీశ్వరరావు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చడమే

# ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి





**అనపర్తి ( మనసులో మాట) అక్టోబర్ 19:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎస్. ఎన్. ఆర్. కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన, డీఎస్సీ 2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన, అభినందన సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 4 మండలాలకు సంబంధించి 89 మంది నూతన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ సమర్థవంతంగా, పారదర్శకంగా డీఎస్సీ నియామక ప్రక్రియ 150 రోజుల్లో పూర్తిచేసి, 16347 మందికి ఉద్యోగాలనే ఇవ్వడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ ప్రక్రియ చేపట్టకపోగా, కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియను భగ్నం చేసేందుకు 24 కేసులు వేసి, డీఎస్సీ నియామకాలు నిలుపుదల చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. వాటన్నింటినీ సమర్థంగా ఎన్నుకొని నారా లోకేష్ నాయకత్వంలో, డీఎస్సీ ప్రక్రియ విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. జనవరిలో రెండు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రక్రియ మొదలుపెట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో అత్యధికంగా 89 మందికి ఉద్యోగాలు రావడం వారందరినీ వారి కుటుంబ సభ్యులు సమక్షంలో సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 89 మంది దంపతులతో రావడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఏ ఎమ్మెల్యే అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఉద్యోగాల్లో

# జనసేనకు అన్యాయం

## కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళకు ఫిర్యాదు



**ప్రత్తిపాడు (మనసులోనిమాట) అక్టోబరు 19** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరా, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అనుబంధంగా రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నియమించిన ఉద్యోగాల్లో తమకు అన్యాయం జరిగిందని జనసేన పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధికి సంబంధించి ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి ఏలేశ్వరం మండలాల రైతు సేవా కేంద్రాల ధాన్యం కొనుగోలు సిబ్బంది నియామకాల్లో వివక్షపూరితంగా వ్యవహరించారనీ, మొత్తం ఉద్యోగాలు అన్నింటిలోనూ తెలుగు దేశం పార్టీ వారినే నియమించు కొని కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన జనసేన పార్టీని విస్మరించి, జనసేనకర్యకర్తలకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపిస్తూ, తమకు కూడా ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని జనసైనికులు కోరుతున్నారు. ఈ మేరకు విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు సారధ్యంలో నియోజకవర్గంలోని కొంత మంది జన సైనికులు ఆదివారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి ఆయనకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 2024-2025 ఖరీఫ్, రబీ పంట కాలాలకు సంబందించి ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం 9, ప్రత్తిపాడు మండలం 13, శంఖవరం మండలం 4, రౌతులపూడి మండలం 7 మంది చొప్పున మొత్తం 33 మంది ధాన్యం కొనుగోలు సిబ్బందిని ఇప్పటికే నియమించారనీ, వీరందరూ తెలుగు దేశం పార్టీ వారేనని ఎంపీకి వివరించారు సమస్యను పరిశీలించి తెలుసుకుని న్యాయం చేస్తానని పార్లమెంటు సభ్యుడు తంగేళ్ల ఉదయశ్రీనివాస్ అన్నారు అని జనసేన కార్యకర్తలు అన్నారు

# డాక్టర్ చల్లా రవికుమార్ మాతృమూర్తి సంస్మరణ సభ



**మండపేట (మనసులో మాట), అక్టోబరు 19 :** మండపేట కు చెందిన హోమియో వైద్యులు డాక్టర్ చల్లా రవికుమార్ మాతృ మూర్తి చల్లా లక్ష్మి సంస్మరణ సభ ఆదివారం పట్టణంలోని ఆలమూరు తాలూక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనం లో ఏర్పాటు చేశారు. అమ్మకు స్వర నీరాజనం కార్యక్రమం నిర్వహించారు. అమ్మ గొప్పతనాన్ని స్పృశిస్తూ పలు జిల్లాలకు చెందిన ఆంధ్ర ప్రజానాట్య మండలి కళాకారులు గీతాలను ఆలపించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాలు ప్రతికూలంగా మారిపోతున్న ప్రస్తుత రోజుల్లో అమ్మను స్మరించుకుంటూ స్వర నీరాజనం కార్యక్రమం నిర్వహించడాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన బాధ్యులు దడాల సుబ్బారావు, యూ.టి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, జిల్లా అధ్యక్షులు పి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి ఎం.టి.వి.బి. సుబ్బారావు, సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం

## కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ నిరసన




**మండపేట (మనసులో మాట), అక్టోబరు 19 :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం వీటిని ప్రైవేటు పరంచేస్తుందని మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ, రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్ తోట త్రిమూర్తులు విమర్శించారు. నిరుపేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు ఎంబీబీఎస్ చదువుల అవకాశం కల్పించిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ కళాశాలలను తమ తాబేదారులకు, పార్టీ పెట్టుబడిదారులకు 60 సంవత్సరాల లీజు పేరుతో కేటాయించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని తోట త్రిమూర్తులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు.ఇంజనీరింగ్ విద్యలా ప్రతి కుటుంబంలో ఒకరు ఇంజనీర్‌గా ఉద్యోగం సాధిస్తున్నట్లే, కనీసం ఒక గ్రామంలో ఐదుగురు వైద్య విద్యను అభ్యసించేలా జగన్ అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ నిరుపేదల ఆశలను గండికొడుతోందనీ దుయ్యబట్టారు. ఇది దారుణమైన చర్యని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది ప్రజల నుండి వినతి పత్రాలు సేకరించి గవర్నర్‌కు అందజేయనున్నట్లు త్రిమూర్తులు తెలిపారు. అందులో భాగంగా మండపేట పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయం నుంచి రాజారత్న సెంటర్ వరకు ప్రజలకు జరుగుతున్న విషయాలను వివరిస్తూ సంతకాల సేకరణ ర్యాలీ ద్వారా చేశారు. కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. నిరుపేదలకు అందాల్సిన వైద్య విద్యను కార్పొరేట్‌లకు అప్పగించడం సమంజసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, పట్టణ మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి సేద్యంలో డ్రోన్ల వినియోగం

# రైతులకు ఆర్థిక పరిపుష్టికి మార్గం

మండల వ్యవసాయ అధికారి అశోక్





డ్రోన్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి అశోక్

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 19** వరి సేద్యంలో డ్రోన్లు వినియోగించినట్లయితే రైతులకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఏ అశోక్ తెలిపారు ఆదివారం మండల కేంద్రమైన కాజులూరులో డ్రోన్ వినియోగంపై మనసులో మాట ప్రతినిధితో ముచ్చటించారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాంకేతికత ప్రవేశంతో, డ్రోన్ల వినియోగం వరి సేద్యంలో విస్తృతంగా పెరుగుతోందనీ. సంప్రదాయ సాగుపద్ధతులు తరచుగా శ్రమాధారితంగా, కాలం తీసుకునే విధంగా ఉండటంతో రైతులకు ఆర్థికభారం పెరిగిందని అయితే డ్రోన్లు రైతులకు సమయం, ఖర్చు, శ్రమలోనూ ఆదా కలిగిస్తూ, దిగుబడిని పెంచే సాధనంగా మారయన్నారు. డ్రోన్ల ఉపయోగాల విశ్లేషణ ఇలా జరుగుతుందని పంట పరిశీలన, వరి పొలాల్లో మొక్కల ఆరోగ్యాన్ని డ్రోన్ కెమెరాల ద్వారా సమగ్రంగా పరిశీలించవచ్చునీ తక్కువ సమయంలో పెద్దపొలాల పరిశీలన సాధ్యమవుతుందని నీటి లోపం, పోషకాల లోపం లేదా తెగుళ్లను ముందుగా గుర్తించి, సమయానికి చొరవ తీసుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

**రసాయనాల పంపిణీ**

డ్రోన్ల ద్వారా నిష్పత్తిగా, సమంగా, వేగంగా కీటకనాశకాలు మరియు ఎరువులు తక్కువ ఎరువు వినియోగంతో అధిక ఫలితాలు పొందటానికి దోహదపడుతుందన్నారు . ప్రభుత్వం సాధారణ ఎరువులు కంటే నానో ఎరువులు పైన దృష్టి సారించిందని ప్రభుత్వం నుండి నానో ఎరువులపై రైతులకు అవగాహన అవగాహన కల్పించాలని పలుమార్లు సూచించింది అన్నారు రైతులు హానికరమైన రసాయనాల తాకిడికి గురికాకుండా ఉంటారన్నారు.డ్రోన్ల వాడకంతో మందులు, ఎరువులు సరైన మోతాదులో మాత్రమే వాడటం వల్ల వాటి ఖర్చు 30-40% వరకు తగ్గుతుందనీ ఈ ప్రాంతంలో కూలీలు కొరత ఎక్కువగా ఉండడంతో డ్రోన్లు వినియోగంతో కూలీలపై ఖర్చు తగ్గిపోవడం వల్ల మొత్తం సాగు వ్యయం తగ్గుతుందన్నారు. సమయానికి నివారణ చర్యలు తీసుకోవడం వల్ల పంట నష్టం తగ్గి సమంగా మందుల పంపిణీ వల్ల మొక్కల ఆరోగ్యం మెరుగై దిగుబడి 10-15% వరకు పెరగవచ్చన్నారు.

సాంప్రదాయ పద్ధతుల్లో వరి సేద్యం చేయడం వల్లరోజులు పట్టే పనులు గంటల్లో పూర్తవడంతో వ్యవసాయ సమయంలో మిగులు కలిగి, వాణిజ్య పంటలపై దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు . డ్రోన్లు పంట రంగుల ఆధారంగా వివిధ రకాల సమాచారం అందించడంతో, భవిష్యత్తులో మెరుగైన విత్తనాలను ఎంచుకునే అవకాశం లభిస్తుందన్నారు ప్రారంభ పెట్టుబడి ఎక్కువగా ఉండటం (ఒక డ్రోన్ ఖర్చు 10 లక్షల వరకు ఉంటుండడంతో ప్రభుత్వం 80% వరకు సబ్సిడీ అందిస్తున్నారు . ప్రస్తుతం కాజులూరు మండలంలో ఇద్దరు రైతులకు డ్రోన్లు సబ్సిడీపై అందించడం జరిగిందన్నారు. డ్రోన్ నిపుణుల కొరత ఉండడంతో రైతులు ఆసక్తి చూపలేకపోతున్నారన్నారు. డ్రోన్ల పై శిక్షణ ఇచ్చేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. అనుమతుల నిర్వహణ మరియు రెగ్యులేటరీ పరిమితులు.ప్రభుత్వ పథకాల ద్వారా డ్రోన్ సబ్సిడీలు, రుణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. డ్రోన్లు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతున్నాయని వరి సేద్యంలో వీటి వినియోగం ద్వారా రైతుల ఆర్థిక స్థితిలో స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని తగ్గిన ఖర్చులు, పెరిగిన దిగుబడి, సమయపు ఆదా అన్నీ కలిపి రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయనీ రాబోయే రోజుల్లో ప్రతి రైతు డ్రోన్ సాంకేతికతను తన వ్యవసాయ మార్గంలో భాగం చేసుకునే రోజు దగ్గరలో ఉందన్నారు.

# బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ ప్రసన్న







**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 19 :** బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న కి బిజెపి గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టమధు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం కాకినాడలో కళ్యాణ మండపంలో రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకుల సమక్షంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టా మధు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న నియామకం ఎంతో శుభ సూచకమని, ఆమె నాయకత్వంలో పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ ప్రసన్న తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఆమె నాయకత్వంలో బిజెపి పార్టీకి తమ పూర్తి మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 20అక్టోబర్ 2025


### కౌండిస్య నదిపై వంతెన

# మరమ్మతులకు ఎమ్మెల్యే శ్రద్ధ వహించాలి

**సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు విజ్ఞప్తి**



**పలమనేరు అక్టోబర్ 19( మనసులో మాట):**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పలమనేరు పట్టణ నియోజకవర్గ, ముఖ్య సమావేశం సి.చెన్నకేశవులు అధ్యక్షతన జరిగింది.సమావేశం అనంతరం సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు పలమనేరు సిపిఐ పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, నాయకులు వి. రమేష్,పి.రఘు లు జల్లి పేట గ్రామానికి వెళ్లే దారిలోని కౌండిన్య నదిని సందర్శించి మూడు గ్రామాల ప్రజలు వెళ్లే రోడ్డు పరిస్థితిని తెలుసుకున్నారు. చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, కూర్మాయి పంచాయతీ జల్లి పేట గ్రామం వెంకటేశ్వరపురం ముడి వారిపల్లె గ్రామానికి వెళ్లాలంటే కౌండిన్య నదిపైనే వెళ్లాలి. వర్షాకాలంలో వర్షం వచ్చినప్పుడల్లా ప్రవాహం వచ్చి రోడ్లన్నీ ప్రవాహం లో కొట్టుకుపోయి గుంతల గుంతలుగా ఏర్పడి మూడు గ్రామాల ప్రజలు దాటుకోవడానికి కూడా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆ మూడు గ్రామాల్లో సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారికి రాకపోకలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఎవరైనా అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాలుగా ప్రజలు కౌండిన్య నదిపై వంతెన నిర్మించాలని మొరపెట్టుకున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని,ప్రభుత్వం అధికారులు గాని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు, వంతెన లేకపోవడంతో నదిలో ప్రవాహం వచ్చినప్పుడల్లా ప్రజల ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, జోక్యం చేసుకొని కౌండిన్య నదిపై వంతెన నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకొని కూర్మాయి పంచాయతీలోని జల్లిపేట, వెంకటేశ్వరపురం, ముడివారిపల్లె గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నేత్రదానం చేసిన సురుపు వరలక్ష్మీ సరోజమ్మ

**ధర్మవరం అక్టోబర్ 19 (మనసులో మాట)** :పట్టణంలోని శారదా నగర్కు చెందిన కీర్తిశేషులు సురువు నాగరాజు మరణించి నేటికి 13 రోజులు జరగకుండానే భార్య కీర్తిశేషులు సురువు వరలక్ష్మి సరోజమ్మ (50) ఆదివారం మృతి చెందింది. ఇటువంటి సమయంలో విశ్వదీప సేవా సంఘం సభ్యులు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో కుటుంబ సభ్యులు నేత్రదానంపై అంగీకారం తెలపడంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ డివై కుళ్ళాయప్ప, కంటి రిట్రైవల్ సెంటర్ సహకారంతో టెక్నీషియన్ రాఘవేంద్ర విశ్రాంత కంటి వైద్య నిపుణులు సంకారపు నరసింహులు, కంటి కార్నియా సేకరించారు. నేత్రదానానికి సహకరించిన కుమారుడు అశ్వత్ నారాయణ, సూర్యనారాయణ కుమార్తె నాగేశ్వరి, బావ సత్యనారాయణ, తమ్ముళ్లు పార్థసారథి జై చంద్ర తిమ్మరాజు లకు విశ్వవిభ సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ,జూజారు రఘు ,టీచర్ లక్ష్మీనారాయణ, ఆది, కేశవరెడ్డి, ఆదినారాయణ,



వెంకటరమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

### సంతాపం తెలిపిన అర్చక సంక్షేమ సంఘం ,గాయత్రి సంఘం



**ధర్మవరం అక్టోబర్ 19 (మనసులో మాట):** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల ఎర్రబల్ల విజయ్ కుమార్ శర్మ(51)– అర్చక, పురోహితులు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఎర్రబల్ల విజయ్ కుమార్ శర్మ అతి పేద కుటుంబంలో జన్మించి, అర్చక పురోహిత వృత్తిలో తనదైన శైలిలో పట్టణంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మృతుడు ఎర్రబల్ల విజయ్ కుమార్ శర్మ ఎస్ ఎల్ వి మార్కెట్ వద్ద గల సుబ్రహ్మణ్యేశ్వర కట్ట ఆలయంలోనూ, చెరువు కట్ట వద్ద గల వినాయక ఆలయంలోనూ అర్చకునిగా, పట్టణములోని శుభకార్యాలకు పురోహితునిగా వెళుతూ తన కుటుంబాన్ని పోషించుకునేవారు. పట్టణంలోని ప్రముఖుల వద్ద, బ్రాహ్మణుల కులస్తుల వద్ద ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకొని, సేవా కార్యక్రమాలు కూడా చేసేవారు. తండ్రి శంకర్ రావు కూడా అర్చక వృత్తిని చేస్తూ విజయ్ కుమార్ శర్మకు చేదోడు వాదోడుగా ఉండేవారు. చివరకు తండ్రి కూడా ఒక సంవత్సరం కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. తదుపరి తల్లి యశోదమ్మ 10 నెలల కింద మృతి చెందింది. ఈ కుటుంబంలో ఒకటిన్నర సంవత్సరంలోనే ముగ్గురు మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది. అర్చక, పురోహితం ద్వారా 35 సంవత్సరాలు అనుభవం ఉన్న విజయ్ కుమార్ శర్మ మృతి చెందడం తీరని లోటు అని బ్రాహ్మణులు, గాయత్రి సంఘము, అర్చక సంక్షేమ సంఘం తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున తనకు సుస్థిగా ఉందని తెలపడంతో ధర్మవరం పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం అందించిన తర్వాత, వైద్యుల సూచనల మేరకు అనంతపురం హాస్పిటల్కు తీసుకొని వెళ్లాలని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు, మిత్రులు విజయ్ కుమార్ శర్మను కారులో అనంతపురానికి వెళుతూ మార్గమధ్యంలోనే మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునకు భార్య ఆశా తో పాటు శ్రేయ, జ్ఞాన శ్రీత అను కుమార్తెలు కలరు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు తెలుపుతున్నారు. అనంతరం పట్టణంలోని బ్రాహ్మణులు, గాయత్రీ సంఘము, అర్చక సంక్షేమ సంఘం వారు విజయ్ కుమార్ శర్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ నివాళులు అర్పించారు.

# దీపావళి క్రాకర్ షాపులు తనిఖీ

**నిబంధనలు తప్పక పాటించాలి**
**ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్**



**ధర్మవరం అక్టోబర్19(మనసులో మాట)**దీపావళిసందర్భంగా ఏర్పాటుచేసిన క్రాకర్స్ షాపులు యజమానులు పోలీసులు నిబంధనలు తప్పక పాటించి విక్రయాలు చేయాలని అలా ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు.జిల్లాలోని క్రాకర్ షాపులు, గోడౌన్లలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాలని, వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆదివారం ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తన సిబ్బందితో క్రాకర్స్ ఏర్పాటుచేసిన ప్రాంతాన్ని అక్కడ తీసుకుంటున్న జాగ్రత్తలను క్షుణంగా పరిశీలించారు . ఈ సందర్భంగా వారికి నిబంధనలు తెలియజేశారు. ప్రతి షాపు వారు లైసెన్స్ కలిగి ఉండాలని,ప్రతి షాపులో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సరైన పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, షాప్ యజమానులకు సూచించారు.

పిల్లలు క్రాకర్స్ కాల్చేటప్పుడు తల్లిదండ్రులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని , ఈ దీపావళి పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు పాల్గొన్నారు.

### అల్ ఇండియా లెవెల్ డాన్స్ మ్యూజిక్ పోటీల్లో పాల్గొన్న పాల్గున్న ధర్మవరం రాకింగ్ స్టార్స్ డాన్స్ అకాడమీ విద్యార్థులు




**ధర్మవరం అక్టోబర్ 19 (మనసులో మాట):**హైదరాబాద్ లో నృత్యమాల నాట్యకళ వెల్ఫేర్ సొసైటీ అహ్వాహ్నం కోరుకు ఆదివారం అల్ ఇండియా లెవెల్ నృత్య డాన్స్ పోటిల్లో డాన్స్ మాస్టర్స్ లోకేష్, అస్లాం పర్యవేక్షణలో వారి విద్యార్థులు అమాన్,దిలీప్, భవిష్, యశశ్విని, యామిని నిషిక్రశ్రీ,హైందవి ప్రియా, వరుణ్, వివేక్ పాల్గున్నారు.. ఈ ప్రోగ్రాం కి ముఖ్య అతిధులుగా శ్రీ ఆర్. కృష్ణయ్య ( మెంబెర్ అఫ్ పార్లిమెంట్ రాజ్యసభ , బి. సి నేషనల్ ప్రెసిడెంట్ , టాలీవుడ్ యాక్ట్రెస్ కరాటే కళ్యాణి గ ఇంకా ఎందరో ప్రముఖులు పాల్గున్నారు.అనంతరం వీరి చేత డాన్స్ మాస్టర్ లోకేష్ కు శాల్వతో సత్కరించారు. ఇందులో పాల్గున్న విద్యార్థులకు నటరాజ నందిశ్వర్ అవార్డ్స్ నాట్య మయూరి అవార్డ్స్ పంపిణీ చేశారు. అలాగే డాన్స్ మాస్టర్స్ లోకేష్ అస్లాం మాట్లాడుతు మన ధర్మవరం నుంచి ఇది 3 వ సారి మా విద్యార్థులతో ప్రదర్శన ఇస్తున్నామని ఇలాంటి ప్రసాద్ధి గాంచిన వేదికల మీద మా లాంటి కళాకారులూ అవకాశాలు కల్పిస్తున్న నృత్యమాల సమస్తకు కృతజ్ఞతలు తెలియచేసారు. అలాగే మా రాకింగ్ స్టార్స్ డాన్స్ అకాడమీ విద్యార్థులు ఎందరో విద్యార్థులను ఇలాంటి వేదికలు కాకుండా టీవీ షోస్ కి చాలా మందిని పరిచయం చేసాం అని తెలియచేసారు. మున్ముందు కూడా ధర్మవరం లో మంచి డాన్సర్స్ గా కళాకారులుగ తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. అలాగే ఎవరయినా పేద విద్యార్థులకు నృత్యం లో ముందుకు రాణించాలంటే మేము ఉచితంగా డాన్స్ నేర్పించి, మేము ముందుకు తీసుకువెళ్తామని వారు స్పష్టం చేశారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు**
**మంత్రి సత్యకుమార్ యాదవ్**
**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని**
**ఆకాంక్షించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం, అక్టోబర్ 19 (మనసులో మాట,):** దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, దీపావళి పండుగ మన జీవితాల్లోని అంధకారాన్ని తొలగించి, వెలుగులు, ఆనందం, శాంతి మరియు శ్రేయస్సు నింపే పండుగగా మనందరికీ ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజలందరి జీవితాల్లో ప్రగతి వెలుగులు ప్రసరించి, ప్రతి కుటుంబంలో సంతోషం, ఐక్యత మరియు అభ్యుదయం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ దీపోత్సవం మనలోని చెడు భావాలను తొలగించి మంచి ఆలోచనలు, సత్సంకల్పాలను నింపే పండుగ అని అన్నారు. దీపావళి మన సంస్కృతి, పరంపర, మానవతా విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. ధర్మవరం ప్రజలు ఎల్లప్పుడూ తనకు చూపిస్తున్న విశ్వాసం, ప్రేమ మరియు ఆప్యాయత తనకు ప్రేరణగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజలందరికీ ఆయుష్ ఆరోగ్యాలతో, సుఖశాంతులతో నిండిన జీవితం



ప్రసాదించాలని, ప్రతి ఇంటిలో వెలుగు, విజయం మరియు ఆనందం నిండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. దీపావళి పండుగను ఆనందంగా, భద్రంగా, సోదరభావంతో జరుపుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పండుగ మన సమాజంలో ఐక్యత, ప్రేమ, పరస్పర సహకార భావాలను బలపరచాలని ఆకాంక్షిస్తూ, దీపావళి వెలుగులు మీ జీవితాల్లో చిరస్థాయిగా వెలిగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

### రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం



ఎమ్మిగనూరు (వ్యవసాయం) **అక్టోబర్ 19 (మనసులో మాట):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజాపురం, నందవరం గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులకు 80 శాతం రాయితీతో రూ.10 లక్షల విలువ చేసే వ్యవసాయ డ్రోన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకొని పంట ఉత్పాదనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్ లో ప్రతిభ చూపిన రిషి విద్యార్థులు డీన్ భాస్కం

**ధర్మవరం అక్టోబర్ 19 (మనసులో మాట) :** మండల స్పోర్ట్స్ మీట్ లో పట్టణానికి చెందిన రిషి విద్యాలయ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను ఘనపరచడం జరిగిందని డీన్. భాస్కర్ , ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. తదుపరి సీఈఓ రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించుటకు ప్రత్యేక శిక్షణ కూడా



ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రంగారెడ్డి తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని కాలర్ పట్టుకుని నిలదీయండి

**కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**అనంతపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**16విడుతల్లో 595 మందికి**
**రూ.5.50కోట్లు అందజేశామన్న సునీత**
**చేతనైతే నిరూపించు ప్రకాష్ రెడ్డి.. లేకపోతే మూల్యం చెల్లించుకుంటావ్**



**ధర్మవరం అక్టోబర్ 19 (మనసులో మాట)** వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వారిని కాలర్ పట్టుకుని నిలదీయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ నాయకులకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 64 మంది లబ్ధిదారులకు గాను 31 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి సుమారు 870 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని.. వీరిలో 595మందికి 16 విడతల్లో రూ. 5.50 కోట్లు మంజూరైందన్నారు. ఇందులో రాప్తాడు నియోజవర్గంలో 429 మందికి 4.20కోట్ల రూపాయలు, ధర్మవరం నియోజకవర్గంలో 166 మందికి 1.30కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి 31లక్షలు రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. చంద్రన్న ప్రమాద బీమా ద్వారా 11మందికి 52లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి కనీసం కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదన్నారు. ఇది స్వయంగా వారి పార్టీ నాయకులే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డబ్బు గురించి చూడటం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తున్నారన్నారు. మరోవైపు సభ్యత్వ నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల వారికి అనుకోని ప్రమాదం ఏదైనా జరిగిదే 5లక్షల రూపాయల సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో గత 16నెలలుగా ఇలాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే.. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళ అని కూడా చూడకుండా మాట్లాడుతుంటే.. మనం మౌనంగా ఉండటం సరికాదన్నారు. వైసీపీ నాయకులు చెప్పే ప్రతిమాటకు ధీటైన సమాధానం ఇవ్వాలన్నారు. 900ఎకరాలు కబ్జా అంటూ ప్రకాష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని.. దీనికి ఒక్క ఆధారమైన చూపించగలరా అని సవాల్ విసిరారు. ఇలాంటి అనేక అసత్యాలు తనతో పాటు శ్రీరామ్ పై ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త స్పందించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చేదే కానీ.. తీసుకునేది కాదన్న వాస్తవాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నోరు ఉంది కదా.. ఏది మాట్లాడినా చెల్లుతుందనుకుంటే.. దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. 900ఎకరాలు కాదు.. కనీసం 9అడుగులు తాము ఆక్రమించినట్టు చూపించు అని సవాల్ విసిరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని నీలాగా నీ సోదరుల్లాగా అక్రమంగా, దౌర్జన్యంగా సంపాదించుకునే తీరు మాదికాదన్నారు. ఐదేళ్ల పాటు దోపిడీ చేసిన డబ్బుతో హైదరాబాద్, బెంగళూరులో ఆస్తులు పోగేసి.. మళ్లీ ఇక్కడికొచ్చి ఇళ్లు లేదంటూ పేద అరుపులు అరుస్తున్నారని విమర్శలు చేశారు. అంతా నీలాగా అక్రమంగా సంపాదిస్తారనుకోవద్దంటూ ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు

# సెల్ ఫోన్ల వల్ల మసకబారుతున్న కనుపాప

**ప్రొద్దుటూరులోనిఅక్టోబర్ 19 (మనసులో మాట,):** ఓ పాఠశాలలో కంటి పరీక్ష చేయించుకుంటున్న విద్యార్థిని(పాత చిత్రం) మైదుకూరుకు చెందిన ఎనిమిదేళ్ల బాలుడిని కళ్లు మంటలు, నీరు కారడం వంటి సమస్యలతో ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తల్లిదండ్రులు తీసుకొచ్చారు. బాలుడు నిత్యం సెల్ఫోన్ చూస్తున్నట్లు వారు వైద్యుడికి చెప్పారు. ప్రొద్దుటూరుకు చెందిన పదో తరగతి బాలిక పుస్తకంలోని అక్షరాలు చదివేందుకు ఇబ్బంది పడటం, కాస్త దూరంగా ఉన్న లావుపాటి అక్షరాలను గుర్తించలేకపోవడంతో వైద్యుడిని తల్లిదండ్రులు సంప్రదించారు. చూపు తగ్గుతున్నట్లు గుర్తించి కళ్లద్దాలు ఉపయోగించాలని సూచించారు.సర్వేంద్రియానాం నయనం ప్రధానం.. కళ్ల ప్రాధాన్యం చెప్పడానికి ఈ ఒక్కమాట చాలు. అంతటి కీలకమైన ఇంద్రియం మసకబారుతోంది. పాఠశాల విద్యార్థుల్లోనూ ఈ సమస్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రొద్దుటూరు పట్టణంలోని వైవీఎస్ పురపాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇటీవల వైద్యులు కంటి పరీక్షలు



నిర్వహించగా.. 106 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గర్తించారు. ఆటలు మరిచి.. పుస్తకాల సంచి పక్కన పడేసి.. సెల్ఫోన్లతో గంటల తరబడి గడపడం కంటి చూపుపై ప్రభావం చూపుతోందని నిపుణులు చెబుతున్నారు. ఆసుపత్రులకు పరుగులు: కంటి సమస్యలతో జిల్లాలో నిత్యం 100 నుంచి 200 మంది వరకు విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. కళ్లు మంటలు, నీరుకారడం, చూపు మందగించడం, తలనొప్పి తదితర సమస్యలతో వీరంతా బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు. చూపు సమస్య తీవ్రంగా ఉండటంతో కొందరికి కళ్ల అద్దాలను సిఫార్సు చేస్తున్నారు. ఈ సమస్యను నివారించి ఉచితంగా కళ్లద్దాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పాఠశాలల్లో వైద్యులతో ఇప్పటికే పరీక్షలు చేయించింది. తీసుకోవాలి జాగ్రత్తలు పిల్లల్లో కంటి సమస్యలు ఉన్నట్టు గుర్తిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. టీవీలు, చరవాణులు, ట్యాప్టాప్లతో ఎక్కువ సమయం గడిపే అలవాటును బాలలతో క్రమంగా తగ్గించాలి.కళ్లను పదేపదే రుద్దడం చేయనీయొద్దు. విద్యార్థులు చదవడానికి, చూడటానికి, రాయడానికి పుస్తకాలు, ఇతర వస్తువులను దగ్గరగా తీసుకున్నప్పుడు చూపు తగ్గుతున్నట్లు అనుమానించాలి.వెలుతురున్నచోటే విద్యార్థులు పుస్తకాలు చదవడం, రాయడం చేసేలా చూడాలి.బాలలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలి. సెల్ఫోన్లు చూస్తూ రాత్రి సమయంలో విద్యార్థులు నిద్రకు దూరం కాకుండా చూడాలి. తగినంత నిద్ర వారికి అవసరమని చెప్పాలి. కంటి పరీక్షలు నిర్వహించిన పాఠశాలలు: 404 వైద్యులు పరీక్షించిన విద్యార్థుల సంఖ్య: 42,121కంటి అద్దాలు అవసరమైన బాలలు: 2,496

## పచ్చనైన అటవీ ప్రాంతంలో ట్రెక్ విషర్స్ బృందం

**మదనపల్లె అక్టోబర్ 19 (మనసులో మాట)**:వారాంతం వచ్చిందంటే చాలు వారిలో నూతనోత్సాహం తొణికిసలాడుతుంటుంది.. ఆరు రోజుల పాటు వివిధ రకాల ఒత్తిళ్లు.. కాలుష్య కాసారంతో గడిపిన వారంతా.. ఆ రోజు వేకువజామునే జట్టు కడతారు.. చెట్టులెక్కగలవా.. ఓ నరహరి.. గుట్టలెక్కగలవా! అంటూ ట్రెక్కింగ్కు సిద్ధమవుతారు. ఒక్కోసారి ఒక్కో కొండను ఎంచుకుని ప్రకృతిని ఆస్వాధిస్తూ ఆనందంగా గడుపుతారు. ఈ ట్రెక్కింగ్ వల్ల ఒంటికి వ్యాయామంతో పాటు ప్రకృతిని ఆస్వాదించడం ద్వారా కొత్త శక్తితో నూతనోత్సాహాన్ని పొందుతున్నారు. మదనపల్లె పట్టణానికి చెందిన ట్రెక్ విషర్స్ ఆదర్శ పయనమిది. 2019 సంవత్సరంలో మొదలైన ఈ ట్రెక్కింగ్ జట్టు మదనపల్లె చుట్టుపక్కల 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండలు, అడవులను ఇప్పటికి సందర్శించింది. కరోనా సమయంలో వెల్ విషర్స్ సంస్థ నిర్వాహకుడు గిరీష్ ట్రెక్ విషర్స్ను ప్రారంభించగా మొదట ఆరుగురితో మొదలైన ఈ ప్రయాణం నేడు 50 మందికి చేరుకుంది.



వీరిలో 20 మంది ప్రతి ఆదివారం ట్రెక్కింగ్కు వెళ్తుండగా మిగిలిన 30 మంది సమయాన్ని బట్టి వీరి వెంట నడుస్తుంటారు. ఈ ప్రయాణంలో ప్రకృతి అందాలు, నెమళు ,, దుప్పులు, అడవి పందులు, పాములు, తాబేళ్లు, రామ చిలుకలు, సీతాకోక చిలుకలు, అరుదైన గుడ్లగూబలను తమ చరవాణులు, కెమెరాల్లో బంధించి సామాజిక మాధ్యమాల్లో అందరికీ పంచుతున్నారు.

# గంటాపురంలో గ్యాస్ సిలిండర్ పేలుడు

**మహిళకు తీవ్ర గాయాలు, అనంతపురం ఆసుపత్రికి తరలింపు**



**బత్తలపల్లి అక్టోబర్ 19 (మనసులో మాట):** గంటాపురం గ్రామంలో శనివారం రాత్రి 9:40 గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో పి. శివమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదము గురించి ఫోన్ ద్వారా సర్పంచ్ దాము ధర్మవరం అగ్నిమాపక సిబ్బందికి తెలియజేశారు సమాచారం అందిన వెంటనే ధర్మవరం ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది అత్యంత వేగంగా స్పందించి, కేవలం 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపు చేసి ఆర్పారు. తీవ్రంగా గాయపడిన పి. శివమ్మను తక్షణమే ఆర్డిటి హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం, ఆమెకు మెరుగైన వైద్యం అందించడం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు అక్కడ చికిత్స కొనసాగుతోంది. ఘటన స్థలాన్ని బత్తలపల్లి ఎస్సై గారు సందర్శించి, ప్రమాదానికి గల కారణాలపైవిచారణ చేపట్టారు. మై డిపార్ట్మెంట్ వారు ఇచ్చిన సమాచారం 150000 రూపాయలు నష్టం వాటినట్టు 2 లక్ష రూపాయల విలువ గల దాన్ని కాపాడినట్లు తెలియజేశారు రాజకీయ నాయకుల పరామర్శ ప్రమాదం గురించి తెలియగానే స్థానిక రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు హుటాహుటిన గంటాపురం చేరుకుని బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో: తెలుగుదేశం పార్టీ నాయకులు: నెట్టెం అశోక్, బోయపాటి అప్పస్వామి, మాల్యవంతం బాబు. భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్: ఆకులేడు వీర్నారప్ప,రామచంద్ర. వైస్సార్సీపీ జంపుల చంద్ర బీఎస్పీ సాకే వినయ్ కుమార్. జనసేన కన్వీనర్: పురంశెట్టి రవి గారు. ఎస్సీ జన సంఘం నాయకులు: మాల్యవంతం రాంప్రసాద్, సాకే కుల్లాయప్ప. ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ రామంజి, గంటాపురం సర్పంచ్ దాము. వారు బాధితురాలికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధర్మవరం ఫైర్ డిపార్ట్మెంట్ వారిని గంటపురం గ్రామ ప్రజలు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేసారు అతి పెద్ద ప్రమాదం జరగకుండా ఫైర్ డిపార్ట్మెంట్ వారు స్పందించిన దాని గురించి అభినందనలు వ్యక్తం చేస్తున్నారు

## గుత్తి ఆసుపత్రిలో భోజన సౌకర్యం లేక పలు మంచాలు ఖాళీ



గుత్తి **అక్టోబర్ 19 (మనసులో మాట)**: జిల్లాలోని పలు ప్రభుత్వ పెద్దాసుపత్రుల్లో రోగులకు పట్టెడన్నం అందడం లేదు. ప్రధానంగా గుత్తి, తాడిపత్రి ఆసుపత్రుల్లో భోజనవసతి లేదు. ఇవన్నీ పేరుకే పెద్దాసుపత్రులుగా ఉన్నాయి. వ్యాధిగ్రస్థుల వెంట వచ్చినకుటుంబ సభ్యులు, సహాయకులూ అవస్థలు పడుతన్నారు. గుత్తి ఆసుపత్రిలో అటెండర్లకు ఓ భవనాన్ని నిర్మించగా, ప్రస్తుతం దాన్ని ఇతర అవసరాలకు వాడుతున్నారు. అప్పట్లో వంటలు చేసుకునేందుకు స్థానిక భారత్‌గ్యాస్ డీలర్ హుసేనప్ప పొయ్యితో పాటు గ్యాస్ సిలిండర్లనూ సమకూర్చారు. ఇప్పుడు ఆ సామగ్రి ఎక్కడుందో ఎవరికీ తెలియడం లేదు. వైకాపా పాలన నుంచి.. : గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచే రోగులకు ఆహారం దూరమైంది. అప్పటి పాలకులు, అధికారులు భోజనం పెట్టించేందుకు చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వం ఒక్కో రోగికి భోజనం కోసం రూ.80 ఇస్తుంది. ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం పెట్టాలి. ఆ మొత్తానికి రెండు పూటలా భోజనం, ఉదయం అల్పాహారం ఇవ్వలేమని గుత్తేదారులు చేతులెత్తేశారని వైద్యాధికారులు అంటున్నారు. బయట హోటళ్లలో ప్లేటు భోజనం రూ.90-100లకు పెడతారు. రోగులు డబ్బుల్లేక హోటళ్లకు వెళ్లడం లేదు. పొరుగు జిల్లాల నుంచీ రాక గుత్తి ఆసుపత్రికి నంద్యాల, కర్నూలు జిల్లాల సరిహద్దు గ్రామాల నుంచి రోగులు అధిక సంఖ్యలో వస్తుంటారు. గుత్తి, పెద్దవడుగూరు, యాడికి, గుంతకల్లు గ్రామీణం నుంచి వచ్చేవారు అదనం. తాడిపత్రి వైద్యశాలకు కడప జిల్లాలోని పలు మండలాల నుంచి వస్తుంటారు. తాడిపత్రి, యల్లనూరు, పుట్లూరు, పెద్దపప్పూరు ప్రాంతాల్లోని పేద రోగులకు ప్రభుత్వాసుపత్రే పెద్దదిక్కు. కనీసం ఒక పూటైనా భోజనం పెట్టాలని రోగులు వేడుకుంటున్నారు. ఆసుపత్రుల్లో రోగులకు భోజనం పెట్టేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దాతలు ముందుకు రావాలి పెద్దాసుపత్రుల్లో రోగులకు భోజనం పెట్టేందుకు ప్రభుత్వం ఇచ్చే మొత్తం సరిపోవడం లేదని గుత్తేదారులు ముందుకు రావడం లేదు. స్వచ్ఛంద సంస్థలు వివిధ పనుల నేపథ్యంలో ఆసక్తి చూపడం లేదు. ఎవరైనా దాతలు స్పందిస్తే సమస్య తీరుతుంది. డాక్టర్ ఎల్లప్ప, వైద్యాధికారి, గుత్తి

# ఆరోగ్య సర్వే ఏం చెబుతోంది



కర్నూలు వైద్యాలయం **అక్టోబర్ 19 (మనసులో మాట)**:: ఓవైపు ఇంటి పనులు.. మరోవైపు ఉద్యోగం చేస్తూ కుటుంబ సభ్యులందరినీ కంటికి రెప్పలా కాపాడుకొనే ఇల్లాలు తన ఆరోగ్యంపై ఉదాసీనంగా ఉంటోంది.. తేనె పూసిన కత్తిలా వ్యాధులు నిలువెల్లా చిదిమేస్తున్నాయి.. వాటి ఆట కట్టించేందుకు ప్రతి మహిళా సత్యభామను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాల్సిందే. ధైర్యమే ఆయుధం కావాలి.. ఆరోగ్య నియమాలే అస్త్రాలు కావాలి.. అప్పుడే ప్రతి ఇంటా ఆరోగ్య'కాంతులు' విరబూస్తాయంటున్నారు వైద్య నిపుణులు. అందుకు నేటి దీపావళిని వేదికగా చేసుకోవాలి. ఆరోగ్య సర్వే ఏం చెబుతోంది మహిళలను జీవనశైలి (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) వ్యాధులు అధికంగా వేధిస్తున్నాయి. ఇటీవల ఉమ్మడి జిల్లాలో సర్వే చేపట్టగా పట్టణ ప్రాంతాల్లో 12 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 8 శాతం మంది మహిళలు రక్తపోటుతో ఇబ్బంది పడుతున్నారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించాలంటే.. టీనేజీ దశ మొదలు వృద్ధాప్యం వరకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు కర్నూలు సర్వజన ఆసుపత్రి గైనిక్ విభాగాధిపతి సావిత్రి. ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కింద ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏటా సుమారు 12 వేల మంది మహిళలు క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్నారు. కర్నూలు సర్వజన వైద్యశాలలోని క్యాన్సర్ యూనిట్ విభాగానికి ప్రతి నెలా రొమ్ము క్యాన్సర్ బాధితులు 10, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారినపడి చికిత్సకు వచ్చేవారు 6 నుంచి 10 మంది ఉంటున్నారు. ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు జుట్టు ఊడిపోవడం, ఊబకాయం, సంతానలేమి. ఇందుకు కారణం థైరాయిడ్ బారిన పడటం. ఇలాంటి బాధితులు జీజీహెచ్‌కు ఏటా వెయ్యి మందికిపైగా వస్తుంటారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 30 శాతం మంది మహిళలు రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారు. వీరిలో ఎక్కువగా బాలికలు, యువతులు, గర్భిణులు ఉన్నారు. కర్నూలు జిల్లాలో 4,065, నంద్యాలలో 3,275 మంది గర్భిణులకు రక్తం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. పశ్చిమ ప్రాంతంలో సమస్య తీవ్రంగా ఉంది. ఇటీవల గుండె సంబంధ వ్యాధుల బారినపడుతున్న మహిళల సంఖ్య పెరుగుతోంది. గుండె జబ్బులతో బాధపడుతూ ఏటా సుమారు 6 వేల మంది కర్నూలు సర్వజన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వస్తుంటారు. ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు ఎముకలు గుల్లబారే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 30 శాతం మంది మహిళలు ఆర్థరైటిస్ బారిన పడినట్లు వైద్య ఆరోగ్యశాఖ సర్వేలో తేలింది. నివారణకు నొప్పి మాత్రలు తీసుకోవడంతో మూత్రపిండాలు దెబ్బతింటున్నాయి. వందలో 13 మంది మధుమేహంతో అవస్థలు పడుతున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లెక్కలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 35 శాతం మహిళలను 'తీపి' (మధుమేహం) తినేస్తోంది. చికిత్స కోసం ఏటా కర్నూలు సర్వజన ఆస్పత్రికి 12 వేల నుంచి 15 వేల మంది వరకు వస్తున్నారు. 50 నుంచి 60 ఏళ్ల వయస్సు వారిలో సమస్య ఎక్కువగా ఉంది. 113 మంది క్యాన్సర్, 49,488 మంది రక్తపోటు, 30,746 మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు తేలింది. ఏ వయస్సులో ఏ పరీక్షలు 12: ఏళ్లు వచ్చేసరికి తరచుగా రక్తపరీక్ష చేయించాలి. హిమోగ్లోబిన్ ఏమాత్రం తక్కువున్నా అప్రమత్తం కావాలి. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలి. 20: ఏళ్లు దాటితే ఎప్పటికప్పుడు థైరాయిడ్ పరీక్ష చేయించాలి. నివేదిక ఆధారంగా జాగ్రత్తలు తీసుకోవాలి. 30: ఏళ్లు దాటిన మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలి. మూడేళ్లకోసారి పాప్‌స్మియర్ పరీక్ష చేయించాలి.. దీనివల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు వీలుంటుంది. 40: ఏళ్ల తర్వాత ఏటా ఒకసారి మమ్మోగ్రఫీ చేయించుకుంటే రొమ్ము క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి చికిత్స పొందొచ్చు. 50: ఏళ్లు దాటిన తర్వాత హార్మోన్ వ్యవస్థలో మార్పులొస్తాయి. వైద్యుల సూచన మేరకు వివిధ పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది.



# ట్రెక్కింగ్ చేస్తున్న యువత

కడప ఏడురోడ్లు **అక్టోబర్ 19 (మనసులో మాట)**::అడవులు.. అందులోని ప్రకృతి అందాలను వీక్షిస్తూ... పక్షుల కిలకిల రావాలు వింటూ కొండలను ఎక్కుతుంటే ఆ అనుభూతే వేరు. వనాల్లో విహరించేందుకు కొందరు.. ఆరోగ్యం మెరుగుకు మరికొందరు కొండలెక్కేందుకు అమితాసక్తి చూపుతుంటారు. ఈ క్రమంలో ట్రెక్కింగ్‌ను మరింత ప్రోత్సహించేందుకు అటవీ శాఖ చర్యలు చేపట్టింది. సాహసికుల అభిరుచికి అనుగుణంగా కొండలు ఎక్కేలా చేసేందుకు చర్యలు చేపట్టింది. మొత్తం 12 ప్రదేశాలు జిల్లాలోని పాలకొండలు, లంకమల, గువ్వలచెరువు ఘాట్‌లో ట్రెక్కింగ్‌కు అనువుగా 12 ప్రదేశాలను అటవీ శాఖ గుర్తించింది. ఆయా ప్రాంతాల్లోని జలపాతాలు, వన్యప్రాణులు, వృక్షజాతులను వీక్షించేలా రూట్ మ్యాప్ రూపొందించింది. వీటిని 2- 3 కిలో మీటర్ల వరకు ఉన్నవిలా ఒకటి.. మూడు నుంచి నాలుగు గంటల పాటు పర్వతారోహణ ఉండేలా హార్డ్‌ట్రాక్‌లను అందుబాటులోకి తేనుంది. తప్పదు నమోదు ట్రెక్కింగ్ చేయదలచుకున్నవారు



ఆన్‌లైన్‌లో తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు 30 మందికి తక్కువ కాకుండా ఉండాలి. సాధారణంగా రెండో శనివారం, ఆదివారాల్లో ఈ కార్యక్రమాలుంటాయి. గతంలో ఎలాంటి రుసుము లేదు. ప్రస్తుతం నామమాత్రపు ఛార్జీలు వసూలు చేయాలని భావిస్తోంది. విశేషాలతో గూగుల్ మ్యాప్‌లు ట్రెక్కింగ్‌కు అనువైన ప్రదేశాలకు సంబంధించిన వివరాలను అటవీ శాఖ ఆన్‌లైన్‌లో త్వరలోనే అప్‌లోడ్ చేయనుంది. గూగుల్ డేటా/ గూగుల్ మ్యాప్ ద్వారా ట్రాక్ దూరం ఎంత? కాఠిన్యత ఎలా ఉంటుంది? కొండ ప్రాంతమా.. లేదా మైదానమా? వ్యూ పాయింట్ ఎలా ఉంటుంది? జలపాతాలు ఏమైనా వీక్షించవచ్చా..! తదితర వివరాలను అందులో పొందుపర్చనుంది. ఔత్సాహికులకు అవకాశం: జిల్లా వాసులే కాకుండా హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలకు చెందినవారూ ట్రెక్కింగ్‌కు ఆసక్తి చూపుతున్నారు. అటవీ శాఖ అనుమతులు లేకుండా అడవుల్లోకి వెళ్లడం.. ట్రెక్కింగ్ చేయడం నేరం. ఆసక్తి ఉన్నవారికి మేమే అవకాశం కల్పిస్తాం. ట్రెక్కింగ్ తేదీలు.. దరఖాస్తు చేసుకోవాలని తెలుపుతాం. వినీత్ కుమార్, జిల్లా అటవీ అధికారియువతకు ఎంతో ఉపయుక్తం: ఆరోగ్య సమస్యలు లేని యువత నెలలో రెండు రోజులు ట్రెక్కింగ్ చేయడం వల్ల ఫిట్‌నెస్ చాలా మెరుగవుతుంది. అటవీ శాఖ మరింత ప్రోత్సహిస్తే ఎక్కువ మంది యువకులు కొండలను ఎక్కి వారి ఫిట్‌నెస్‌ను మెరుగు పరచుకుంటారు. అనారోగ్యంగా ఉన్న వారు, మోకాలి నొప్పులతో బాధ పడే వారు ట్రెక్కింగ్ జోలికి వెళ్లవద్దు. గౌస్‌బాషా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి

# రైతుల గుజ్జు తీస్తున్నారు

పుంగనూరు **అక్టోబర్ 19 (మనసులో మాట)**: రాష్ట్రంలోనే అత్యధిక మామిడి ఉత్పత్తి చేసే ప్రాంతం చిత్తూరు జిల్లా. ముఖ్యంగా తోతాపురి మామిడి రకం ఇక్కడ ఎక్కువగా పండుతోంది. గత నాలుగేళ్లుగా ధరలు తీవ్రంగా పడిపోవడం, తోతాపురి రైతులకు నష్టాలు రావడం సాధారణంగా మారాయి. వరికి ప్రత్యామ్నాయంగా మామిడి సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇచ్చాయి. ఫలితంగా రెండు దశాబ్దాలుగా జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం పెరుగుతూ వచ్చింది. సాగుపై చూపిన శ్రద్ధ కోల్డ్ స్టోరేజీలు, మార్కెట్, పల్ప్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించలేదు. ప్రత్యామ్నాయం లేక గుజ్జు పరిశ్రమలతో పాటు పొరుగు దేశాల్లో మాదిరి పల్ప్ ఫ్యాక్టరీలు, ఉప ఉత్పత్తులు, డ్రై మామిడి పదార్థాలు, మామిడి పౌడర్ తయారు చేయడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదు. ఉక్రెయిన్-రష్యా, భారత్-పాక్, ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధాల ప్రభావంతో పల్ప్ ఎగుమతుల్లో సమస్యలు తలెత్తాయి. ఈ ఏడాది పెనుగాలులు, భారీ వర్షాలు లేకపోవడంతో దిగుబడులు భారీగా పెరిగాయి. విదేశాలకు ఎగుమతులు జరగలేదు. ఇక్కడ కిలో రూపాయికి కూడా కొనలేదు. బకాయిలు చెల్లించని పల్ప్ పరిశ్రమలు కుప్పంలో సీఎం చంద్రబాబును రైతులు కలిసి గిట్టుబాటు ధర కల్పించాలని కోరగా గుజ్జు పరిశ్రమలు కొనాలని ఆదేశించారు. పరిశ్రమలు కిలో మామిడికి రూ.8, ప్రభుత్వం రూ.4 ప్రోత్సాహకంగా అందిస్తాయని ప్రకటించారు. పరిశ్రమలు 40 వేల మంది రైతులకు రూ.370 కోట్ల బకాయిలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. ప్రభుత్వం ఇటీవల వారి ఖాతాల్లో జమ చేసింది. బోర్డుతో లభించే ప్రయోజనాలు రైతులకు సరైన ధరలు, అందుబాటులో స్థిరమైన మార్కెట్లు రైతులు, పరిశ్రమలు, ప్రభుత్వాల మధ్య నిరంతర సమన్వయంఎగుమతులు, అంతర్జాతీయ మార్కెట్లలో చిత్తూరు మామిడికి ప్రోత్సాహం రైతులకు భద్రత, కనీస మద్దతు ధరలు పరిశోధన, నాణ్యత, విలువ జోడింపు ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి ప్రాజెక్టులు. ప్రస్తుత పరిస్థితి చిత్తూరు ఎంపీ ప్రసాదరావు ఇప్పటికే కేంద్రానికి మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన తయారీ దశలో ఉంది. తోతాపురి ధరలు టన్ను రూ.4,000 వరకు పడిపోవడంతో రైతులు పెద్ద నష్టంలో ఉన్నారు. ఇది బోర్డు ఏర్పాటు అవసరాన్ని మరింత స్పష్టంగా తెలుపుతోంది. కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే బోర్డు రావడం సులభమే. కూటమి ప్రభుత్వంలో బోర్డు ఏర్పాటు ఉండేనా? చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల సంఖ్య 48 వేలు ఎకరాకు సాధారణ దిగుబడి 2-3 టన్నులుఈ సీజన్‌లో వచ్చిన దిగుబడి 5-6 టన్నులు పల్ప్ పరిశ్రమలు 45పరిశ్రమల సామర్థ్యం 10 వేల టన్నులు బకాయిలు చెల్లించాలి రైతులను ఆదుకోవడానికి మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి. గుజ్జు పరిశ్రమల యాజమాన్యం వెంటనే బకాయిలు చెల్లించాలి. డా. టి. జనార్దన్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుప్రభుత్వాలు దృష్టి సారించాలి గిట్టుబాటు ధర కల్పించి మామిడి రైతులను ఆదుకోవాలి. పల్ప్ ఫ్యాక్టరీల ఏర్పాటుతో పాటు ఎగుమతులు, ఉప ఉత్పత్తులపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి. మురళీ మోహన్ నాయుడు,





# ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ)**అక్టోబర్ 19 (మనసులో మాట)**: బాలాయపల్లి సామాజిక తనిఖీ సభలో డ్వామా అధికారులు తిరుపతి జిల్లాలో 2023 నుంచి ఇప్పటి వరకు రూ.18.87 లక్షల అవినీతి జరగ్గా.. అందులో రూ.14.56 లక్షలు రికవరీ చేశారు. గత మూడేళ్లలో అవినీతి అక్రమాల్లో భాగస్వాములైన 96 మంది సిబ్బందిని సస్పెండ్ చేశారు చిత్తూరు జిల్లావ్యాప్తంగా వైకాపా హయాంలో ఐదేళ్లలో రూ.3.85 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీల్లో తేలింది. అందులో ఇంకా రూ.1.32 కోట్ల మేర రికవరీ జరగాల్సి ఉంది. వెలుగులోకి రానివి దీనికి పదింతలు ఉంటాయని అంచనా. ఉపాధి హామీ పథకంలోని లొసుగులను కొందరు రాజకీయ నేతలు వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. అడిగేవారు లేరనే ధైర్యంతో యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. వాటిల్లో కొన్ని సామాజిక తనిఖీల్లో వెలుగు చూస్తున్నా.. పూర్తిస్థాయిలో నిధుల రికవరీ జరగట్లేదు. నాయకుల ఒత్తిడితో తప్పులు చేస్తున్న సిబ్బంది మూల్యం చెల్లించుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా ఉపాధి హామీ పథకం పనుల్లో రాజకీయ జోక్యం ఎక్కువైంది. 2006లో కేంద్ర



ప్రభుత్వం ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. నిధుల లేమితో అల్లాడిన పంచాయతీలకు ఊపిరి పోసే కార్యక్రమాన్ని కొందరు పక్కదారి పట్టిస్తున్నారు. చేయని పనులకు మస్తర్లు వేసి బిల్లులు దోచుకోవడం, యంత్రాలతో పని చేసి కూలీలు చేసినట్లు చూపడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఎవరైనా మాట వినకుంటే నేతల నుంచి ఒత్తిడి మొదలవుతుంది. దాన్ని భరించలేక ఇప్పటికే బదిలీపై వెళ్లిన వారూ ఉన్నారు. అక్రమాలను ఉపేక్షించం.. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలను ఉపేక్షించం. నాయకుల ఒత్తిడి ఉందని వారికి సహకరిస్తే సిబ్బంది మూల్యం చెల్లించుకోవాలి. సామాజిక తనిఖీల్లో గుర్తించిన మేరకు

### వైకాపా కోవర్టులను నిరోధించాలని

# సీఎంను కోరిన ఉద్యోగ సంఘాల నేతలు



తిరుపతి (అలిపిరి) **అక్టోబర్ 19 (మనసులో మాట)**: తితిదేలో వైకాపా కోవర్టులను నిరోధించాలని, పరకామణిలో దోషులను శిక్షించాలని, శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు దేవస్థానం ఉద్యోగ సంఘాల నేతలు సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. తితిదే సర్వీస్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ చైర్మన్ జేవీ నరసింహమూర్తి, టీఎన్‌టీయూసీ అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బాలాజీ తదితరులు అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. పరకామణిలో గత రెండేళ్లుగా ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని, తితిదేకి నష్టం వాటిల్లే రీతిలో అతని చర్యలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. భూమన కరుణాకర్ రెడ్డికి అనుకూలంగా కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తెదేపా సానుభూతి పరులుగా ఉన్నవారికి బదిలీల అంశంలో న్యాయం జరగటం లేదంటూ విన్నవించారు. లైసెన్సు పోర్టర్లకు కోర్టు నుంచి ఆదేశాల వచ్చినా ఇంతవరకు అమలుకు నోచుకోలేదని, దేవస్థానం ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలు త్వరగా పరిష్కరించాలని, ప్రస్తుతం శాశ్వత ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారికి సర్వీసు రిజిస్టర్లలో లోపాలను సరిచేయాలని, టీఎన్‌టీయూసీకి గతంలో ఉన్న విధంగానే తితిదే ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్యాలయాన్ని కేటాయించాలని విన్నవించారు. ఉద్యోగ సంఘాల నేతల వినతులపై.. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఉద్యోగుల సమస్యలపై ఉన్నతాధికారులతో, పాలక మండలితో చర్చించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని సీఎం హామీ ఇచ్చినట్టు నేతలు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ-అపోలో ఆసుపత్రిలో ఉచిత సేవలు



చిత్తూరు **అక్టోబర్ 19 (మనసులో మాట)**: ప్రజలకు ప్రభుత్వ-అపోలో ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. అపోలో 33 ఏళ్ల ఒప్పందం చేసుకున్న తర్వాత రూపురేఖలే మారి కొత్త భవనాలు.. కొత్త వార్డులు.. సరికొత్త వసతులు.. అత్యాధునిక పరికరాలు సమకూరాయి. అందుబాటులో విభాగాలు సుమారు 14 విభాగాల ద్వారా వైద్య సేవలు అందుతున్నాయి. అందులో ప్రధానంగా జనరల్ మెడిసిన్, పల్మనాలజీ, సైకియాట్రీ, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, ఆప్తమాలజీ, పిడియాట్రిక్, గైనకాలజీ, అనస్తీషియాలజీ, రేడియాలజీ ఉన్నాయి. వాటితోపాటు డయాలసిస్ అందుబాటులో ఉంది. అత్యాధునిక పరికరాలు ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా ఎంఆర్ఐ, సీటీస్కాన్, ఎక్స్‌రేలో 800 ఎంఏహెచ్ విత్ ఐఐటీవీ, 600 ఎంఏ, 500 ఎంఏ, 300 ఎంఏ, 100 ఎంఏ, 50 ఎంఏతో పాటు ఎండోస్కోపీ, లాప్రోస్కోపీ ఉన్నాయి. ఇక ల్యాబ్ విభాగంలో మైక్రో బయాలజీ, పాథాలజీ, బయో కెమిస్ట్రీ ఉన్నాయి. ముఖ్యంగా మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించే మెమోగ్రామ్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన ప్రజలు ఈ సేవలను ఉచితంగానే పొందొచ్చు. సీటీ స్కాన్ తీస్తున్న వైద్యులు అత్యవసర సేవలు ఇవీ మెడికల్ ఐసీయూ, ఐసీసీయూ, సర్జికల్ ఐసీయూ, పిడియాట్రిక్ ఐసీయూ, మెటర్నల్ ఐసీయూ, ఎస్ఎన్‌సీయూ వంటి అత్యవసర సేవలు ఉన్నాయి. 24 గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చిన రోగులకు వెంటనే చికిత్సలు అందిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
సోమవారం 20అక్టోబర్ 2025


# సామాజిక కార్యక్రమాలకు, ఉత్సవాలకు కేంద్రంగా కురుమ సంఘం భవనాన్ని నిర్మింపచేస్తాం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



**కుతుబుల్లాపూర్ అక్టోబర్ 19 (మనసులో మాట)** ఈ 132 కుత్బుల్లాపూర్ డివిజన్ బీరప్ప నగర్లోనీ కామరాతి బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నూతనంగా తన సొంత ఖర్చుతో నిర్మించేస్తున్న కమ్యూనిటీ హాల్ భవనాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఉత్సవాలకు, సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా కురుమ సంఘం భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. భవన నిర్మాణం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎన్ని నిధులైనా వెచ్చించి భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. అంతకముందు కామరాతి బీరప్ప దేవాలయంలో ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీరప్ప దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం చైర్మన్ నార్లకంటి నాగేష్, ప్రెసిడెంట్ చంద్రయ్య నార్లకంటి, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, కోశాధికారి నార్లకంటి విష్ణు, పెద్ద కుర్మ గొరిగె యాదయ్య, షెల్లోజి గొరిగె సత్తయ్య, నార్లకంటి పెంటయ్య, ఉలిపి మల్లేష్, నార్లకంటి దుర్గయ్య, ఉలిపి సత్తయ్య, నార్లకంటి నరసింహ, దుర్గయ్య, నార్లకంటి బాలయ్య, నల్ల ప్రసాద్, బాల మల్లేష్

## రూ.92 లక్షలతో సీసీ రహదారి, డ్రెయినేజీ నిర్మాణం



**ఉప్పల్ డివిజన్ అక్టోబర్ 19 (మనసులో మాట):**సమగ్ర అభివృద్ధికి కృషి భరత్ నగర్ బురుజు గల్లి రూ. 92లక్షలు తో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డిలి ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ బురుజు గల్లి లో రూ. 92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీలను నిర్మాణాలను పనులను ఆదివారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# మద్యం టెండర్లకు గడువు పొడిగింపు

**ఈనెల 23 నుంచి 27 వరకు పొడిగించినట్టు వెల్లడి**

**హైదరాబాద్ అక్టోబర్ 19 (మనసులో మాట):** ఊహించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదని మద్యం దుకాణాల టెండర్లకు గడువు పొడిగింపు నిన్నటితో ముగిసిన దరఖాస్తుల స్వీకరణ గడువును, ఈ నెల 23వ తేది వరకు పొడిగించి, 27వ తేదీన లాటరీ తీయనున్న ఎక్సైజ్ శాఖ ఊహించిన స్థాయిలో దరఖాస్తులు రానందున, చివరి నిమిషంలో గడువు పొడిగిస్తూ ప్రకటనగతేడాది 1.32 లక్షల దరఖాస్తులు రాగా, ఈసారి కేవలం 87 వేల దరఖాస్తులు రావడంతో గడువును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.




## కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం

**ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్**



**మేడ్చల్ మల్కాజ్గిరి అక్టోబర్ 19 (మనసులో మాట)** :కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్‌లోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి పై వరకు అందరి


# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**క్వింటాకు 500 బోనస్ రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్**



**సూర్యాపేట అక్టోబర్ 19 (మనసులో మాట)** ఐకేపీ(ఇందిరా క్రాంతి పథకం) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సూర్యాపేట మండలంలోని సోలిపేట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ గార్ల ఆలోచన మేరకు ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17 శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీరవోలు వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ళ రమేష్, మాజీ వైస్ ఎంపిపి రామసాని శ్రీనివాస్, దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు గోగిరెడ్డి వెంకటరెడ్డి, , స్థానిక రైతులు బీరువాలు శేఖర్ రెడ్డి, ఉగ్గం మల్లికార్జున్, పల్స జానయ్య, సిసి యాదగిరి, సంఘం బంధం సభ్యులు, మిద్దె కిరణ్,శ్రవణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయస్థాయి పోటీలు



వరంగల్, **అక్టోబర్ 19 (మనసులో మాట):** క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో జరుగుతున్న 5వ జాతీయస్థాయి ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ పోటీలు శనివారం ముగిశాయి. చివరిరోజు మరో రెండు ఈవెంట్లలో మీట్ రికార్డులు నమోదయ్యాయి. పురుషుల లాంగ్‌జంప్‌లో కేరళకు చెందిన అనురాగ్ తన పేరిట ఉన్న రికార్డును తానే తిరగరాశాడు. 2024లో పాట్నాలో 7.87 మీటర్ల రికార్డును తాజాగా 8.06 మీటర్ల దూరం దూకి.. కొత్త రికార్డు సొంతం చేసుకున్నాడు. పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో కర్ణాటకకు చెందిన యశస్ పేరిట 2022లో 50.89 సెకన్లుగా ఉన్న రికార్డును కేరళకు చెందిన అరుణ్ ప్రదీప్ అధిగమించాడు. 50.29 సెకన్‌లో ఇతడు పరుగు పూర్తి చేసి కొత్త రికార్డు నమోదు చేశారు. పోటీలు జరిగిన మూడురోజుల్లో ఆరు మీట్ రికార్డులు నమోదు కావడం గమనార్హం. శనివారం 16 ఈవెంట్లలో ఫైనల్స్ జరిగాయి. విజేతలకు తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు పతకాలు అందించారు. మూడురోజుల్లో జరిగిన 40 ఈవెంట్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయస్థాయి సంస్థల తరఫున 937 మంది అథ్లెట్లు పాల్గొన్నట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి తెలిపారు

## హైదరాబాద్ మెట్రో స్టేషన్ వద్ద బుల్లెట్ కలకలం



**మూసాపేట్ అక్టోబర్ 19 (మనసులో మాట)** హైదరాబాద్లోని మూసపేట్ మెట్రో స్టేషన్లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభించడం కలకలం రేపింది. బిహార్ కు చెందిన మహమ్మద్ అనే యువకుడు మూసాపేట ప్రగతినగర్లో ఉంటూ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ చేస్తున్నాడు. శనివారం రాత్రి ఓ బ్యాగ్ మూసాపేట మెట్రో స్టేషన్కు వచ్చాడు సాధారణ స్కానింగ్లో భాగంగా భద్రతా సిబ్బంది తనిఖీలు చేశారు. మహమ్మద్ వద్ద అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు బీప్ శబ్దం రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అతడిని మరింత క్షుణ్ణంగా తనిఖీ చేయగా 9 ఎంఎం బుల్లెట్ లభించింది. దీనిపై కూకట్పల్లి పోలీసులకు మెట్రోస్టేషన్ సిబ్బంది. ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే సేవా ధ్యేయం



**కుత్బుల్లాపూర్జి అక్టోబర్ 19 (మనసులో మాట)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి బీరప్ప నగర్ కాలనీలో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీ వాసులు తెలియజేయడంతో, కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలనీ సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీఅధ్యక్షులు సంతోష్,కృష్ణా రెడ్డి,నార్లకంటి ప్రతాప్,వెంకటేష్,కోటేశ్వరరావు,పి.వెంకటేష్,సాహు,బాల్ రెడ్డి,మధుసూదన్,రాము తదితరులు పాల్గొన్నారు.


## అజ్ఞానాంధకారాలను తొలగించేదే దీపావళి

**చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి.**
**దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి..**
**ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు**
**మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట అక్టోబర్ 19 (మనసులో మాట):** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.

## నీటి సమస్యను పరిష్కరించండి



జడ్చర్ల **అక్టోబర్ 19 (మనసులో మాట):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఆలూరు గ్రామపంచాయతీలోని యాసాయికుంట తండాలో నీటి సమస్యతో తాండావాసులు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో నీటి కష్టాలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులుగా నీళ్లు లేక వ్యవసాయ పొలాల నుంచి తెచ్చుకుంటున్నామని తాండావాసులు వాపోయారు. నీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# మానవత్వాన్ని చాటిన గ్రామం ఇటుకుల పహాడ్

**రెండు లక్షల 60 వేల రూపాయల విరాళాలు**



**శాలిగౌరారం అక్టోబర్ 19 (మనసులో మాట) నల్లగొండ జిల్లా** శాలిగౌరారం మండలంలో గలఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన పొన్నం పుష్పలత భర్త జోగయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయిన విషయం అందరికి తెలిసిందే. వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా గ్రామస్తులు మరియు వివిధ స్థాయిలలో ఉన్న వ్యక్తులు స్పందించి సహాయం చేయగా మొత్తం 2 లక్షల 60 వేల రూపాయలు జమ అయినాయి. అట్టి రూపాయలను పుష్పలత కి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఈరోజు అందుబాటులో ఉన్న గ్రామ పెద్దల సమక్షంలో వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పుష్పలత కుటుంబ సభ్యులందరూ ముకుమ్మడిగా వారికి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టిన గ్రామ పెద్దలకు మరియు అందుకు సహకరించిన అన్ని స్థాయిల్లోని పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు గ్రామస్తులు.

# ప్రభుత్వ కార్యాలయమా..దుకాణామా?!

**వీరబల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆశ్చర్యకర దృశ్యం**
**కార్యాలయంలోనే వ్యాపారం ప్రజలు ఆగ్రహం వ్యక్తం**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 19 (మనసులో మాట)** వీరబల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో విస్మయపరిచే ఘటన చోటుచేసుకుంది. ప్రజా సేవా కేంద్రంగా ఉండాల్సిన ఈ కార్యాలయం వ్యాపార కేంద్రంగా మారిందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. తహసిల్దార్ ఖాజా బీ కార్యాలయ సిబ్బందితో కలిసి, ప్రజా సమస్యలను పక్కనబెట్టి తన ఛాంబర్‌లో నగల వ్యాపారితో బేరసారాలు జరుపుతున్నట్లు ప్రత్యక్షంగా చూసిన ప్రజలు చెబుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీదారులు గంటల తరబడి బయట వేచిచూడాల్సి వస్తుండగా, లోపల వ్యాపార చర్చలు జరుగుతున్న దృశ్యం చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది తహసిల్దార్ కార్యాలయమా లేక వ్యాపార సముదాయమా ప్రజా సేవలో నిబద్ధత చూపాల్సిన అధికారులు ఇలాంటి వ్యవహారాలు కొనసాగించడం పట్ల మండల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఇలాంటి ఘటనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**శంకర్ పల్లి మండలం కొండకల్ అక్టోబర్ 19 (మనసులో మాట)** అగ 5 కోట్ల 30 లక్షల నిధుల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" భవనానికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సర్కారు పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న, బీరప్ప మరియు కొండపోచమ్మ ఆలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ ప్రారంభోత్సవం

**పద్మాలయ కాలనీలో దాదాపు 100 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణం**
**కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్ అక్టోబర్ 19 (మనసులో మాట):** హయత్ నగర్ డివిజన్లోని పద్మాలయ కాలనీలో దాదాపు 100 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో గతంలో ఎన్నడు లేని విధంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తూ భూగర్భ డ్రైనేజ్, మంచినీటి పైప్ లైన్ సదుపాయం, విద్యుత్ దీపాలు మరియు సిసి రోడ్ల నిర్మాణానికి ఎంతగానో కృషి చేస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి కాలనీవాసులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి చేయడం తన యొక్క బాధ్యతని ఒకే పార్టీకి చెందిన స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వం లేనప్పటికీ ఎన్నడూ లేని విధంగా హయత్ నగర్ అభివృద్ధి చేయడం జరిగిందని, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన ఈటెల రాజేందర్ సహాయంతో హయత్ నగర్ డివిజన్ మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో కూడా హయత్ నగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులతో డివిజన్ మరింత అభివృద్ధి చేయడం జరుగుతుంది వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గంగాళం నర్సిములు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సిరివెరు శేఖర్, గంటా రవీందర్ రెడ్డి , అంజయ్య, , జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఘోర రోడ్డు ప్రమాదం



ఆసిఫాబాద్ **అక్టోబర్ 19 (మనసులో మాట):** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసిఫాబాద్ మండలం మోతుగూడ వద్ద జాతీయ రహదారిపై కారు.. బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వాంకిడి మండలం బెండారం గ్రామానికి చెందిన ఓ యువకుడు దీపావళి పండుగకు సోదరి, ఆమె పిల్లలను తీసుకెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో జగన్ (27), అక్క అనసూయ(32), ప్రజ్ఞశీల్(4) మృతి చెందారు. మరో పాపకు తీవ్రగాయాలు కావడంతో కాగజ్ నగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# శిల్పకళా వేదికపై 'ప్రజాపాలనలో కొలువుల పండుగ




**హైదరాబాద్ అక్టోబర్ 19 (మనసులో మాట):** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్ల నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల బలీయమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాల్సిన గురుతరమైన బాధ్యత గ్రూప్-2 లో ఎంపికైన అభ్యర్థులందరిపైనా ఉందని, అందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన "ప్రజాపాలనలో కొలువుల పండుగ" కార్యక్రమంలో భాగంగా గ్రూప్ సర్వీసులకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా లాంఛనంగా నియామక పత్రాల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో పాటు సలహాదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు. దీపావళి పండుగ శుభవేళ ఉద్యోగ నియామక పత్రాలను అందుకుంటున్న అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలని తెలంగాణ రైజింగ్ - 2047 లక్ష్యాలను నిర్ధేశించామని ముఖ్యమంత్రి గుర్తుచేస్తూ, గ్రూప్-2 లో ఎంపికైన వారంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. "మనిషి జీవితంలో జన్మదినం ఎంత ముఖ్యం, ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం అందుకోవడం కూడా అంతే ముఖ్యమైన రోజు. ఈరోజు అందుకోబోయే నియామక పత్రం జీవితంలో ఒక భావోద్వేగం. ఈరోజు నుంచి మీరంతా బాధ్యత కలిగిన అధికారులు. ఎల్లప్పుడు అప్రమత్తంగా వ్యవహరించండి. 4 కోట్ల తెలంగాణ ప్రజల భవిష్యత్తును భద్రంగా కాపాడుకుంటూ ముందుకు సాగాలి. ప్రభుత్వ అధికారులుగా ఉద్యోగంలో చేరడానికి తమ రక్తాన్ని చమటగా మార్చి మిమ్మల్ని భూజాన మోసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. కన్న తల్లిదండ్రులను, పుట్టి పెరిగిన ఊరిని అభివృద్ధి చేసుకోవడం మీ బాధ్యత. ఈరోజు నుంచి అధికారులుగా మీవద్దకు వచ్చే ఏ పేదవాడిలోనైనా తల్లిదండ్రులను గుర్తు తెచ్చుకుని సేవలు అందించాలి. నిస్సహాయులకు అండగా సహాయం అందించడమే బాధ్యతగా విధులు నిర్వర్తించాలి. ఎవరైనా తల్లిదండ్రులను విస్మరిస్తే వారి జీతం నుంచి 10 శాతం కోత పెట్టి తల్లిదండ్రుల ఖాతాల్లో వేసేట్టుగా చట్టం చేయబోతున్నాం. ముందుగానే గ్రూప్-2 ఫలితాలు వెల్లడించినట్టయితే ఎంపికైన అభ్యర్థులు తిరిగి గ్రూప్-1 లో కూడా సెలెక్షన్ వస్తే అందులోకి వెళ్లినప్పుడు గ్రూప్-2 ఖాళీల్లో కొందరు అభ్యర్థులు అవకాశాలు కోల్పోతారని భావించి ముందుగా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేశారు. అదే క్రమంలో గ్రూప్ -3 ఆ తర్వాత గ్రూప్-4 ఫలితాలను కూడా వెల్లడిస్తారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. అలాగే, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల గణన పూర్తి చేశాం" అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఉద్బోధించారు.

## రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ దినోత్సవం

**వయో పరిమితిని 25 నుంచి 21 ఏళ్ల తగ్గించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం**



**హైదరాబాద్ అక్టోబర్ 19 (మనసులో మాట):** రాష్ట్రాల శాసనసభలకు పోటీ చేసే వయో పరిమితిని 25 నుంచి 21 ఏళ్ల తగ్గించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని సంస్మరణ కమిటీ చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొని ప్రసంగించారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ కి ఈ సందర్భంగా సద్భావనా అవార్డును బహూకరించి సత్కరించారు. ఎఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ పరిపాలనా యంత్రాంగంలో 21 ఏళ్లకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా కీలక పాత్ర పోషిస్తున్నప్పుడు అసెంబ్లీకి పోటీ చేసే వయసును 21 ఏళ్లకు ఎందుకు తగ్గించరాదని ప్రశ్నించారు. ప్రభుత్వాలను నిర్ణయించే అధికారం యువతకు ఉండాలన్న సంకల్పంతో రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయ పరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. అదే క్రమంలో ఇప్పుడు అసెంబ్లీకి పోటీ చేసే వయసును 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడటానికి రాజీవ్ గాంధీ త్యాగాలను గుర్తు చేస్తూ, గడిచిన 35 ఏళ్లుగా క్రమం తప్పకుండా సద్భావనా యాత్ర సంస్మరణ కార్యక్రమాన్ని జరుపుతున్న నిర్వాహకులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,



సలహాదారులు షబ్బీర్ అలీ , హర్కర వేణుగోపాలరావు , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా యాదవులు అండగా నిలబడుతా


**యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతాం**



**హైదరాబాద్ అక్టోబర్ 19 (మనసులో మాట)** హైదరాబాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం



చేశారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో యాదవ సోదరులు శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా యాదవులు అండగా నిలబడుతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని ప్రశంసించారు. యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ సదర్ అని, ఎంతో చరిత్ర కలిగిన సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరినప్పుడు వెంటనే ఆమోదించడమే కాకుండా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వివేక్ వెంకటస్వామి , వాకిటి శ్రీహరి , హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తో పాటు సదర్ సమ్మేళన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్తు కేంద్రానికి పచ్చజెండా



**గోదావరి అక్టోబర్ 19 (మనసులో మాట):** రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్తు కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ విద్యుత్తు కేంద్రం నిర్మాణానికి గత నెలలోనే బోర్డు ఆమోదించింది. గతేడాది సెప్టెంబరులో పాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ క్రమంలోనే ప్రాజెక్టుకు సంబంధించి సవివరణ నివేదిక(డీపీఆర్) కోరింది. దానిపై పూర్తి నివేదికను బోర్డుకు అందజేసిన క్రమంలో గత నెల ఆమోదం తెలిపింది. రామగుండంలో ప్రస్తుతం ఉత్పత్తి నిలిపివేసిన 62.5 మెగావాట్ల విద్యుత్తు కేంద్రంలో పనిచేసే ఉద్యోగులు, అధికారులను ఇతర ప్లాంట్లకు బదిలీ చేశారు. ఆరేళ్ల కిందట తక్కువ సామర్థ్యమున్న పాత ప్లాంట్లను మూసివేయాలని సెంట్రల్ ఎలక్ట్రిక్ అథారిటీ(సీఈఏ) ఆదేశాలు జారీ చేసింది. రామగుండం బి-స్టేషన్‌లో గతేడాది నుంచి పూర్తిగా విద్యుత్తు ఉత్పత్తి నిలిపివేశారు. మంత్రివర్గ ఆమోదమే ఆలస్యం బోర్డు నివేదికపై ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. రామగుండంలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్‌ను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలనే దిశగా ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పాత ప్లాంటు స్థానంలో నిర్మించే విద్యుత్తు కేంద్రం ద్వారా రానున్న కాలంలో రాష్ట్రంలో డిమాండ్ మేరకు విద్యుత్తు అందించే అవకాశం ఉంటుందని భావిస్తోంది. 2030 నాటికి రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ 25,639 మెగావాట్లు అవసరం ఉంటుందని అంచనా వేస్తోంది. ప్రస్తుతం 17,612 మెగావాట్ల విద్యుత్తు అందుబాటులో ఉంది. ఈ క్రమంలోనే రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం నిర్మాణానికి సానుకూలత వ్యక్తం చేసింది. అయితే దీనిపై దాదాపుగా అన్ని విభాగాల నుంచి ఆమోదం లభించింది. కేవలం మంత్రివర్గ ఆమోదమే మిగిలింది. దాదాపుగా అన్ని పూర్తి రామగుండంలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులు దగ్గరకు వచ్చాయి. త్వరలో నిర్వహించనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదం రావాల్సి ఉంది. ప్రాజెక్టుకు సంబంధించి నిధులు, ఇతర అంశాలపై మార్పులు చేర్పులు చేయాల్సి ఉంది. మక్కాన్‌సింగ్, ఎమ్మెల్యే రామగుండం ప్రాజెక్టు వివరాలు ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు: రూ.10,893.05 కోట్లు పనుల పూర్తి లక్ష్యం : 48 నెలలు ఒక్క మెగావాట్ నిర్మాణానికి అంచనా: రూ.13.62 కోట్లు బొగ్గు అవసరం ఏడాదికి : 3.005 మిలియన్ టన్నులు నీటి వనరులు : ఎల్లంపల్లి ప్రాజెక్టు

**గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నుంచి పురస్కారం**

# అందుకుంటున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా



జనగామ **అక్టోబర్ 19 (మనసులో మాట):** ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అక్రమాలు, అవినీతిని వెలికితీసేందుకు సామాన్యులకు అందించిన అస్త్రం సమాచారహక్కు చట్టం. గతంలో.. వివిధ ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, ప్రభుత్వ కార్యకలాపాలు తదితరాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడం ప్రజలకు ఇబ్బందిగా ఉండేది. సాధారణ ప్రజలు ఈ సమాచారం తెలుసుకునేలా అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం 2005లో సమాచార హక్కు చట్టాన్ని (ఆర్టీఐ) ప్రవేశపెట్టింది. గతంలో కమిషనర్లు లేక సమాచారం కోసం అందజేసిన చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండేవి. ఈ తరుణంలో ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కమిషన్‌ను ఏర్పాటు చేసి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిపెట్టింది. దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించిన జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏడు విభాగాల్లో పురస్కారాలను అందజేసింది. వీటిలో జనగామ జిల్లా బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్‌గా ఎంపికైంది. ఇందుకు కృషి చేసిన కలెక్టర్ రిజ్వాన్‌బాషా ఈనెల 9న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా పురస్కారం స్వీకరించారు. సమష్టి కృషితో సాధ్యం సహ చట్టం దరఖాస్తుల పరిష్కారానికి కలెక్టర్ ఆర్నెల్ల పాటు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పీఐవోలు, ఏపీఐవోలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. జులైలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి.. దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి దరఖాస్తుదారులకు నిర్దేశిత గడువులో సమాచారం అందించేలా కృషి చేశారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆర్టీఐ పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీశారు. దరఖాస్తులు 174.. పరిష్కారం 156 : కలెక్టర్ చొరవతో.. ఆర్టీఐ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత వ్యవధిలో పరిష్కరిస్తున్నారు. సమాచార వారోత్సవాల్లో భాగంగా బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పీఐవో, బెస్ట్ డిపార్ట్‌మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టీఐ కేసెస్ .. తదితర ఏడు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన జిల్లాలకు పురస్కారాలను ప్రదానం చేశారు. జనగామ జిల్లా తృతీయ స్థానంలో నిలిచింది. ఆగస్టు 7న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మరో నలుగురు కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహిసిన ఫర్వీన్, అయోధ్యరెడ్డి, వైష్ణవిలతో జనగామ కలెక్టరేట్‌లో అధికారులు, ఆర్టీఐ దరఖాస్తుదారులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులపై చర్చించారు. జిల్లాలో 174 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా.. అదేరోజు 36 దరఖాస్తులను పరిష్కరించారు. మిగతా అప్పీళ్ల పరిష్కారానికి కలెక్టర్ కృషి చేశారు.

# ఆందోళన కలిగిస్తున్న పోషకాహార లోపం



పెద్దపలి **అక్టోబర్ 19 (మనసులో మాట):** మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నారు. ఏడు నెలల నుంచి మూడేళ్ల వరకు బాలామృతం, నెలకు 16 కోడిగుడ్లు ఇస్తున్నారు. 3-6 ఏళ్లలోపు వారికి భోజనం, నెలకు 30 కోడిగుడ్లను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉడికించి ఇవ్వాల్సి ఉండగా నామమాత్రంగా అమలవుతోంది. కొన్ని చోట్ల భోజనం ఉడకడం లేదనే ఆరోపణలున్నాయి. బాలామృతం 18 నెలల్లోపు వారికి రోజుకు 15 గ్రాములు, మూడేళ్లలోపు 30 గ్రాములు, అయిదేళ్లలోపు వారికి 45 గ్రాముల సరఫరాలోనూ నిర్లక్ష్యం నెలకొంది. పోషకాహారంతో బాధపడుతున్న వారికి బాలామృతం ప్లస్ పంపిణీ చేయాలనే నిబంధనను చాలా కేంద్రాల పరిధిలో పట్టించుకోవడం లేదు. కారణాలు ఇవి గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన రాహిత్యంతో గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం లేదు. దీంతోపాటు బాల్య వివాహాలతో చిన్న వయస్సులోనే గర్భం దాల్చుతున్నారు. నెలలు నిండకుండానే ప్రసవించడంతో శిశువులకు పుట్టుకతోనే అనేక రుగ్మతలు వస్తున్నాయి. అంగన్‌వాడీ, ఆరోగ్యశాఖల మధ్య సమన్వయం లోపించడంతో పోషకాహారం అందడం లేదు. పక్కదారి పట్టకుండా పర్యవేక్షణ ఈ విషయమై పెద్దపల్లి జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్‌రావుతో మాట్లాడగా అంగన్‌వాడీల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కోడిగుడ్లు, ఇతర సరకులు పక్కదారి పట్టకుండా పర్యవేక్షిస్తున్నామని, అతి తీవ్ర పోషక లోపాలున్నవారికి అదనంగా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. సమతుల ఆహారం అవసరంపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పోషకాలున్న సమతుల ఆహారం అందించాలి. బలహీనంగా ఉంటే వైద్యుల సలహాలతో వైద్యం తీసుకోవాలి. బరువుకు తగ్గ ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారు. రవీందర్, పిల్లల వైద్య నిపుణులు, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిఉమ్మడి జిల్లాలో (2025 జులై నుంచి సెప్టెంబరు వరకు సర్వే వివరాలు) పరిశీలించిన చిన్నారులు : 1,59,192 తక్కువ బరువు : 9,368 అతి తక్కువ " : 1,267 తీవ్ర పోషకలోపం : 3,492 అతి తీవ్ర " : 853

# చేనేత కార్మికులకుఅండగా మైండ్ కేర్ సెంటర్



**సిరిసిల్ల అక్టోబర్ 19 (మనసులో మాట):** వ్యసనాల నివారణపై అవగాహన కల్పిస్తున్న మానసిక నిపుణుడు పున్నం చందర్ వస్త్ర పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తూ పదిహేనేళ్లుగా మద్యానికి బానిసయ్యాను. కుటుంబంలో కలతలొచ్చాయి. అనారోగ్యంతో జిల్లా ఆసుపత్రికి వెళ్లిన నాకు వైద్యులు మైండ్ కేర్ కేంద్రంలో కౌన్సెలింగ్ ఇప్పించారు. మద్యం వ్యసనానికి దూరమవడంతోపాటు ఆరోగ్యం పూర్తిగా నయమైంది. యథావిధిగా మరమగ్గాల కారా?నాలో కార్మికుడిగా పనిచేస్తున్నాను. ఓ కార్మికుడి ఆవేదన నాకు 26 ఏళ్లు. ఆరేళ్ల క్రితం వస్త్రోత్పత్తులకు మించి అద్దకం పరిశ్రమలో మంచి వేతనం వస్తుందని పని మార్చుకున్నా. దీనిలో వేడి, ఘాటు రసాయనాల మధ్య పనిచేసేవాడిని. రాత్రి నిద్రపట్టకపోవడంతో మద్యానికి బానిసయ్యా. చివరికి పనికి వెళ్లలేని పరిస్థితి వచ్చింది. ఆసుపత్రిలో కౌన్సెలింగ్ తీసుకున్నాను. ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడింది. మరమగ్గాల కార్మికుడిగా పనిచేస్తున్నా. మరో కార్మికుడి మనోవేదన జిల్లా మరమగ్గాల వస్త్రోత్పత్తులు, వాటి అనుబంధ రంగాల కార్మికులు కొందరు మద్యం, ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. కారణం నిత్యం మరమగ్గాల చప్పుళ్ల మధ్య నిలబడి పనిచేయడం, రాత్రి పని, నిద్రలేమి. మత్తు క్రమేణా అనారోగ్య సమస్యలకు, కుటుంబ కలహాలకు దారితీస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికుల మానసిక స్థితి దెబ్బతింటోంది. సత్ఫలితాలు ..రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు భిన్నంగా సిరిసిల్ల నేత కార్మికుల పరిస్థితి ఉంటుంది. దీన్ని అధిగమించేందుకు 2008లో ప్రస్తుత జిల్లా జనరల్ ఆసుపత్రిలో మైండ్ కేర్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడికి నిత్యం 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల వయసున్న వారు వస్తున్నారు. వైద్య చికిత్సలతోపాటు సైకాలజిస్టు కౌన్సెలింగ్ తర్వాత 80 శాతం మంది కోలుకుని సాధారణ జీవనం గడుపుతున్నారు. దీంతోపాటు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేకంగా డి-అడిక్షన్ కేంద్రం ఏర్పాటుచేసి పడకలతో చికిత్సలు అందిస్తే మరింత నాణ్యమైన సేవలు అందుతాయి.

ఈ కేంద్రానికి వస్తున్నవారిలో..ఆందోళన కుంగుబాటు, ఆత్మహత్య భావన పెరగడంనిద్రలేమి, లైంగిక సామర్థ్యం, జ్ఞాపకశక్తి తగ్గడం మత్తు పదార్థాల వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళనలతో నలిగిపోతున్నవారు ఉన్నారు. సంకోచం వద్దు ప్రభుత్వం మే, జూన్ నెలల్లో కల్తీ కల్లును అరికట్టడంలో భాగంగా అల్ప్రాజోలం, క్లోరల్‌హైడ్రేట్ వాడకాలపై నిఘా పెట్టింది. దాంతో సిరిసిల్లలో వాటి వ్యసనపరుల్లో మార్పు వచ్చింది. దీనికితోడు ప్రస్తుతం పరిశ్రమలో నిరంతరం పని లభిస్తోంది. మైండ్ కేంద్రానికి వచ్చినవారికి మందులు వాడుతూనే ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఉంటుంది. వ్యసనాలను వదిలించడానికి చాలా విధానాలున్నాయి. ఏ మాత్రం సంకోచం లేకుండా ఇక్కడికి రావచ్చు. మారిన వారంతా తిరిగి వారి వృత్తులు చేసుకుంటున్నారు. విడిపోయిన కుటుంబాలు కలిశాయి.

# నగల అపహరణతో ప్రజల బెంబేలు

గంగాధర **అక్టోబర్ 19 (మనసులో మాట):** పరిధి గర్శకుర్తికి చెందిన వృద్ధ దంపతులు లక్ష్మి, శంకరయ్యల వద్దనున్న బంగారు నగలను దోచుకునేందుకు దుండగుడు మత్తు మాత్రలిచ్చి ఇద్దరి ప్రాణాలు తీశాడు. బంగారాన్ని స్థానికంగా ఉన్న స్వర్ణకారుడికి విక్రయించాడు. నాలుగు రోజుల తర్వాత పోలీసులు నిందితుడిని పట్టుకుని కటకటాలకు పంపించారు. గంగాధరకు చెందిన గంగవ్వ అనే వృద్ధురాలిని రెండు నెలల క్రితం నాగిరెడ్డిపూర్ వాసి తాను తీసుకున్న అప్పు చెల్లిస్తానని నమ్మించాడు. ముగ్గురితో కలిసి కారులో ఆమెను తీసుకెళ్లారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు వద్ద మల్లవ్వ ఒంటిపై బంగారు ఆభరణాలు అపహరించి హత్య చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను జైలుకు పంపించారు. ఈ రెండు ఘటనల్లో పోలీసులు చరవాణుల సిగ్నల్స్, సాంకేతికత ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. పరిచయం పెంచుకొని.. పెరిగిన బంగారం ధరలతో ఇప్పటికే సామాన్య ప్రజలు బెంబేలెత్తుతుంటే పుండు మీద కారం చల్లినట్లుగా దొంగల హల్‌చల్‌తో కంటినిండా కునుకు కరవైంది. సొత్తు దోచుకోవడమే కాదు ప్రాణాలు తీయడంపై ఆందోళన చెందుతున్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటూనే.. మరో అడుగు ముందుకేసి దారి కాచే మహిళలు, వృద్ధులపై నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. పరిచయం చేసుకొని మరీ దోపిడీ చేస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న ఘటనలకు సంబంధించి.. అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైతే తప్ప నిందితుల జాడ కనిపెట్టడంలో పోలీసులకు సవాల్‌గా మారింది. ఇటీవలి ఘటనలు గంగాధర మండలం మధురానగర్‌లో ఓ వృద్ధురాలికి పింఛను ఇప్పిస్తానని చెప్పి ఓ నిందితుడు ఆమె మెడలోని బంగారు గొలుసు చోరీ చేశాడు. ఓ ఆటో చోదకుడు ప్రయాణికురాలి బంగారం తీసుకొని ప్రధాన రహదారిపై వదిలిపెట్టి వెళ్లాడు. వెంకటాయపల్లిలో ఓ ఇంట్లో భారీగా దొంగతనం జరగగా.. పోలీసులు నిందితులను పట్టుకొని సొత్తు స్వాధీనం చేసుకున్నారు. మధురానగర్‌లోనే ఓ ఇంట్లో బంగారం ఎత్తుకెళ్లారు. చొప్పదండిలో ఓ ఇంట్లో అయిదు తులాల బంగారం, రూ.2 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేటలోని ఓ ఇంట్లో చోరీకి పాల్పడగా.. రాగంపేటలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి

మధిర **అక్టోబర్ 19 (మనసులో మాట)::** బోనకల్లు మండలం లక్ష్మీపురంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం పరిశీలించారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు సూచించారు. అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని, అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. విద్యను భవిష్యత్తు తరాలకు అందించే అతిపెద్ద ఆస్తి అని పేర్కొన్నారు.



# భారత్‌కు వరుసగా మూడో ఓటమి

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్‌కు వరుసగా మూడో ఓటమి ఎదురైంది. ఆదివారం ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా పోరాడి ఓడింది. హర్మన్‌ప్రీత్ సేనపై ఇంగ్లాండ్ నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. హీథర్ నైట్ (109బీ 91 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) శతకం బాదడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. ఈ లక్ష్యఛేదనలో భారత్ 6 వికెట్లు కోల్పోయి 284 రన్స్ చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన (88బీ 94 బంతుల్లో 8 ఫోర్లు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (70బీ 70 బంతుల్లో 10 ఫోర్లు), దీప్తి శర్మ (50బీ 57 బంతుల్లో 5 ఫోర్లు) రాణించినా భారత్‌కు ఓటమి తప్పలేదు. హర్లీన్ డియోల్ (24) పరుగులు చేసింది. అమన్‌జ్యోత్ (18లిబీ 15 బంతుల్లో 2 ఫోర్లు), స్నేహ్ రాణా (10లిబీ 9 బంతుల్లో 1 ఫోర్) చివర్లో దూకుడుగా ఆడలేకపోయారు. 47 ఓవర్‌లో దీప్తి శర్మ ఔట్ కాగా.. చివరి మూడు ఓవర్లలో భారత్ విజయానికి 27 పరుగులు అవసరమయ్యాయి. 48 ఓవర్‌లో నాలుగే రన్స్ రావడంతో ఉత్కంఠ పెరిగిపోయింది. 49 ఓవర్‌లో 9 పరుగులు రాగా..

చివరి ఓవర్‌లో గెలుపు సమీకరణం 14గా మారింది. మొదటి ఐదు బంతుల్లో ఐదే పరుగులు చేయడంతో భారత్ ఓటమి ఖరారైపోయింది. ఇంగ్లాండ్ బౌలర్లలో నాట్ సీవర్ బ్రంట్ 2, లారెన్ బెల్, లిన్సే స్మిత్, షార్లెట్ డీన్, సోఫీ ఎకిల్‌స్టోన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.
ఇంగ్లాండ్ బ్యాటర్లలో హీథర్ నైట్ శతకం చేయగా ఓపెనర్ అమీ జోన్స్ (56బీ 68 బంతుల్లో 8 ఫోర్లు), నాట్ సీవర్ బ్రంట్ (38) రాణించారు. టామీ బ్యూమాంట్ (22), షార్లెట్ డీన్ (19లి), సోఫియా డంక్లీ (15) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ నాలుగు, శ్రీ చరణి 2 వికెట్లు దక్కించుకున్నారు. మిగిలింది ఒక్క బెర్తే ఈ మ్యాచ్‌లో విజయంతో ఇంగ్లాండ్ సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా కూడా ఇప్పటికే సెమీ ఫైనల్స్‌కు చేరాయి. మిగిలిన ఒక్క బెర్తు కోసం భారత్, న్యూజిలాండ్ మధ్య పోటీ ఉంటుంది. ఈ రెండు జట్లు చెరో ఐదు మ్యాచ్‌లు ఆడి నాలుగేసి పాయింట్లతో ఉన్నాయి. భారత్.. న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో గెలిస్తే ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా టీమ్‌ఇండియా సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంటుంది.

# రో-కో మరీ ఇలా ఆడారేంటి



అందరి దృష్టి వారిపైనే.. మరోవైపు తమ భవిష్యత్‌ను నిర్ణయించే సిరీస్ ఇది. అలాంటి సమయంలో ఎలా ఆడాలి. గొప్ప ప్రదర్శన చేసి తమపై వచ్చే విమర్శలను పటాపంచలు చేయాలి. అయితే, ఆ స్టార్ ఆటగాళ్లు పునరాగమనంలో తేలిపోయారు. పేలవ ప్రదర్శనతో అభిమానులను తీవ్రంగా నిరాశ పరిచారు. వారే రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ తో సుదీర్ఘ కాలం అనంతరం మైదానంలోకి దిగిన ఈ స్టార్ క్రికెటర్లు పెర్త్ మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. అదిరే ఆరంభాన్ని ఇస్తాడనుకుంటే..టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియాకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ (8) పేలవ ప్రదర్శనతో వెనుదిరిగాడు. తన శైలికి భిన్నంగా షాట్లు ఆడటంలో ఇబ్బందులు పడ్డాడు. స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో ఒకటే పరుగు తీసిన రోహిత్.. ఆ తర్వాత మూడో ఓవర్‌లో ఒక ఫోర్ మాత్రమే బాదాడు. అనంతరం హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో బంతి ఎడ్జ్ తీసుకుని రెన్‌షా చేతుల్లోకి వెళ్లింది. దీంతో 14 బంతులు ఆడిన రోహిత్ వెనుదిరిగాడు. కెప్టెన్సీ భారం లేని ప్రస్తుత సమయంలో దూకుడుగా ఆడి టీమ్‌ఇండియాకు అదిరే ఆరంభాన్ని ఇస్తాడని అందరూ ఆశించారు. అయితే రోహిత్ ఇలా తీవ్రంగా నిరాశపరచడం అతడి వన్డే భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపేదే. ఇక మరో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆట మరి దారుణంగా ఉంది.

చాలా కాలం అనంతరం మైదానంలో అడుగుపెట్టిన విరాట్.. 8 బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు. మరోసారి తన బలహీనతను చాటుకొని మిచెల్ స్టార్క్ బౌలింగ్ ఆఫ్‌సైడ్ బంతిని కదలించి ఔట్ కావడం గమనార్హం. వన్డే జట్టుకు నూతన సారథిగా వచ్చిన శుభ్‌మన్ గిల్ (10) ఇబ్బంది పడ్డాడు. ఒత్తిడికి గురై అనవసరంగా లెఫ్ట్ సైడ్ వెళ్లిన బంతిని ఆడేసి వికెట్ సమర్పించాడు. వన్డేల్లో తొలిసారి ఈ టాప్ -3 బ్యాటర్లు తక్కువ పరుగులు చేయడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో 18 పరుగులే చేయగా.. అంతకుముందు 2023లో పాక్‌పై 25 పరుగులు (రోహిత్ 11, గిల్ 10, కోహ్లీ 4) చేశారు. వారికి కీలకం.. టీమ్‌ఇండియా కంటే ఈ వన్డే సిరీస్ రోహిత్-కోహ్లీలకు ఎంతో కీలకమేనన్న విషయం అందరికీ తెలిసిందే. ఎందుకంటే టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికిన వీరు కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడాలన్న వీరి ఆశలు సజీవంగా నిలవాలంటే నిలకడగా రాణించాలి. సుదీర్ఘ కాలం అనంతరం అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న వీరు.. తమ పునరాగమనాన్ని గొప్పగా చాటుకోవాల్సి ఉంది. అయితే.. ఇలా ఆరంభంలోనే పేలవ ప్రదర్శన చేయడంతో.. వీరి వన్డే భవిష్యత్‌పై ఈ అంశం ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కుర్రాళ్ల నుంచి పోటీ ఎక్కువ ఉన్న ఈ సమయంలో ప్రతి మ్యాచ్‌ను అందిపుచ్చుకోవాల్సిందే.

# జ్యోతి పతక ఖ్యాతి

ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్ ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్ టోర్నీలో ఇప్పటిదాకా భారత్.. మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో పతకం నెగ్గలేదు. కఠినమైన పోటీ ఉండే ఈ టోర్నీలో చాలామంది ఆర్చర్లు పోటీపడినా రిక్తహస్తమే మిగిలింది. కానీ శనివారం కథ మారింది. సుదీర్ఘ విరామం తర్వాత మన జెండా పోడియంపై ఎగిరింది. కారణం వెన్నం జ్యోతి సురేఖ..! ఒత్తిడి నెలకొన్నా.. వాతావరణ పరిస్థితులు కష్టంగా ఉన్నా.. దీక్షతో నిలిచిన ఈ తెలుగమ్మాయి భారత్‌కు ఈ విభాగంలో తొలి పతకాన్ని సాధించి పెట్టింది. కాంస్యంతో మెరిసింది.నాన్‌జింగ్ (చైనా) పపంచ వేదికపై అదిరే ప్రదర్శనలు చేస్తున్న జ్యోతి సురేఖ మరోసారి మెరిసింది. ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్ టోర్నీలో ఈ విజయవాడ అమ్మాయి కాంస్యంతో సత్తా చాటింది. శనివారం కాంపౌండ్ మహిళల సింగిల్స్ కాంస్య పోరులో సురేఖ 150-145తో ఎలా గిబ్సన్ (బ్రిటన్)ను ఓడించింది. ఈ పోరులో ఆమె వరుసగా 15 సార్లు ఫర్‌ఫెక్ట్ టెన్ స్కోరు చేయడం విశేషం. స్కోరు 120-126గా ఉన్న దశలో జ్యోతి వరుసగా మూడు ఫర్‌ఫెక్ట్ టెన్‌లతో పతకాన్ని ఎగరేసుకుపోయింది. అంతకుముందు సెమీఫైనల్లో ఆండ్రియా బెసెరా (మెక్సికో) చేతిలో జ్యోతి 143-145తో ఓడింది. ఈ మ్యాచ్‌లో జ్యోతి గట్టిగానే పోరాడినా.. ఆఖర్లో ఆండ్రియా పైచేయి సాధించింది. సెమీస్‌లో ఓడినా.. కాంస్య పోరాటంలో జ్యోతి పట్టుదల ప్రదర్శించింది. 2022, 2023 ప్రపంచకప్ ఫైనల్ టోర్నీల్లో పతక రౌండ్ చేరకుండానే జ్యోతి వెనుదిరిగింది. ప్రస్తుత టోర్నీలో మరో భారత ఆర్చర్ మధుర తొలి రౌండ్లోనే ఓడింది. ఆమె 142-145తో మరియానా బెర్నల్ (మెక్సికో)కు తలొంచింది. పురుషుల సింగిల్స్‌లో పతకం ఆశలు పెట్టుకున్న రిషబ్ యాదవ్ నిరాశ పరిచాడు. అతడు త్రుటిలో కాంస్యాన్ని చేజార్చుకున్నాడు. కాంస్య పోరులో రిషబ్ 147-147తో మైక్ స్కాల్‌సెర్ (నెదర్లాండ్స్) సమానంగా నిలిచాడు. షూటాఫ్‌లోనూ రిషబ్, స్కాల్‌సెర్ చెరో పది పాయింట్లు సాధించారు. కానీ అంతర వృత్తానికి బాగా దగ్గరగా బాణం వేసిన స్కాల్‌సెర్ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇప్పటివరకు భారత్ తరఫున కాంపౌండ్ పురుషుల సింగిల్స్‌లో అభిషేక్ వర్మ మాత్రమే పతకాలు నెగ్గాడు. అతడు 2015లో రజతం, 2018లో కాంస్యం సాధించాడు. ప్రపంచకప్ ఫైనల్ టోర్నీకి రికర్వ్‌లో ఒక్క భారత ఆర్చర్ కూడా అర్హత సాధించలేదు.

# సురక్షితంగా ఉంటే సరిపోతుందా




పెట్టిన పెట్టుబడి సురక్షితంగా ఉండాలి.. మంచి రాబడి రావాలి.. చాలామంది కోరిక ఇదే. కానీ, ఈ రెండూ ఒకే చోట సాధ్యం కాదన్న సంగతి తెలిసిందే. చాలామంది తాము డబ్బును జాగ్రత్తగా దాచుకున్నాం అని చెబుతుంటారు. కానీ, ఇలా చేసినంత మాత్రాన ఆ నిధి మనకు ఆర్థిక భద్రత ఇవ్వదు. సురక్షిత పథకాలు పెట్టుబడికి భద్రత, రాబడికి హామీ ఇస్తాయి. మొత్తం డబ్బంతా వీటిలోనే జమ చేస్తే, భవిష్యత్తులో మన కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. ఉదాహరణకు బ్యాంకు పొదుపు ఖాతాలో 2-3 శాతం వరకూ వడ్డీ వస్తుంది. కానీ, ద్రవ్యోల్బణం సగటున 5-6 శాతం వరకూ ఉంటోంది. ద్రవ్యోల్బణాన్ని మించి కనీసం 2 శాతం అదనపు రాబడి వచ్చేలా మన పెట్టుబడులు ఉన్నప్పుడే ఇబ్బంది ఉండదు. ఉదాహరణకు ఈ రోజు రూ.1లక్షతో కొనుగోలు చేసే వస్తువును, అయిదేళ్ల తర్వాత ఇదే మొత్తంతో కొనలేం. డబ్బు నిజమైన విలువ (కొనుగోలు శక్తి) క్షీణిస్తుంది. ఉదాహరణకు రూ.10లక్షలను పొదుపు ఖాతాలోనే ఉంచితే.. అయిదేళ్ల తర్వాత 2.5 శాతం వడ్డీ రేటుతో రూ.11.3లక్షలుగా మారుతాయి. కానీ, ద్రవ్యోల్బణం 6 శాతంతో లెక్కేస్తే ఆ రూ.11.3 లక్షలకు కేవలం రూ.8.4 లక్షల కొనుగోలు శక్తి మాత్రమే ఉంటుంది.పొదుపు ఖాతాల్లోని డబ్బును ఎప్పుడైనా ఉపసంహరించుకునే వీలుంటుంది. కానీ, వీటి అవసరాలు వేరు. మీ దగ్గరున్న డబ్బును మొత్తం ఇందులోనే ఉంచాలనీ లేదు. పొదుపు ఖాతాను కొన్ని ప్రత్యేక అవసరాల కోసం వాడుకోవచ్చు.
అత్యవసర నిధిని పొదుపు ఖాతాలో జమ చేయొచ్చు. మొత్తం డబ్బులో 30-35 శాతమే ఇందులో ఉంచాలి. మిగతా మొత్తాన్ని లిక్విడ్ ఫండ్స్‌లో మదుపు చేయాలి. షార్ట్ టర్మ్ డెట్ ఫండ్లలో సగటున 5-6 శాతం వరకూ రాబడి వచ్చే అవకాశం ఉంది. కొంత మొత్తాన్ని ఇండెక్స్ ఫండ్లలోనూ జమ చేయొచ్చు. ఇవి దీర్ఘకాలంలో 8-10 శాతం వరకూ రాబడిని అందించగలవు. నష్టభయం ఉన్నా..ద్రవ్యోల్బణాన్ని అధిగమించేలా పెట్టుబడులు రాబడినివ్వాలంటే కొంత నష్టభయం ఉన్న పథకాల్లో మదుపు చేయక తప్పదు. దీర్ఘకాలిక లక్ష్యంతో మ్యూచువల్ ఫండ్లు, షేర్లు తదితరాల్లో మదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. సురక్షిత పథకాల్లోనూ కనీసం 6.5 శాతానికి మించి రాబడినిచ్చే పథకాల్లోనే పొదుపు చేయాలి. అప్పుడు ద్రవ్యోల్బణానికి సరిసమానంగానైనా రాబడిని ఆర్జించగలం.

# సిరుల పండగ షేర్లు



దీపావళి కొత్త ఆరంభానికి ముహూర్తం. సంతోషం, సంపదకు ప్రతీక. ఈ వెలుగుల పండగ వేళ పెట్టుబడులు పెట్టడం శుభప్రదంగా భావిస్తారు. రేపటి నుంచే సంవత్ 2082(2025-26) ప్రారంభం అవుతుంది. స్టాక్ మార్కెట్‌లో మదుపు చేయాలని భావించే వారు ఏయే షేర్లను ఎంపిక చేసుకోవాలని ఆలోచిస్తుంటారు. మంచి కంపెనీలను ఎంచుకొని, దీర్ఘకాలిక వ్యూహంతో మదుపు చేస్తే లాభాలు గడించవచ్చు. హైదరాబాద్‌భారతీయ స్టాక్ మార్కెట్ ఈ సంవత్ 2082లో మంచి పురోగతి చూపించే అవకాశాలున్నాయని పలు బ్రోకరేజీ సంస్థలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ సంస్కరణలు, ఆర్థిక వ్యవస్థ పనితీరు బాగుండటం, వినియోగదారుల నుంచి పెరుగుతున్న గిరాకీ వంటి కారణాలతో మార్కెట్ ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ బ్రోకరేజీ సంస్థలు కొన్ని కంపెనీల షేర్లను సిఫారసు చేస్తున్నాయి. ఆయా సంస్థలు సూచించిన షేర్లు మీ కోసం.. (అక్టోబరు 17 నాటికి బీఎస్‌ఈలో వాటి ముగింపు ధరలు రూపాయల్లో)ఎస్‌బీఐ సెక్యూరిటీస్‌హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్(1002), టీవీఎస్ మోటార్ కంపెనీ(3652), అపోలో హాస్పిటల్స్(7909), ఇండియన్ బ్యాంక్(782), అశోక్ లేల్యాండ్(134), జుబిలెంట్ ఫుడ్ వర్క్స్(592), నేషనల్ అల్యూమినియం కంపెనీ(225), ఎన్‌ఎస్‌డీఎల్(1171), ఆజాద్ ఇంజినీరింగ్(1643), ఓస్వాల్ పంప్స్(733), సుబ్రోస్(1007), ఇండియన్ మెటల్స్ అండ్ ఫెర్రో అల్లాయిస్(1093), ఫియామ్ ఇండస్ట్రీస్(1935), స్వరాజ్ ఇంజిన్స్(3959), పాండీ ఆక్సైడ్ అండ్ కెమికల్స్(1372)
కోటక్ సెక్యూరిటీస్‌అదానీ పోర్ట్స్ అండ్ ఎస్‌ఈజెడ్(1479), క్యుమిన్స్(3976), ఎటర్నల్(342), ఐసీఐసీఐ బ్యాంక్(1436), మహీంద్రా అండ్ మహీంద్రా(3648), రిలయన్స్ ఇండస్ట్రీస్(1416)యాక్సిస్ డైరెక్ట్ చాలెట్ హోటల్స్(975), కోఫోర్జ్ డోమ్స్ ఇండస్ట్రీస్(1734), ఫెడరల్ బ్యాంక్(212), జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ(540), కేఈసీ ఇంటర్నేషనల్(845), కోటక్ మహీంద్రా బ్యాంక్(2205), మిండా కార్ప్(568), రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్(1349)
ఆనంద్ రాఠీబీఈఎంఎల్(4415), జీఆర్‌ఎస్‌ఈ(2595), హిందుస్థాన్ జింక్(500), ఐఎఫ్‌సీఐ(54), ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా(42), జూపిటర్ వ్యాగన్స్(319), టాటా టెక్నాలజీస్(685)హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(123), జేకే లక్ష్మీ(832), జ్యోతి ల్యాబ్స్(317), ఎల్ అండ్ టీ ఫైనాన్స్(3839), నేషనల్ అల్యూమినియం కంపెనీ(225), నవీన్ ఫ్లురైన్(5106), ఎన్‌సీసీ (206), పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్(838), రిలయన్స్ ఇండస్ట్రీస్ (1416), ఎస్‌బీఐ(889)జియోజిత్ ఫైనాన్షియల్ యాక్సిస్ బ్యాంక్(1200), బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్(981), క్యాన్ ఫిన్ హోమ్స్(801), హీరో మోటోకార్ప్(5593), హిందుస్థాన్ యునిలీవర్(2604), హెచ్‌జీ ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్(920), ఇన్ఫోసిస్(1441), మారుతీ సుజుకీ(16399), ఎస్‌బీఐ(889), సుజ్లాన్ ఎనర్జీ(52), టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్(1166), అల్ట్రాటెక్ సిమెంట్(12362)
ఐసీఐసీఐ డైరెక్ట్‌ఏఐఏ ఇంజినీరింగ్(3301), అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలరీస్(551), క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్(1286), డేటా పాటర్న్స్(2806), గ్రీన్ లామ్ ఇండస్ట్రీస్(257), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్(1002), ఎల్‌అండ్‌టీ(3839), కేయాన్స్ టెక్(7014)జేఎం ఫైనాన్షియల్ అశోక బిల్డ్‌కాన్(190), బజాజ్ ఫైనాన్స్(1070), గ్రావిటా ఇండియా(1570), ఐసీఐసీఐ లాంబార్డ్(2001), జిందాల్ స్టీల్(1007), నేషనల్ అల్యూమినియం(225), ఒలెక్ట్రా గ్రీన్‌టెక్(1426), పవర్ గ్రిడ్(289), రిలయన్స్ ఇండస్ట్రీస్(1416)మోతీలాల్ ఓస్వాల్‌బీఈఎల్(412), డెలివరీ(465), ఎల్‌అండ్‌టీ ఫుడ్స్(419), మ్యాక్స్ ఫైనాన్షియల్స్(1547), ఎంఅండ్‌ఎం(3648), రాడికో ఖైతాన్(3109), ఎస్‌బీఐ(889), స్విగ్గీ(432), వీఐపీ ఇండస్ట్రీస్(427)నిర్మల్ బాంగ్ వీవీఆర్చియాన్ కెమికల్(658), ఫినోటెక్స్ కెమికల్(244), ఫైవ్ స్టార్ ఫైనాన్స్(527), గార్వేర్ హై-టెక్(3223), ఎల్‌అండ్‌టీ టెక్నాలజీ(4150), ఆర్‌ఈసీ(374), సాయి సిల్క్(174), ట్రాన్స్‌ఫార్మర్స్ అండ్ రెక్టిఫయర్స్(483)ఫిలిప్ క్యాపిటల్ ఏబీబీ ఇండియా(5198), ఏంజెల్ వన్(2497), బీఈఎల్(412), క్యామ్స్(3793), హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్(745), హిందాల్కో(772), హెమిస్పియర్ ప్రాపర్టీస్(141), మ్యాన్‌కైండ్ ఫార్మా(2478), ఎంఫసిస్(2694)
ప్రభుదాస్ లీలాధర్ ఏబీబీ ఇండియా(5198), బీఈఎల్ (412), బీహెచ్‌ఈఎల్(232), కోల్ ఇండియా(388), ఎక్సైడ్ ఇండస్ట్రీస్(400) జీఎండీసీ(567), జీఆర్‌సీఈ(2597), హెచ్‌ఎస్‌సీఎల్(456), కేపీఐటీ టెక్నాలజీస్(1144), ఎన్‌టీపీసీ(341), టాటా మోటార్స్(396)ఏంజెల్ వన్ వీఏ టెక్ వాబాగ్(1416), ఐఈఎక్స్(134), సగిలిటీ(45), స్కిప్పర్(505), సీజీ పవర్(757), ట్రాన్స్‌రైల్ లైటింగ్(730), ఆప్టస్ వ్యాల్యూ హౌసింగ్(309), ఇండస్‌ఇండ్ బ్యాంక్(751), సెయిల్(1281)

## సాయిబాబాను దర్శించుకున్న క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని టీమ్‌ఇండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ కుటుంబసభ్యులతో కలిసి శిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు వారికి స్వాగతం పలిక బాబా దర్శనానికి ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆస్ట్రేలియాతో జరగనున్న టీ20 సిరీస్‌లో రాణిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జీఎస్‌టీ ధమాకా అమ్మకాల మోత





జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో పండగ సీజన్‌లో దేశవ్యాప్తంగా అమ్మకాల మోత మోగిందని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. దీపావళి వెలుగుల కంటే అమ్మకాల వృద్ధే దేదీప్యమానంగా వెలిగిపోయినట్లు పేర్కొంది. వాహన రంగం నుంచి ఇ-కామర్స్ వరకు ప్రతి రంగంలో ఈ వెలుగులు స్పష్టంగా కనిపించాయని వెల్లడించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేవలం జీఎస్‌టీ రేట్లు తగ్గించడమే కాకుండా వినియోగదారుల నైతిక స్థైర్యాన్ని పెంచారని, దీనివల్ల నవరాత్రుల్లో దేశంలో అతిపెద్ద వినియోగతరంగాలను సృష్టించిందని పేర్కొంది. పండగలు, వివాహాల సీజన్ టర్నోవర్ రూ.7 లక్షల కోట్లను మించిపోయింది. దేశీయంగా ఇటీవలి కాలంలో వినియోగదారులు పెద్దఎత్తున చేసిన ఖర్చు ఇదే. పాత జీఎస్‌టీ రేట్ల చివరి రోజైన సెప్టెంబర్ 21న రూ.1.18 లక్షల కోట్ల మేర ఉన్న డిజిటల్ చెల్లింపులు, 22వ తేదీకల్లా అవి పది రెట్లు పెరిగి రూ.11.31 లక్షల కోట్లకు ఎగబాకాయి. దిల్లీలో పండుగ విక్రయాలు రూ.75 వేల కోట్లమేర జరిగినట్లు అంచనా. రూ.2,500లోపు దుస్తులపై రేట్లు తగ్గించడం వల్ల అహమ్మదాబాద్ నూలు వస్త్ర డిమాండ్ సుమారు 10% పెరిగింది. పీమియం ఉత్పత్తుల హుషారువినియోగవస్తువుల అమ్మకాలు 40-45% పెరిగాయి. ఇందులో ప్రీమియం ఉత్పత్తులు ముందు వరుసలో ఉన్నాయి. హేయర్ సంస్థ 85% వృద్ధిని ప్రకటించింది. రూ.2.5 లక్షలకుపైబడిన ధరలున్న 85, 100 అంగుళాల టీవీలు దాదాపు అన్నీ అమ్ముడుపోయాయి. రిలయన్స్ రిటైల్ అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే 20-25% పెరిగాయి. ఇందులో భారీ తెరల టీవీలు, స్మార్ట్‌ఫోన్లు అధికంగా ఉన్నాయి. విజయ్‌సేల్స్, ఎల్‌జీ, గోద్రెజ్ అప్లయిన్సెస్ అన్నీ రెండంకెల వృద్ధిని ప్రకటించాయి. ఇ-కామర్స్ జోరు..అమెజాన్ ఇండియాను ఈ పండగల సీజన్‌లో 276 కోట్ల సార్లు వినియోగదారులు సందర్శించారు. ఇందులో 70% మంది ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలవారే. మెట్రోనగరాల్లో అమెజాన్‌కు అదే రోజు, మరుసటి రోజు డెలివరీలు 29% పెరిగాయి. ద్వితీయ, తృతీయ శ్రేణినగరాల్లో రెండు రోజుల్లో చేసే డెలివరీలు 37% ఎగబాకాయి. తద్వారా ఇ-కామర్స్ గ్రామీణ, పట్టణ శివారుప్రాంతాల్లోకి వెళ్లినట్లు స్పష్టమవుతోంది. మీషో ప్లాట్‌ఫామ్‌నూ 206 కోట్ల సార్లు వినియోగదారులు సందర్శించారు. దసరా వారంలోనే 117 మిలియన్ గంటలు షాపింగ్ చేశారు. ధన్‌తేరస్ వాహన విక్రయాలమారుతీ సుజుకీ ఇండియా ధన్‌తేరస్ సందర్భంగా 50,000 కార్లకు పైగా విక్రయిస్తామని అంచనా వేసింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా గత ఏడాది 14,000 కార్లను విక్రయించగా, ఈసారి 20 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తామని తెలిపింది. 'సుమారు 41,000 డెలివరీలు చేశాం. మరో 10,000 మంది ఆదివారం డెలివరీలు తీసుకుంటామని తెలిపార'ని మారుతీ సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) పార్థో బెనర్జీ వెల్లడించారు.

## రుణం తీసుకుంటున్నారా

పండగల వేళ గృహ, వాహన రుణం తీసుకోవాలని ఆలోచిస్తున్నారా? రుణానికి దరఖాస్తు చేయడం నుంచి, అది మీ చేతికి అందే వరకూ అనేక దశలు ఉంటాయిమీరు దరఖాస్తు చేయగానే బ్యాంకు, ఆర్థిక సంస్థ దాన్ని క్షుణ్నంగా పరిశీలిస్తుంది. ఒకప్పుడు ఇందుకోసం రోజుల తరబడి పట్టేది. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ పరిజ్ఞానంతో ఇప్పుడు ఇది కొన్ని క్షణాల వ్యవధిలోనే ముగుస్తోంది. ఆ తర్వాత మీకు రుణం ఎంత మేరకు ఇవ్వాలనే విషయంలో ఒక ప్రాథమిక అంచనా చెబుతుంది. అంతమాత్రాన రుణం వచ్చినట్లే అని అనుకోవద్దు. ఈ రెండింటి మధ్య తేడా ఉంటుంది. మీ దరఖాస్తును స్వీకరించి, ఎంత మేరకు రుణం ఇవ్వొచ్చనే విషయాన్ని మాత్రమే బ్యాంకు/ఆర్థిక సంస్థ నిర్ణయిస్తుంది. ఈ విషయాన్నే మీకు తెలియజేస్తుంది. ఆ తర్వాత మీరు ఇచ్చిన సమాచారం, సమర్పించిన పత్రాల ఆధారంగా రుణ మొత్తం మీ ఖాతాలో జమ అవుతుంది.
వ్యక్తిగత రుణాలు, ఆస్తి తాకట్టు వాటి విషయంలో మంజూరైన రుణం ఒకేసారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. దీన్ని పూర్తి చెల్లింపు అంటారు. గృహ, విద్యా రుణం తీసుకున్నప్పుడు ముందుగా ఎంత వరకూ ఇస్తారనేది తెలియజేస్తుంది. ఆ తర్వాత బిల్డర్, విద్యా సంస్థ నుంచి అందిన సమాచారం ఆధారంగా తీసుకొని, విడతల వారీగా రుణాన్ని అందిస్తుంది. ఇంటి నిర్మాణం కోసం అప్పు తీసుకున్నప్పుడూ.. నిర్మాణ దశలను బట్టి, రుణం విడుదల చేస్తుంది. అదే సిద్ధంగా ఉన్న ఇల్లు కొంటున్నప్పుడు.. విక్రయదారుడితో కుదుర్చుకున్న ఒప్పందం మొత్తాన్ని బట్టి, వారికే ఆ మొత్తం చెల్లిస్తుంది. రుణానికి దరఖాస్తు చేసినప్పుడు కొన్ని ప్రాథమిక అంశాలను పరిశీలించిన తర్వాత రుణం మొత్తం నిర్ణయిస్తాయి. ఈ మొత్తం కొన్నిసార్లు తగ్గేందుకు ఆస్కారం ఉంది. ఉదాహరణకు గృహరుణాన్ని పంపిణీ చేసేటప్పుడు ముందుగా మీరు తీసుకుంటున్న ఇంటికి సంబంధించిన అన్ని పత్రాలనూ నిశితంగా పరిశీలిస్తాయి. ఏ ప్రాంతంలో ఇల్లు తీసుకుంటున్నారు, ఇంటి వైశాల్యం, నిర్మాణ నాణ్యత, స్థలానికి న్యాయపరమైన చిక్కులేమైనా ఉన్నాయా, అనుమతులు.. ఇలాంటివన్నీ చూస్తుంది. అన్నీ సరిగ్గా ఉంటేనే రుణాన్ని మంజూరు చేస్తుందని గుర్తుంచుకోవాలి. ఆ తర్వాత ఇంటి విలువను గణిస్తుంది. ఈ విలువ మీకు ఇచ్చిన రుణ మంజూరు కన్నా తక్కువగా ఉంటే.. అప్పుడు మీ రుణ మొత్తాన్ని తగ్గిస్తుంది. ఇంటి విలువ- రుణ నిష్పత్తి ఆధారంగా ఎంత మొత్తం వస్తుందనేది నిర్ణయిస్తుంది. దీంతోపాటు, రుణాన్ని ఎంత వ్యవధిలో చెల్లిస్తారన్నదీ పరిశీలిస్తుంది. ఈ అంశాల ఆధారంగానే తుది రుణ మొత్తం విడుదల అవుతుంది.గృహ, వాహన రుణాలు తీసుకునేటప్పుడు రుణగ్రహీత తన చేతి నుంచి కొంత మొత్తాన్ని ముందస్తు చెల్లింపు చేయాల్సి ఉంటుంది. గృహవిలువలో 80-90 శాతం వరకూ సాధారణంగా రుణం అందుతుంది. మిగతాది రుణగ్రహీత భరించాలి. వాహన రుణాలకూ ఇలాంటి నిబంధనే ఉంటుంది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల
# శోభావళి.. దీపావళి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 19:** భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి.. దీపావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీ సమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెబుతోంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం.. సంతోషంగా జరిపిన పండుగ దీపా వళి నగరానికి చెందిన ప్రముఖ నఖ చిత్రకారుడు డాక్టర్ రవి పరస తన నఖ చిత్రం ద్వారా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## బాణాసంచా దుకాణదారులు
# నిబంధనలు పాటించాలి
### కోరంగి ఎస్ఐ సత్యన్నారాయణ



**తాళ్లరేవు(మనసులో మాట), అక్టోబరు 19:** దీపావళి పండుగ నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన బాణా సంచా దుకాణాలను కోరంగి పోలీసులు, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మండల ంలో 63 దుకాణాలకు లైసెన్సును మంజూరు చేసారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి విక్రయాలు చేపట్టారు. ఆయా దుకాణాలను కోరంగి ఎస్ఐ పి.సత్యన్నారాయణ, డీటీ సూరిబాబుల బృందం పరిశీలించి తగు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సుంకరపాలెం, నీలపల్లి, తాళ్లరేవు, జి. వేమవరం గ్రామాల్లో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దుకాణాల్లో నిర్దేశించిన పరిమాణంలో మాత్రమే సామాగ్రి ఉంచాలని. ఇనుప రేకులతో ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాలు జరక్కుండా నివారణకు ఇసుక, నీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఎవరూ పొగ త్రాగరాదని, 18 ఏళ్లు నిండినవారు మాత్రమే విక్రయాల్లో పాల్గొనాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దీపావళి సందర్భంగా నేడు పిఠాపురం
# పిజిఆర్ఎస్ రద్దు



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 19:** దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 20వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంను రద్దు చేసినట్లు పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లప్రోలు మండల పరిసర ప్రాంత అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె సూచించారు. దీపావళి సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ ప్రజలు భద్రతా పాటించి తగు జాగ్రత్తలు తీసుకొని,ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.అలాగే పిఠాపురం ప్రాంత ప్రజలకు ఆమె దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాత కోరింగలో హరీష్ మాధుర్ పర్యటన
## రోప్ వే బ్రిడ్జిని పరిశీలించిన అమలాపురం ఎంపీ గంటి



**తాళ్ళరేవు (మనసులో మాట), అక్టోబరు 19 :** మండల పరిధిలోని కోరంగి పంచాయతీ నుండి పాతకోరంగి గ్రామం వెళ్లేందుకు ఉన్న రోప్ వే బ్రిడ్జిని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పరిశీలించారు. ఆదివారం హరీష్ మాధుర్ పాత కోరంగిలో పర్యటించారు. దివంగత భారత లోక్ సభ స్పీకర్ జియంసి బాలయోగి నిర్మించిన "రోప్ వే బ్రిడ్జి " పాడైనందువలన గ్రామస్తులు విన్నపము మేరకు ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సూచననతో యంపి హరీష్ మాధుర్ బ్రిడ్జిని పరిసర ప్రాంతాలను పంచాయతీరాజ్ అధికారులుతో కలిసి పర్యటించారు. అధికారుల సూచన మేరకు మొదటి విడత కేటాయించిన ఇరువై లక్షలు సరిపోవని, మరియొక రూ.40 లక్షలు అవసరమని, అంతేకాకుండా పూర్తి స్థాయిలో బ్రిడ్జి నిర్మాణంకు రూ. 13 కోట్లువ్యయం అవుతుందని తెలిపారు. అదేవిదంగా రైతులు కోరిక మేరకు పాతకోరంగి నుండి పటవల వరకూ కాలువగట్టు అభివృద్ధి చేయవలసి ఉందని, అవసరమైన రెండు కల్వర్టు నిర్మాణం చేయవలసి ఉందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని హరీష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకట రమణ (బాబి), రాష్ట్ర శెట్టిబలిజ కోర్పరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, పొన్నమండ రామలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు కొప్పిశెట్టి బాబి, వెంటపల్లి ఉమా, కొప్పిశెట్టి చంటి, జవ్వాది తాతాజీ, చంద్రాల ఆదినారాయణ, కృష్ణ, సోమ రాజు, వాడ్రేవు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక




**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 19** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఏలేటి పెద్ద వీరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో 1970-75 మధ్యలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కాట్రావులపల్లి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ గెట్ టుగెదర్ కార్యక్రమంలో వీరంతా పాల్గొన్నారు.వీరు సుమారు అర్ధ శతాబ్దం తర్వాత ఒకే వేదికపై సందడి చేశారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. వృద్ధాప్య దశకు చేరుకున్న వారంతా ఎక్కడెక్కడో స్థిర పడటంతో పాటు కొంతమంది పదవీ విరమణ పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం పిలుపు ఉత్సాహం నింపింది. హైదరాబాద్,బెంగుళూరు, విజయవాడ, చెన్నై వంటి దూర ప్రాంతా సుమారు 75 మంది తమ చదువుతున్న పాఠశాలలో తోటి స్నేహితులతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా పలువురిని సాలువాలు, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఇప్పటికే తమతో చదువుకున్న కొంతమంది మృతి చెందడంతో వారి మృతికి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన కాట్రావులపల్లి నీటి సంఘం అధ్యక్షులు కంటే రామారావు (బుల్లబు), గ్రామ సర్పంచ్ పిట్ట సుగుణ రావు, షేక్ జిన్నా, కొంగర వెంకటనా రాయణ, ఏలేటి పద్మ ప్రసాద్, జల్లంగి వీరభద్ర రావు, కృష్ణ ప్రసాద్, వెంకట్రావు, దేవ గుప్తాపు, వెంకట్రావు, కాట్రావులపల్లి ప్రధానోపాధ్యాయులు తాతపూడి వెంకటరమణతో పాటు పూర్వ విద్యార్థులు 75 మంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలూ పాటించాలి..
## దీపావళి బాణసంచా విక్రయదారులకు జిల్లా అగ్నిమాపక అధికారి ఎం మార్టిన్ లూథర్ కింగ్ సూచనలు





**కొవ్వూరు (మనసులో మాట), అక్టోబరు 19:** దీపావళి పండుగను పురస్కరించుకుని కొవ్వూరు పట్టణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పటాకుల లైసెన్స్ షాపులను, అక్కడ భద్రతా ఏర్పాట్లను ఆదివారం జిల్లా అగ్నిమాపక అధికారి ఎం మార్టిన్ లూథర్ కింగ్ పరిశీలించారు. షాపుల నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పటాకుల షాపుల్లో ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ పరికరాలను పరిశీలించి, వాటి పని తీరును పరీక్షించారు. అలాగే అగ్నిమాపక సిబ్బందితో కలిసి భద్రతా ప్రమాణాలు, అగ్ని నిరోధక చర్యలు, షాపుల మధ్య దూరం వంటి అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అగ్ని ప్రమాదాలను నివారించడానికి షాపుల్లో తగినంత మట్టి, నీటి బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, విక్రేతలు సురక్షిత దూరం పాటిస్తూ, అగ్నిమాపక శాఖ సూచనలు కచ్చితంగా పాటించాలన్నారు. దీపావళి సందర్భంగా ప్రజల భద్రతను కాపాడటానికి అగ్నిమాపక శాఖ పూర్తి సన్నద్ధతతో ఉందని జిల్లా అగ్నిమాపక అధికారి తెలిపారు.

## ప్రాణాలతో చెలగాటమాడుతున్న
# దీపావళి సామాన్ల అమ్మకాలు





**గండేపల్లి (మనసులో మాట), అక్టోబర్ 19.** నిబంధనలు పాటించని షాపుల యాజమానులు అలంకారప్రాయంగా కాళీ వాటర్ కాళీ వాటర్ పీపాలు, ఫైర్ సేఫ్టీ పట్టించుకోని అధికార యంత్రాంగం అగ్ని మా పక సిబ్బంది ఉన్నా ఉన్న ప్రయోజనం సున్నా. గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ శివారుణ వెలసిన దీపావళి సామాన్ల దుకాణాలు . దీపావళి సామాన్ల అమ్మే యజమానులు పరిస్థితి ప్రమాద భరితంగా ఉంది. పోతే ఎదుటివాటి ప్రాణమే కదా అన్నట్లు సేఫ్టీలు లేకుండా దీపావళి సామాగ్రి అమ్మకాలు సాగించడం గమనార్హం. నీలాద్రి రావు పేట పరిధిలోని 16 నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఒక ప్రదేశంలో ఒకపక్క ప్రైవేట్ ఆస్పత్రి, మరో పక్క ప్రభుత్వ ఆసుపత్రి మధ్య నడుపుతున్న ఘటన. అధికారులకు చేతులు తడిపి వ్యాపారులు, ప్రజల ప్రాణాలతో ఫైర్ సేఫ్టీలు నిర్వహించకుండా అమ్మకారి కొనసాగిస్తున్నారు. పేరుకు మాత్రం అగ్నిమాపక ఔట్ పోస్ట్ ఆ ప్రదేశంలో పెట్టినప్పటికీ ఏ విధమైన ఉపయోగం లేదని కొంతమంది కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు. నీరు లేకుండా కాళీ పీపాలు దర్శనం ఇవ్వడం ,షాపులు వద్ద ఇసుక, వంటి ఫైర్ సేఫ్టీ లేకపోవడం కొనుగోలుదారులను కలవర పరుస్తోంది . గత కొన్ని రోజుల క్రితం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దీపావళి సామాగ్రి తయారుచేసే గోడౌన్ లో అగ్రి ప్రమాదం జరిగి కొన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటనలు జరిగినప్పటికీ తూతూ మంత్రంగా పోలీస్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది నామమాత్రపు దాడుల నిర్వహించారు తప్ప పూర్తిస్థాయిలో నివారణ చర్యలు చేపట్టలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అటువంటి ప్రమాదాలు జరిగితే గాని అధికారులు అప్రమత్తం అవుతారని పలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎటువంటి జాగ్రత్తలు లేకుండా దీపావళి సామాగ్రి అమ్మకంపై కొనుగోలుదారులు భయాందోళన చెందుతున్నారు. ఒకప్పుడు జగ్గంపేటలోని షాపులు వద్ద భారీ ప్రమాదం జరిగి కొన్ని ప్రాణాలు అగ్నికి ఆహుతి అయిన ఘటనలో రాష్ట్రమంతా ఉలిక్కిపడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి షాపు యజమానులు ఫైర్ సేఫ్టీ వంటి జాగ్రత్తలు తీసుకునే విధంగా అధికారులు చూడాలని కొనుగోలుదారులు కోరుతున్నారు.

## బాణాసంచా ప్రమాదాలు జరగకుండా
# పటిష్ఠ చర్యలు



**ఏలూరు, అక్టోబర్, 19(మనసులో మాట)** ప్రజలందరూ ప్రమాదరహిత దీపావళిని సంతోషంగా జరుపుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ నుండి ఆదివారం జిల్లాలో బాణాసంచా ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దీపావళి సమయంలో జిల్లాలో ఎక్కడా బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ బాణాసంచా దుకాణాల వద్ద సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో లైసెన్స్ కలిగిన బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాల షాపుల వద్ద విద్యుత్, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల సమయంలో మంటలను ఆర్పేందుకు ఉపయోగించే పరికరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు తనిఖీ చేయాలనీ, భద్రత ఏర్పాట్లపై షాపులు యజమానులకు అవగాహన కలిగించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణకు జిల్లా కలెక్టరేట్ లో 18002331077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా అన్ని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.బాణాసంచా దుకాణాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించకుండా విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ కనెక్షన్లను పరిశీలించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా జిల్లా స్థాయిలో 1912 టోల్ ఫ్రీ నెంబర్ తో, 9440902926, 9440904037, 9491030712 నంబర్లతో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో కంట్రోల్ రూమ్ సిబ్బందికి సమాచారం అందిస్తే వెంటనే సహాయక చర్యలు తీసుకుంటారన్నారు. బాణాసంచా హోల్ సేల్ షాపుల వద్ద ప్రజలు పెద్దఎత్తున గుమికూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా వలన కలిగే ప్రమాదాలు, వాటి నివారణాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ బాణాసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా భద్రతా చర్యలు ఉండేలా అధికారులు తనిఖీలు చేయాలనీ, డ్రమ్ములతో నీరు, ఇసుక బకెట్లు ఉండేలా చూడాలన్నారు.బాణాసంచా అనధికార రవాణా కారణంగా ప్రమాదాలు సంభవిస్తుంటాయన్నారు. గత సంవత్సరం ఏలూరులో బాణాసంచాను స్కూటర్ పై తరలిస్తుండగా పేలి ఇద్దరు దుర్మరణం పాలయ్యారని, అటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార బాణాసంచా దుకాణాలు ఇళ్ల మధ్యలో ఉండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వాటిని పరిశీలించి నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజా రవాణా వాహనాలలో బాణాసంచా తరలించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, డిపిఓ కె. అనురాధ, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాణాసంచా అమ్మకాలలో
# నిబంధనలు పాటించాలి




**కాజులూరు (మనసులో మాట ) అక్టోబర్ 19...** బాణాసంచా విక్రయాలలో ప్రభుత్వం నిబంధనలు కచ్చితంగా పాటించాలని గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ కోరారు ఆదివారం మండలంలోని కాజులూరు గొల్లపాలెం శీల దుగ్గుదురు కుయ్యేరు జగన్నాథగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన 13 తాత్కాలిక బాణాసంచా విక్రయ శాలలను పరిశీలించి షాప్ యజమానులకు పలు సూచనలు చేయటం జరిగిందనీ తాత్కాలిక బాణాసంచా దుకాణాల్లో నిర్దేశించిన పరిమాణంలో మాత్రమే సామగ్రి ఉంచాలనీ ఇనుప రేకులతో ఏర్పాటుచేసిన మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలని విద్యుత్తు తీగలు జాగ్రత్తగా అమర్చి అగ్ని ప్రమాద నివారణకు ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఎవరూ పొగ తాగకుండా చూసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి 18 ఏళ్ల వయసు నిండని వారితో వ్యాపారం చేయించకూడదని హెచ్చరించారు. ఫోటో నెంబర్ కె జే యల్ 3 ఫోటో రైట్ అప్ బానిసంచ దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎస్సై మోహన్ కుమార్.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 19:** ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి, సాంప్రదాయ దేశీయ వైద్యుల నైపుణ్యత, నమోదు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కోరుకొండ రోడ్డు కల్పవృక్ష ఆయుర్వేద ఫార్మసీ లో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత భగవాన్ ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ నిర్వహించారు. రాష్ట్ర సంఘ గౌరవాధ్యక్షుడు ఆకాశం గౌరీష్ బాబు ధన్వంతరి జయంతి విశిష్టతను వివరించగా సభ్యులు అందరూ భక్తి శ్రద్ధలతో పూజాదికాలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ దేశీయ వైద్యుల నైపుణ్యత, చిరునామా నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ దేశీయ వైద్యులు రెడ్డి చంద్రశేఖర్, కలిశెట్టి సత్యనారాయణ, రామేన ఆదినారాయణ, ఆకాశం గౌరీష్ బాబు, యర్రా సూర్యనారాయణ, మార్ని జయశంకర్, పీ వసంత కుమార్, దారపు నాగిరెడ్డి, సిబ్బిన ప్రసన్న లక్ష్మి, బీ శేషు కుమారి, రెడ్డి ఉమాదేవి, షేక్ సుబానీ, డీ గౌరీశంకరావు, వెంకటేశ్వరరావు, టీ నాగిరెడ్డి, పాండు రంగారావు, గోవింద రాజులు అధిక సంఖ్యలో దేశీయ వైద్యులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## నిబంధనలు పాటించాలి ఎస్. ఐ హరీష్ కుమార్

**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 19..** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం లో సోమవారం దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దిష్ట ప్రదేశాల్లోనే బాణాసంచా విక్రయాలు సాగించాలని రూరల్ సి ఐ దొరరాజు, అంగర ఎస్ ఐ హరీష్ కుమార్ లు తెలిపారు. అనుమతుల్లేకుండా విక్రయాలు సాగిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణసంచా విక్రయాల వద్ద షాపుల వద్ద ఏ విధమైన ప్రమాదాలు జరుగకుండా రక్షణ ఏర్పాట్లు ముందుగా అనుమతి పొందిన విక్రయ దారులకు సూచించిన విధంగా సేఫ్టీ చర్యలు తీసుకోవాలని లేని యడల వారి వారి తాత్కాలిక పర్మిట్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే దీపావళి పండుగ ను ప్రజలు సురక్షితంగా,ఆనందంగానూ జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నారుల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్ ఐ హర్షకుమార్ సూచించారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (మనసులోమాట ) అక్టోబర్19..** దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో చీకట్లను చెరిపేసి సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కాలని, సాంస్కృతిక, కళా వైభవం విలసిల్లాలని, ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థించారు. పర్యావరణహితంగా దీపావళిని ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

## సాంస్కృతిక, కళారంగానికి
# కూటమి ప్రభుత్వం పెద్దపీట

- ▶ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- ▶ విజయనగరం జిల్లా రాజాంలో మంత్రి కందుల పర్యటన
- ▶ కళాకారులకు ప్రత్యేక పెన్షన్ అందించేందుకు చర్యలు
- ▶ కళారంగం అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని పిలుపు
- ▶ కళల జీవం పోసే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ▶ గత ప్రభుత్వ హయాంలో కళలకు ప్రాధాన్యతనివ్వలేదని మంత్రి కందుల వెల్లడి



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 19..** భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి మార్గదర్శకమైన కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సాంస్కృతిక, కళారంగానికి పెద్దపీట వేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం విజయనగరం జిల్లా రాజాంలోని వస్త్రపురి కాలనీలో జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రంను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కళల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటక సమాజాలను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.కళాకారులకు ఏ సౌకర్యం కల్పించాలన్నా సంబంధిత డేటా బ్యాంకు ఉపయోగపడుతుందన్నారు. కళారంగం పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తిగా కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తానని, ఈ సందర్భంగా రాజాం శాసనసభ్యులు కోండ్రు మురళి కళాకారుల అభ్యున్నతి కోసం అందించిన ప్రతిపాదనలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో కళారంగం అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని స్థానిక నాయకులకు, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణకు సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి సంబంధిత అంశాలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంగికం, అభినయం, వాచకంల సమ్మేళనమే కళ అని మంత్రి దుర్గేష్ అన్నారు. అందమైన రూపంతో పాటు మంచి కంఠస్వరం, హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేదే కళ అని అభివర్ణించారు. అంతరించిపోతున్న కళను, కళాకారులను గౌరవించడంతో పాటు మానవ జీవితాల్లో కళ ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. సుస్థిరమైన సమాజ నిర్మాణం కోసం సాహిత్యం, కళలు, సంస్కృతి, వారసత్వ సమ్మేళనాలు, కళాత్మకమైన ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలుపుతూ కళల విలువ నేటి యువత తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో కళలకు ప్రాధాన్యతనివ్వలేదని, కళారంగాన్ని పట్టించుకోలేదని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వంలో కళలకు, సాంస్కృతిక పునరుజ్జీవనానికి పెద్దపీట వేస్తున్నామని,కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామన్నారు. గత ప్రభుత్వం కళాకారులకు ప్రత్యేకంగా ఇచ్చే పెన్షన్ ను అందరితో పాటు ఇచ్చే పెన్షన్లలో కలిపారని ఓ కళాకారుడి ఆవేదనను మంత్రి దుర్గేష్ ప్రస్తావించారు. కళాకారులకు డబ్బు ముఖ్యం కాదని కానీ కళాకారులు అన్న పేరుతోనే పెన్షన్ ఇస్తేనే తమకు ఆత్మగౌరవంగా ఉంటుందని చెప్పిన మాటలను తాను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్ది అతి త్వరలోనే కళాకారుల పేరుతోనే గౌరవ వేతనంగా అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని కళాకారులకు, కళారంగానికి పూర్తిగా సహకారం అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. కళలకు పట్ల కూటమి ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందన్నారు. కళలకు జీవం పోసే దిశగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కళాకారులను అవార్డులతో సత్కరిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు.

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన ప్రతి సందర్భంలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను ఏపీకి కేటాయించాలని విజ్ఞప్తి చేయగా అందుకు సూత్రప్రాయంగా అంగీకరించారని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా వచ్చి తీరుతుందన్నారు. ఎంతో మంది లబ్ధ ప్రతిష్టులను తయారు చేసిన సంస్థగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ద్వారా సినిమా ఇండస్ట్రీలో పేరుగాంచిన నటుడు నజీరుద్దీన్ షా వచ్చారని గుర్తుచేశారు. కళలకు కాణాచి అయిన ఉత్తరాంధ్ర ప్రాంతం గురించి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కళల ద్వారా ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని తీసుకొచ్చిన ప్రాంతంగా అభివర్ణించారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో స్థానిక మాండలికంతో పాడే పాటలు ఎంతో మందిని ఆకట్టుకున్నాయన్నారు. ఈ సందర్భంగా జనపదమే జానపదమని నమ్మి ఏం పిల్లడో ఎల్దమొస్తవా అంటూ ఉత్తరాంధ్ర జానపదాలకు గజ్జెకట్టి జనాలను ఉర్రూతలూగించిన విప్లవకవి వంగపండు ప్రసాదరావు పాటలను ఉదహరించారు.

కళాకారులను పోషించాలి..వారికి బాసటగా నిలబడాలన్న ఆలోచనతో కళాకారులకు ఒక రోజు ముందుగానే దీపావళి తీసుకొచ్చిన రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళిని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు.కళారంగానికి ఇతోధికమైన సేవలు అందించడంతో పాటు కళాక్షేత్రానికి స్థలంతో పాటు కళాక్షేత్రం నిర్మించిన నాటక రంగ కళాకారుడు, పద్మనాటక పద్మశ్రీ యడ్ల గోపాలరావు కృషిని కొనియాడారు.చాలా మంది కళాకారులకు జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రం మంచి వేదిక అవుతుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళలను పోషించాలన్న ఉద్దేశంతో 7 రోజుల పాటు ఈ కళాక్షేత్రంలో వారోత్సవాలు నిర్వహించాలని సూచించారు. నిరంతరం కళా ప్రక్రియలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాటకాలను ప్రజలందరికీ తెలియజేయాలని ఈ క్రమంలో ఏపీ సాంస్కృతిక శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రం లో కేవలం నటనలు ప్రదర్శించడమే కాకుండా ఔత్సాహిక కళాకారులకు జానపద కళలు, కూచిపూడి నృత్యాల్లో తర్ఫీదు అందించేందుకు నటనా శిక్షణాలయం కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచానికి తెలుగు జాతి గొప్పతనాన్ని తెలిపేందుకు నూతనంగా వచ్చే కళాకారులను సమగ్రమైన కళాకారులుగా తీర్చిదిద్దాలన్న నిర్ణయం గర్వించదగినది అన్నారు. ఏపీలో కళలకు పుట్టినిల్లు ఉత్తరాంధ్రతో పాటు రాజమహేంద్రవరం అని అన్నారు. అంతకుముందు విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, స్థానిక జనసేన పార్టీ ఇంచార్జ్ పొగిరి సురేశ్, జిల్లా కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ బుర్రా నారాయణరావు, నాటక రంగ కళాకారుడు, పద్మనాటక పద్మశ్రీ యడ్ల గోపాలరావు, కూటమి నాయకులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కొవ్వొత్తులతో నివాళులర్పించిన దళిత బహుజన నాయకులు

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) అక్టోబర్ 19..** స్థానిక మసీదు సెంటర్ అంబెడ్కర్ విగ్రహం దగ్గర తాడేపల్లిగూడెంలో ఘనంగా నివాళులర్పించారు.రాజులకు రారాజు నరకాసుర వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దళిత బహుజన నాయకులు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఒక రాజుని చంపి పండుగ చేసుకొని దుర్మార్గం సంస్కృతి మనువాదం తీసుకొచ్చిందని అలాంటి దుర్మార్గ సంస్కృతిని మన దళిత బహుజనులకు తెలిసే విధంగా అందరికీ చెప్పాలని రాజు నరకాసురుని చంపి మనసాతే పండుగ చేసుకుని విధంగా చరిత్రను వక్రీకరించి తీసుకొచ్చారు. చరిత్ర మార్చే విధంగా మనువాదం ఉంది బహుజలంతా ముందుకు రావాలని మాట్లాడినారు .అనంతరం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా పూల్ అంబెడ్కర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పొట్ల సురేష్, గుంపులసత్య, కృష్ణ దాయం అర్జున్ మండెం సంతోష్ కుమార్ నేతలు రమేష్ జి .రవికుమార్ మీసాల జయరాజు కాపు దాసి రవికుమార్ విజయ్ మరియు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

## దీపావళి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన తాత్కాలిక పటాసుల షాపుల పరిశీలన

**- కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత**



**నిడదవోలు (మనసులో మాట)అక్టోబర్19..** కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుశ్మిత ఆదివారం నిడదవోలు పట్టణంలో ఏర్పాటు చేసిన ఎల్ఈ-5 తాత్కాలిక పటాకుల లైసెన్స్ షాపులను తనిఖీ చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన తాత్కాలిక పటాకుల విక్రయ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక సదుపాయాలు, మరియు లైసెన్స్ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుశ్మిత మాట్లాడుతూ, పటాకుల దుకాణాల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, అనుమతి లేని చోట పటాకుల విక్రయం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా సురక్షిత దూరం పాటిస్తూ పటాకులు కాల్చాలని సూచించారు.

## మర్యాద పూర్వకంగా..

**ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనతో కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ని కలిసిన ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర కమిటీ సభ్యులు**



**ప్రత్తిపాడు (మనసులోనిమాట) అక్టోబరు 19..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఆంధ్రా భద్రాద్రి కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,పత్రి రమణ,గోగుల వెంకటేశ్వరరావు (బుజ్జి),అనంతపల్లి శ్రీను,వెలుగూరి హరేరామ్,పచ్చారి ప్రసాద్,నేతి శ్రీనివాసరావు,చిలకమర్తి వీరభద్రం తదితరులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ని కలిసి ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని సందర్శించాలని,ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులని ఫోటోలు ద్వారా ఆయనకు వివరించి, తరువాయిపనులకోసం నిధులు ప్రభుత్వపరంగాసమ కూ ర్చాలని కోరారు.ఈ సందర్బంగా ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర పర్యటనకు త్వరలోనే వస్తానని,స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో చర్చించి ప్రభుత్వం ద్వారా వెంటనే నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, క్షేత్ర నిర్మాణానికి తన వంతు సహాయంగా సొంత నిధులు కూడా కేటాయిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

## అయ్యప్పస్వామి ఆలయం లో పూజలు



**ముమ్మిడివరం (మనసులో మాట)అక్టోబరు 19:** శ్రీ అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తరా నక్షత్రం రోజును పురస్కరించుకుని ముమ్మిడివరం శ్రీ దర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వివివిఎస్. శర్మ ఆధ్వర్యంలో ఈ సందర్బంగా శ్రీ గణపతి, అయ్యప్ప, సుబ్రమణ్య స్వామి, మాలకపురత్తమ్మ అమ్మవారికి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు..స్వామి శరణ గోషతో ఆలయం మారుమ్రోగగా అధికసంఖ్యలో భక్తులు, స్వాములు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు..



## అనాధ శవాన్ని కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన
# సోషల్ మీడియా...

- దహన సంస్కారానికి సిద్ధపడిన వివేకానంద సేవా సమితి సభ్యులు..
- అనాధ శవంగా మారిన కొత్తల కృష్ణ కుమార్తె అల్లుడు రాజమండ్రి నుండి రాకతో పరిష్కారమైన సమస్య....
- అనాధలకు ఎప్పుడు అండగా ఉంటుంది అన్నా వివేకానంద సేవా ట్రస్ట్ చైర్మన్ మైరాల నాగేశ్వరరావు...

**ఏలేశ్వరం ( మనసులో మాట) అక్టోబర్19...** ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలోనీ పోలీస్ అవుట్ చెక్ పోస్ట్ వద్ద కోత్తల కృష్ణ (68) అనే సాధువు బిక్షం ఎత్తుకుంటూ ఈ ప్రాంతంలో జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం ఉదయం కోత్తల కృష్ణ అనే సాధువు ఆ పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద మృతి చెందిన ఉండటం గమనించిన ఆ చుట్టూ ప్రక్కల చిరు వ్యాపారం చేసుకొంటున్న వారు పలకరించినా యంతకీ జవాబు చెప్పకపోవడం తో వారు ఆ విషయం వివేకానంద ట్రస్ట్ కి తెలపడం తో వారు ఏలేశ్వరం పోలీస్ కి పిర్యాదు చేసారు. అంతే కాక ఈ విషయం సోషల్ మీడియా లో వైరల్ కావడం తో జిల్లా వ్యాప్తంగా వ్యాపించింది. ఈ మేరకు అనాధ సాధువును వివేకానంద సేవా సమితి సభ్యులు ఖననం నిమిత్తం ఏర్పాట్లు చేయగా, సాధువు మరణించాడని అనేక సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టు చేయగా, రాజమండ్రిలోని తుమ్మలవలో నివాసం ఉంటున్న కోత్తల కృష్ణ మరణించాడు





అనే వార్త తెలుసుకుని ఆయన కూతురు యాళ్ల సుజాత,అల్లుడు సత్యనారాయణ ఎర్రవరం గ్రామం చేరుకుని కోత్తల కృష్ణ సాధువు తమ బంధువు అని చెప్పి ఆయన కుమార్తే సుజాత అల్లుడు సత్యనారాయణ వివేకానంద సేవా ట్రస్ట్ వారికీ పోలీస్ వారికీ తెపడం తో అప్పటికే సాధువు కొత్తల కృష్ణ ని బాడీని నిమర్జనం చేసేందుకు సిద్ధం చేయగా అంతలో రాజమండ్రి నుంచి వచ్చిన కొత్తల కృష్ణ కుమార్తె అల్లుడు ఆ శావాన్ని తాము తీసుకువెళ్లి పోతామని తెలపడంతో స్థానికులు మధ్య పంచనామా నిర్వహించి వారి కూడా మృతదేహం తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో వివేకనంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు,సభ్యులు కడలి సత్యనారాయణ,సారా శ్రీను,రాజు,అడపా శివ,కానిస్టేబుల్ రాజు,పల్లి వాసు,యర్రవరం గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రహదారా.. డంపింగ్ యార్డా?

## చెత్తను రోడ్డు పై వేస్తున్న సిబ్బంది

### పట్టించుకోని అధికారులు



**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 19:** చెత్త సేకరణతో పరిసరాలు పరిశుభ్రంగా మారడమే కాదు. అది గ్రామ పంచాయతీలకు ఒక ఆదాయ వనరుగా కూడా గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్తను సేకరించి సెగ్రీగేషన్ షెడ్లకు తరలించి అక్కడే సేంద్రియ ఎరువులు తయారు చేసే దాన్ని విక్రయించడం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం పొందవొచ్చునని ప్రభుత్వం పదే పదే ప్రచారం చేస్తున్నా కొంతమంది అధికారులు, సిబ్బంది పట్టించుకున్న పాపానా పోవడం లేదు

ముమ్మిడివరం నగర పంచాయతీ కొత్తలంక వెళ్లే మార్గంలో ప్రస్తుతం రహదారిపై చెత్తను వేయడంతో ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముమ్మిడివరం నుండి కొత్తలంక వెళ్లే రహదారిలో డంపింగ్ యార్డ్ ఉంది. నగర పంచాయతీలో సేకరించిన చెత్తను సేకరించి అక్కడ దిగుమతి చేస్తుంటున్నారు. సేకరించిన చెత్తను లోపలికి తీసుకువెళ్లి దిగుమతి చేయాల్సి ఉండగా సిబ్బంది రహదారి పైనే దిగుమతి చేస్తున్నారు. సెప్టిక్ ట్యాంకుల ద్వారా సేకరించిన మరుగుదొడ్డి వ్యర్థాలను ఇదే మార్గంలో దిగుమతి చేయడంతో ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతుంది. ఈ మార్గం గుండా ముమ్మిడివరం అగ్రహారం, నేరెళ్ల పాలెం, బందరు పాలెం, కొత్తలంక, పత్సమట్లవారిపాలెం, తోట్లపాలెం, మర్లపాలెం, మెట్ట లంక అయినాపురం, కర్రివానిరేవు, చింతావానిరేవు తదితర గ్రామాలకు చెందిన ప్రజలతోపాటు, నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కొత్తలంక లో గల వలీబాబా దర్గాకు కూడా నిత్యం భక్తులు రాకపోకలు సాగిస్తున్నారు. చెత్తను రహదారిపై వేయడంతో ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

### రూ 43 వేలు నగదు స్వాధీనం : ట్రైనీ ఎస్ ఐ నాగమణి



గోకవరం (మనసులో మాట), అక్టోబరు 19 : ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు చేసిన ట్రైనీ ఎస్ ఐ నాగమణి వారి వద్ద నుండి రూ 43 వేలు నగదు స్వాధీనం చేసుకున్న సంఘటన ఆదివారం గోకవరం మండలంలో జరిగింది. నార్త్ జోన్ డి.ఎస్.పి శ్రీకాంత్ ఆదేశాలమేరకు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యకిషోర్ పర్యవేక్షణలో గోకవరం ఎస్ ఐ పవన్ కుమార్ కి రాబడిన సమాచారం మేరకు ట్రైనీ ఎస్ ఐ నాగమణి వారి సిబ్బంది తో సింగారమ్మ చింత వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.43000/- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గోకవరం మండలంలో ఎవరైనా పేకాటలు, కోడిపందాలు, గుండటా, ఆన్లైన్ బెట్టింగ్ లాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు ప్రజలకు తెలిస్తే నేరుగా ఎస్. ఐ కి వాట్స్ యాప్ నెంబర్ (9440904830) ద్వారా సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇచ్చి వివరాలు గోప్యంగా ఉంచుతామని గోకవరం ఎస్ ఐ. పవన్ కుమార్ తెలిపారు.





### సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై

# విస్తృత అవగాహన

- విలువ ఆధారిత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు
- కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జేసీ వై మేఘా స్వరూప్
- ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా దీపావళి టపాసుల వేడుకలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 19:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకు లభించే ఆర్థిక ప్రయోజనాలు ప్రతి కుటుంబానికీ ఉపయుక్తం అవుతాయని, ఇది నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. వినియోగదారుల అవగాహనతో సరైన బిల్లులు తీసుకోవడం, పన్ను చెల్లింపులో పారదర్శకతతో దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. వ్యాపారులు, వినియోగ దారులు ఇద్దరూ సమానంగా లాభపడే విధంగా ఈ కార్యక్రమం రూపుదిద్దు కున్నదని, ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తున్నామని జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం నగరంలోని పందిరి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రాజమహేంద్రవరం షాపింగ్ ఉత్సవంలో భాగంగా "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా జీఎస్టీ నోడల్ అధికారి వై మేఘా స్వరూప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రదర్శన కం అమ్మకాల స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ గత నెల రోజులుగా "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" పై అవగాహనా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించామని తెలిపారు.



ఇలాంటి పథకాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకే వెళుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు అందించడానికి దోహదపడుతున్నాయని తెలిపారు. వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, మందులు, మిల్క్ ప్రొడక్ట్స్ తదితర విభాగాల్లో పన్నుల్లో తగ్గింపుతో ప్రజలకు లబ్ధి కలుగుతోందని వివరించారు.

జిల్లాలో తయారవుతున్న స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత సేవలు జోడించి వాటిని బ్రాండ్ రూపంలో మార్కెటింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జ్యూట్ బ్యాగ్స్, చేనేత వస్త్రాలు, వంట ఉత్పత్తులు వంటి వాటిని ప్రదర్శనలో ఉంచి విక్రయించే సదుపాయాలు కల్పించామని చెప్పారు. కడియం ప్రాంతంలో పూల వ్యర్థాలతో అగరబత్తులు తయారు చేస్తున్న మహిళా సంఘాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వాటిని దేవాలయాల ద్వారా మార్కెటింగ్ చేయడానికి అవకాశం కల్పించామని వివరించారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలు వలన పన్నుల పారదర్శకతతో పాటు ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు.

బిల్లులు తీసుకోవడం ద్వారా పన్నుల్లో పడే భాగస్వామ్యం ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని, ప్రతి వినియోగదారుడు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. జనరిక్ మందుల వినియోగంపై అవగాహన పెంపు, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, మేక్ ఇన్ ఇండియా - మేకింగ్ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



జిల్లా జాయింట్ కలెక్టర్, జీఎస్టీ నోడల్ అధికారి వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" పై గత నెల రోజులుగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పించామన్నారు.

టీవీలు, ఏసీలు, మిక్సీలు, వాషింగ్ మిషన్ల వంటి ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపుతో రూ.5,000ల నుంచి రూ.15,000ల వరకు లబ్ధి చేకూరుతోందని వివరించారు.

జీఎస్టీ అంశాలపై టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు.

వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ బీ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4,300 అవగాహన కార్యక్రమాలు చేపట్టి, జీఎస్టీ చాంపియన్లు ప్రతి ఇంటికి వెళ్లి ధరల్లో వ్యత్యాసాలపై వివరాలు అందించారని తెలిపారు. ఉత్పత్తులకు తగిన ప్రోత్సాహం, వినియోగదారుల్లో అవగాహన పెంపుతో ఆర్థిక లావాదేవీల పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం సుధాకర్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ టీవీ నాగేశ్వరరావు, జీఎస్టీ అధికారి హుస్సేన్ షరీఫ్, డిప్యూటీ ఏసీ కే సురేష్ కుమార్, సీపీఓ జేడీ, జిల్లా జీఎస్టీ కమాండ్ కంట్రోల్ రూమ్ నోడల్ ఆఫీసర్ వై అప్పలకొండ, అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు, డీఆర్డీఏ పీడీ ఎన్ వీవీఎస్ మూర్తి, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల నాగేశ్వరరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి తదితరులు పాల్గొన్నారు.

**లక్కీ డిప్ విజేతలు.. బహుమతులు**

మొదటి బహుమతి (మిక్సీ గ్రైండర్) వల్లీ (కొవ్వూరు), తనూజ (రాజమహేంద్రవరం), వీటీ శ్రీనివాస్, రెండవ బహుమతి (ఎలక్ట్రిక్ కుక్కర్) కే చిన్ని, డీ దుర్గా భవాని, పీ లక్ష్మీ దివ్య, మూడవ బహుమతి (కుక్కర్) ఎన్ జోగేశ్వరరావు, యూ రామలక్ష్మి, ఎం అనంతరెడ్డి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

# పవన్ కు కృతజ్ఞతగా పాలాభిషేకం



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబర్ 19.** పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం కోనపాపేట ప్రాంతంలో గల ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ ఈ జెడ్ )రైతుల నుండి ప్రభుత్వం గతంలో పరిశ్రమల నిర్మాణానికై సేకరించి మరలా రైతుల కి వెనక్కి ఇచ్చిన భూములను ఉచితంగా రైతుల పేరిట రిజిస్ట్రేషన్లు ఉత్తర్వులు ఇప్పించిన పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎస్ ఈ జెడ్ రైతులు పాలాభిషేకం నిర్వహించారు, ఎస్ఈ జెడ్ పోరాట సమితి రైతులు ఆదివారం కోనపాప పేట గ్రామంలో పెద్ద ఎత్తున కృతజ్ఞతా సభ నిర్వహించి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 900 ల ఎకరాలకు భూమికి భూ రిజిస్ట్రేషన్ కల్పించినందుకు ఇక్కడున్న రైతులు వారి ఆనందాన్ని వ్యక్తపరుస్తూ పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారని అలాగే వారికి మరికొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అందులో భాగంగానే ఇప్పటికే వందల కోట్ల రూపాయల



హెచ్చించి పిఠాపురంలో సర్వతో ముఖాభివృద్ధికి పట్టం కట్టారని అలాగే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని నేడు ప్రతి చిన్న సమస్య తనదైన శైలిలో పరిష్కారం చూపుతున్నారని ఎస్సీ జడ్డు ప్రాంత రైతులు యొక్క గోడును గతంలో స్వయంగా తెలుసుకున్నారని రైతులపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా రైతుల నుండి గతంలో సేకరించిన భూములను ఉచితంగా రిజిస్ట్రేషన్లు రైతుల పేరిట చేసే విధంగా ఉత్తర్వులు ఇప్పించారని, ఈ విషయంలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మరియు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి రైతులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, రైతులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకుడిని మేము ఎన్నడూ చూడలేదని మా సమస్యలను పరిష్కరించిన పవన్ కళ్యాణ్ ను ఎప్పుడు మా నియోజకవర్గం శాశ్వత ఎమ్మెల్యేగా గెలిపించుకుని కృతజ్ఞతలు చూపుకుంటామని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈజెడ్ రైతులు జనసేన నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



### శాలివాహనుల (కుమ్మరి)

# సమస్యల పరిష్కారానికి కృషి..

### రాష్ట్ర శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ ఈశ్వర్

కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 19

శాలివాహనులు (కుమ్మరి వృత్తి) సామాజిక వర్గం క్షేత్ర స్థాయిలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాలివాహన సంక్షేమ సంఘ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ పేరేటి ఈశ్వర్ అన్నారు.కపిలేశ్వరపురం మండలం లోని నల్లూరు గ్రామంలో కుమ్మరి కార్మికులు, ఆ సామాజిక వర్గం వారితో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నారని, ముఖ్యం గా భారతదేశ సంస్కృతి లో ప్రాచీన చరిత్ర ఉన్న కుమ్మరి వృత్తి దారులు పడుతున్న ఇబ్బందుల గూర్చి తాను రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వారి సమస్యలు తెలుసుకుంటున్నాను.కుమ్మరి వృత్తి చేసేందుకు అవసరమైన మట్టి లభించక,కుండలు,దీపం ప్రమిదలు.మట్టి ముకుళ్ళు,వంట పాత్రలు వంటివి చేసి కాల్చేందుకు అనువైన ప్రదేశాలు లేక, తయారు చేసే క్రమం లో అధికారుల ఒత్తిడులు వంటి సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు.ఆన్నారు. కుమ్మరి వృత్తిదారులకు ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇప్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.అలాగే వారికి అవసరమైన యంత్ర పరికరాలు, అను వైన స్థలం, పింఛన్లు ఇప్పించేందుకు ప్రభుత్వం తో మాట్లాడరానున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వర్ ను గ్రామ పెద్దలు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.

# యాదవులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలి

### 25 అసెంబ్లీ, 5 ఎంపి సీట్లు కేటాయించాలని డిమాండ్

### అఖిల భారతీయ యాదవ మహా సభలో తీర్మానాలు



**యానాం (మనసులో మాట), అక్టోబరు 19:** ఆంధ్ర ప్రదేశ్ లో సుమారు 80లక్షలకు పైగా ఉన్న యాదవులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించేలా వచ్చే ఎన్నికల్లో యాదవ సామాజిక వర్గానికి 25 అసెంబ్లీ, 5 ఎంపి సీట్లు కేటాయించాలని తదితర 11 తీర్మానాలను అఖిల భారతీయ యాదవ మహాసభ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆదివారం యానాంలో అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో పుదుచ్చేరి(యానాం), ఆంధ్రప్రదేశ్ శాఖల అఖిల భారతీయ యాదవ మహాసభ సమావేశం ఎపి స్టేట్ అధ్యక్షుడు లాకా వెంగళరావు, పుదుచ్చేరి అధ్యక్షుడు మట్టా సురేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహాసభలో యాదవ కార్పోరేషన్ కు రూ.2వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, అమరావతిలో యాదవుల వసతికోసం యాదవభవన్ నిర్మాణం, పశువుల కాపరుల పిల్లల విద్యకై గురుకుల పాఠశాల, టిటిడి దేవస్థానంలో యాదవులకు మఠం నిర్మాణం, పాలక మండలిలో సభ్యుడిగా నియామకం, శరభయ్య యాదవ్ విగ్రహం ఏర్పాటు, పశువుల మేపుకోవడానికి బంజర భూముల కేటాయింపు, గొర్రెలు, మేకల పెంపకందార్లు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.20లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు, నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిధ్యం తదితర డిమాండ్లను మహాసభ తీర్మానించింది. అనంతరం జాతీయ ప్రధానకార్యదర్శి నుర్తు నరేంద్ర యాదవ్ మాట్లాడుతూ 70ఏళ్లుగా అడుగుతున్న 50శాతంగా ఉన్న బిసి జనాభాకు సమానమైన రిజర్వేషన్లు ఇవ్వాలని శాస్త్రీయంగా నిర్ధారణ చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని దీనిని 9వ షెడ్యూలులో పెట్టాలని కోరారు. తెలంగాణా లో సైతం స్థానికసంస్థల్లో 46 శాతం రిజర్వేషన్లు అమలుకు నిర్ణయం జరిగిందని అది న్యాయ సమీక్షలో ఉందన్నారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్సీ రామారావు, రామచంద్ర యాదవ్, తూర్పుగోదావరి శాఖ అధ్యక్షుడు కుండల సాయికుమార్ యాదవ్, కోన గురవయ్య, పెనుగొండ దుర్గబాబు, మట్టా పుల్లారావు, పుట్టి ఏడుకొండలు, ఏసుబాబు, మొండి సత్యనారాయణ, వీరబాబు, గంగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

### కమిషనర్ రాహుల్ మీనా - పుష్కర ఘాట్ లో ఏర్పాట్ల పరిశీలన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 19:** కార్తీక మాసం నేపథ్యంలో గోదావరి స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పుష్కర ఘాట్ లో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రద్దీకి తగినట్లు ప్రత్యేక కార్యాచరణ సిద్ధంచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. లైటింగ్, సీసీ కెమెరాలు, త్రాగునీరు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకొను గదులు, లాకర్లను పరిశీలించారు. పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టంతో పాటు స్విమ్మర్లను, పడవలను సరిపడా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఘాట్ వెంబడి నది ఒడ్డున ఇసుక వేయించాలని.. అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్తీక మాస దీపోత్సవ వేడుకలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, ఈఈ మాధవి, డీఈ సత్యనారాయణ, ఏఈలు వెంకటేష్, ఆంజనేయులు ఉన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఎట్టకేలకు గోర్స లో ఆలయ భూములు స్వాధీనం

## - మిగిలిన 11 ఎకరాలు కూడా స్వాధీనపరుచుకోవాలని గ్రామస్తుల విన్నపం..






**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 19..** పిఠాపురం నియోజకవర్గం యు, కొత్తపల్లి మండలం గోర్స గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి చెందిన 30 ఎకరాల పైచిలుకు భూమి కొమరగిరి గ్రామంలోనూ కుతుకుడు మిల్లు గ్రామ పరిధిలోను కొందరు వ్యక్తులు కబ్జా చేశారని సీతారామ ఆలయానికి ఆదాయ మార్గాలు లేక ఎంతో చరిత్ర కలిగిన గుడిలో కనీస పూజలు చేయట్లేదని, పలుమార్లు ప్రభుత్వాన్ని గ్రామ ప్రజలు ఆలయ భూములు స్వాధీన పరుచుకుని భూములపై వచ్చే ఆదాయంతో ఆలయంలో దీప దూప నైవేద్యాలు నిర్వహించాలని, ఎంతో చరిత్ర కలిగిన ఆలయం నేడు మరుగున పడుతుందని కనీసం వార్షిక కళ్యాణోత్సవాలు కూడా సక్రమంగా చేయట్లేదని వైదిక కార్యక్రమాలన్నింటినీ వైభవంగా నిర్వహించాలని గోరస ప్రజలు పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించారు ఈ తరుణంలో వాదోపవాదనలు అనంతరం కార్యనిర్వహణా ధికారిని శ్రీ సీతారామ స్వామి వారి ఆలయం బి ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఎట్టకేలకు శుక్రవారం అక్టోబరు 18 నాడు కొమరగిరి గ్రామం లో సర్వే నంబర్ 121, 122లో గల 19 ఎకరాల 92 సెంట్లు దేవాదాయ శాఖ అధికారులు స్వాధీనపరుచుకున్నారు. కుతుకుడుమిల్లి పంచాయతీలో సుమారుగా 11 ఎకరాలు ఆలయ భూమి అన్యక్రాంతం అయిందని దానిని కూడా వీలైనంత త్వరగా స్వాధీన పరుచుకుని ఆలయ అభివృద్ధి కోసం అధికారులు మరియు ప్రభుత్వం పాటుపడాలని గోరస గ్రామ ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు. శుక్రవారం జరిగిన స్వాధీన కార్యక్రమంలో దేవాదయ శాఖ కాకినాడ డిప్యూటీ కమిషనర్ డిఎల్ వి రమేష్ బాబు,జిల్లా దేవాదాయ శాఖ అధికారి కే నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ వి ఫణేంద్ర కుమార్, కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, రెవెన్యూ యంత్రాంగం,పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు ఎస్సైలు వెంకటేష్, మణికుమార్, జానీ భాష, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



**గోర్స సీతారామ స్వామి వారి ఆలయ భూములు కోసం ఎన్నో ఏళ్లగా చేసిన పోరాటాల ఫలితంగా అన్యక్రాంతమైన భూమిలో కొంత భాగాన్ని (19 ఎకరాల 92 సెంట్లు) దేవాదాయ శాఖ అధికారులు స్వాధీనపరచుకోవడం హర్షనీయం, కుతుకుడు మిల్లు పంచాయతీ పరిధిలోగల మిగిలిన 11 ఎకరాల భూమి స్వాధీనపరచుకోవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ..**

**-అయినంపూడి సత్యనారాయణ రాజు, గోర్స గ్రామ నివాసి.**



హెచ్చరిక

కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, గోర్స గ్రామంలో గల శ్రీ సీతారామ స్వామివారి దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయ శాఖకు యు.కొత్తపల్లి మండలం కొమరగిరి గ్రామంలో సర్వే నెం.121, 122 లో య.19.92 సెంట్లు భూమి ఆక్రమణదారుల నుండి ది.18.10.2025న దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకొనుట జరిగినది. కావున సదరు భూమిలోనికి అనుమతి లేకుండా ఎవరైన ప్రవేశించినచో చట్టరీత్యా శిక్షార్హులు.

కార్యనిర్వహణాధికారి
శ్రీ సీతారామ స్వామివారి దేవస్థానం,
గోర్స గ్రామం.



## తణుకు స్త్రీ సమాజం రోడ్డు పరిస్థితి..

# నిత్యం రద్దీయే

తణుకు (మనసులో మాట )అక్టోబర్19 తణుకు లో ప్రతీ ఆదివారం స్త్రీ సమాజం నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు పరిస్థితి చాలా దారుణం ఉంటుంది. నిత్యం ప్రజలు సంచరించే రోడ్డు గా ప్రజలలో నానుడి ఉంది. దుకాణాల వద్ద సరైన అనువైన పార్కింగ్ చేయుటకు ఖాళీ స్థలము లేక వాహన వాహన దారులు నానా అవస్తలు పడుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంకా కనీసం నియమాలు పాటించకుండా దుకాణాల వద్ద ఇష్టం వచ్చినట్లు వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. అమ్మే వాళ్ళూ అలాగే ఉన్నారు, కొనేవాళ్ళూ అలాగే ఉన్నారు అని పలువురు వాపోతున్నట్లు సమాచారం. వాహనాలు నిలుపుదల కోసం అధికారులు స్పందించాలని, ట్రాఫిక్ పోలీసులుతో నియమాలు పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..

## దీపం...

# విభిన్న రూపం



**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 19:** వెలుగుల వెదజల్లే దీపావళి పండుగ.ఒకప్పుడు దీపావళి అనగానే అందరికి ఠక్కున గుర్తుకు వచ్చేది టపాసులు మాత్రమే. ఇంకా చెప్పాలంటే దీపావళి పండుగకు నెలరోజుల ముందు నుంచే చిన్న పిల్లలు చిన్నచిన్న టపాసులు కొనుగోలు చేసి కాల్చుతుండేవారు. అందువల్ల నెల రోజుల పాటు ఎక్కడో ఒక చోట టపాసుల శబ్దం వినిపిస్తు ఉండేది. అయితే ఇప్పుడు కాలానుగుణంగా వచ్చిన మార్పుల వల్ల ప్రజల ఆలోచనా విధానం మారింది. దీనికి తోడు టపాసులు కాల్చడం వల్ల శబ్ద కాలుష్యంతో పాటు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ కారణంగా ప్రజలు టపాసులను కాల్చడం చాలా వరకు తగ్గించారనే చెప్పాలి. కేవలం దీపావళి రోజు మాత్రమే పిల్లల ఆనందం కోసం ప్రజలు టపాసులు కాల్చుతున్నారు. పర్యావరణ ప్రేమికులతో పాటు అనేక మంది విద్యావంతులు దీపావళి పండుగ రోజు కూడా టపాసులకు దూరంగా ఉంటున్నారంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి.

**దీపాలతోనే దివాళీ..**

టపాసులు కాల్చడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలిసిన వారు దీపాలతోనే దివాళీ వేడుకలను జరుపుకుంటున్నారు. ఇక మహిళలు దీపాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అందువల్ల వ్యాపారులు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆధునికతను, సాంకేతికతను కలబోస్తూ నేటి తరానికి నచ్చే రీతిలో అనేక డిజైన్లలో ఈ ఏడాది కూడా దీపాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. పండుగ సమీపిస్తుండటంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా దివ్వెల విక్రయ దుకాణాలు ఒక్కొక్కటిగా వెలుస్తున్నాయి.

**స్టేటస్‌కు తగ్గట్లుగా..**

ప్రస్తుతం ఆధునికత కొత్త పుంతలు తొక్కుతోంది. అందువల్ల నూతనంగా ఇళ్లు నిర్మించుకున్న వారు, పాత ఇళ్లను రీమోడల్ చేసుకున్నవారు వారి ఆర్థిక స్తోమతను బట్టి ఇళ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుంటున్నారు. దీపావళి సందర్భంగా ఇంటి ముంగిట ఏర్పాటు చేసే దీపాలను తమ స్టేటస్‌కు తగ్గట్లు ఉండేలా ఆకర్షణీయమైన వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. వ్యాపారులు కూడా ప్రజల అభిరుచికి అనుగుణంగా దీపాలను అందుబాటులో ఉంచారు. దీంతో మహిళలు తమ ఇంటి ముంగిట ఆకర్షణీయంగా ఉండే ప్రమిదలలో దీపాలను వెలిగించేందుకు మక్కువ చూపుతున్నారు. ఈ కారణంగా కొంత మంది కాస్త ఖరీదైనా సరే ఆకర్షణీయంగా ఉండే వెరైటీ దీపాలను కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఒకప్పుడు మట్టిదీపాలు మాత్రమే అందుబాటులో ఉండేవి. అయితే ఇప్పుడు మట్టి ప్రమిదలతో పాటు వివిధ రకాల మోడల్స్‌లో పింగాణి దీపాలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్క దీపం రూ.5 నుంచి రూ.200 వరకు ధర పలుకుతుంది. దీనికితోడు దీపావళి రోజు లక్ష్మీపూజ ఎంతో ప్రత్యేకమైనది. అందువల్ల వ్యాపారులు లక్ష్మీదేవి ప్రతిమలను కూడా అందుబాటులో ఉంచారు.

## పంచాయతీలకి

# ముందస్తు ఎన్ని 'కలా'

### - మేమే పోటీ చేస్తామంటూ 'ఆశావాహులు'

### - ఇప్పటి నుండే తాయిలాలు ప్రకటిస్తున్న సర్పంచ్ అభ్యర్థులు




**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 19 :** స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలలు ముందుగానే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. వచ్చే 2026 జనవరి లోనే ఎన్నికలు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని ఎన్నికల కమిషన్ ను కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల సంఘం ప్రీ షెడ్యూల్ ను ప్రకటించింది. వాస్తవానికి ఏప్రిల్ నెల వరకూ ఇప్పుడున్న ప్రజా ప్రతినిధులకు గడువు ఉంది. కానీ ముందస్తు గా ఎన్నికల జరిపిస్తామంటూ చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారని అన్నట్టు కూటమి నేతలు చెప్తున్నారు. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం గాని, ఆ శాఖ కి ప్రతినిధ్యం వహిస్తున్న పవన్‌కళ్యాణ్ గాని ముందస్తు స్థానిక ఎన్నికల పై ఎటువంటి అధికార ప్రకటన చేయలేదు. కానీ అదిగో ఇదిగో అంటూ జనవరి లో ఎన్నికలు పెట్టేస్తారంటూ పెద్ద ఎత్తున ఊహాగానాలు, చర్చలు సాగుతున్నాయి డా. బీ. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 మండలాల పరిధిలో 385 గ్రామ పంచాయతీ లు ఉన్నాయి.సుమారుగా 300 కి పైగా ఎంపీటీసీ స్థానాలు, 22 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎన్నికలు సంఘం సిద్ధమవుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల పదవీ కాలం వచ్చే ఏడాది ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు కార్యకలాపాలను నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ లేఖ రాసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 2వ తేదీ నాటికి గ్రామ పంచాయతీల పదవీ కాలం ముగియనుంది. అప్పటిలోపు ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. అందుకోసం సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు, డీలిమిటేషన్, ఖరారు వంటి ముందస్తు ఎన్నికల కార్యకలాపాలను పూర్తి చేయాల్సి ఉంది.

**ప్రీ ఎలక్షన్ షెడ్యూల్:**

- డీలిమిటేషన్, రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియను అక్టోబరు 15లోగా పూర్తి చేసుకోవాలి.
- అక్టోబరు 16 నుంచి నవంబరు 15లోపు వార్డుల వారీ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి.
- నవంబరు 1 నుంచి 15 దాకా రిటర్నింగ్ అధికారులను నియమించుకోవాలి.
- నవంబరు 16 నుంచి పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకుని తుది జాబితా సిద్ధం చేయాలి.
- నవంబరు 30 లోగా ఎన్నికల కసరత్తు పూర్తి చేయాలి.
- రిజర్వేషన్ల ప్రక్రియను డిసెంబరు 15 లోగా పూర్తి కావాలి.
- డిసెంబరు చివరి వారంలో రాజకీయ పార్టీలతోను, సీనియర్ అధికారులతోను సమావేశం నిర్వహించాలి.
- 2026 జనవరి నుంచి గ్రామ పంచాయతీలకు, జూలై నుంచి ఎంపీటీసీ/జెడ్పీటీసీలకు ఎన్నికల ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని నిఎం సాహ్నీ ప్రకటించారు.

**ఆశావాహుల్లో ఉత్సాహం :**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కు ఇంకా ఆరు నెలలు సమయం ఉంది. అయితే ఎన్నికల నిర్వహణ పై ఈసీ కసరత్తు చేస్తోంది. షెడ్యూల్ కంటే మూడు నెలలు ముందుగానే ఎన్నికలు పెట్టేస్తున్నట్లు ప్రచారం ఊపందుకుంటున్న నేపథ్యంలో ఆశావాహులు ఉత్సాహం చూపుతున్నారు. గత ప్రభుత్వం లో వాలంటీర్ వ్యవస్థ కారణం గా పంచాయతీ సర్పంచ్ లు ఉత్సవ విగ్రహాలు మాదిరి ఉండటం తో సర్పంచ్ ఎన్నికలకి అభ్యర్థులు దూరంగా ఉండేవారు. ప్రస్తుతం వాలంటీర్ వ్యవస్థ కూటమి ప్రభుత్వం రద్దు చేయడం తో పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేయడానికి అభ్యర్థులు చాలా ఉత్సాహం చూపుతున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇంకా రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభం కాకుండానే తమకి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ప్రజలను, గ్రామ పెద్దలను స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లు మద్దతు కావాలని అడుగుతున్నారు. పోటీ చేయడం కోసం ఆర్థిక వనరులు పై దృష్టి సారిస్తున్నారు.

**ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికలకి వెళ్తుందా!**

జిల్లాలోని 385 పంచాయతీ లలో సుమారుగా 15,43,215 మంది జనాభా ఉన్నారు. ఒక్కొక్కరికి రూ. 550 చొప్పున ఏడాది కి రూ. 84.87 కోట్లు రావాల్సి ఉంది. కేంద్రం ఇచ్చిన గత ఏడాది, ఈ ఏడాది ఆ రెండు క్వార్టర్ లు కలిపి ఇంచుమించు రూ 84 కోట్ల రూపాయలను గ్రామ పంచాయతీ లకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 15 వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించింది. 2024–25 సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఒక క్వార్టర్ సొమ్మును గత ఏడాది మంజూరు చేసింది. అలానే 2025–26 కు సంబంధించి తొలి క్వార్టర్ నిధులు జూలై లో విడుదల చేసింది. ఈ రెండు క్వార్టర్ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించింది.15 ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోవడం తో పంచాయతీ లు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య సమస్య వేధిస్తుంది. కూటమి ప్రభుత్వం వొచ్చి సుమారుగా ఏడాదిన్నర కావస్తున్నా సూపర్ సిక్స్ పథకం లో కొన్ని మాత్రమే అమలు అయ్యాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లికి వందనం పేరిట ప్రతీ బిడ్డకి రూ. 15 వేలు, వృద్ధాప్య పెన్షన్ 4 వేలు, ఫ్రీ బస్సు వంటి పథకాలు అమలు చేయడం ద్వారా స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఈసర్పంచ్ ఎన్నికలలో విజయం సాధిస్తామని, ప్రత్యర్థి పార్టీ లకి డిపాజిట్ లు కూడా దక్కనివ్వమని కూటమి కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత చంద్రబాబు పాలన చూస్తే ఏనాడు సమయానికి స్థానిక ఎన్నికలను నిర్వహించలేదు. ఆరు నెలలు నుంచి ఏడాది కాలం పాటు ప్రత్యేక అధికారుల పాలన లోనే పంచాయతీ ని కొనసాగించేవారు. ఇప్పుడు కూడా అదే పంథాను కొనసాగిస్తారా లేదా స్థానిక ఎన్నికల సమరం లో పాల్గొంటారా అనేది తెలియాలి




## ఉర్రూతలూగించిన ఘంటశాల, బాలు పాటల

# 'ఆపాత మధురాలు'

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు19:** 'సొగ్గాడు శ్రీ శోభన్ బాబు కల్చరల్ (ఫ్రెండ్స్) సర్కిల్' ఆధ్వర్యంలో శోభన్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు దొండపాటి సుబ్రహ్మణ్యం నిర్వాహణలో ఆదివారం రాత్రి విక్రమ హాల్ లో నిర్వహించిన పద్మశ్రీ ఘంటశాల, పద్మభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటల కలయికతో "ఆపాత మధురాలు" సినీ సంగీత విభావరి ఉర్రూతలూగించింది. జూనియర్ ఘంటశాల బిరుదు పొందిన కాకినాడకు గాయకుడు పీవీ రమణ నిర్వహించిన సినీ సంగీత విభావరి వీనుల విందుగా సాగింది. ఈ సంగీత విభావరిలో పలువురు గాయనీ గాయకులు పాడిన పాటలు విని శ్రోతలు మైమరిచారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ గాయకునిగా పేరుగాంచిన పీవీ రమణను దొండపాటి సుబ్రహ్మణ్యం సారధ్యంలో పీవీఎస్ కృష్ణారావు, ఆలీ, రామచంద్రమూర్తి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ అంతర్జాతీయ గాయకుడు పీవీ రమణ అని అభినందించారు. తన గాన మాధుర్యంతో ఘంటశాలను జ్ఞప్తికి తెస్తున్నారని కొనియాడారు. స్వరనిధి, గాయక రత్న, గాయక సేవా శిరోమణి బిరుదులతో పాటు అమెరికాలో సంగీత విభావరి నిర్వహించి గాయక సార్వభౌమ బిరుదు అందుకోవడం అందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా శోభన్ బాబు ఫ్యాన్స్ సేవా సమితి గౌరవాధ్యక్షుడు అల్లు బాబి, కళాతృష్ణ పీవీఎస్ కృష్ణారావు, రాయుడు చంద్రకుమార్, బర్రే సుబ్రహ్మణ్యం, మైలవరపు నాగేంద్రప్రసాద్, డీఎస్ ప్రభాకరరావు, పాటల అభిమాని కేశవ సత్యనారాయణ, టీ వెంకట రవి, కాళిమాని కసిరెడ్డి రాం బాబు, ఆకుల రామచంద్ర రావు, యేరుకొండ వెంకటేష్ పాల్గొన్నారు.

## జ్యోతుల పుట్టినరోజు కేక్ కట్ చేసిన పల్లెల బాబి



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 19 :** గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షులు పల్లె ల బాబి ఆధ్వర్యంలో శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులతో కలిసి గోకవరం పంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో కూటమి ప్రధాన నాయకులు పాల్గొని ఉన్నారు

## విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా

# కూటమి ప్రభుత్వం

### - తణుకు ఆరిమిల్లి ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడి

### - ఏపీజేఎంఏ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



**తణుకు ( మనసులో మాట) అక్టోబర్ 19...** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తణుకు గమిని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎం.ఎస్.ఆర్. ఆంజనేయులు (ప్రగతి రాజా) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య కీలక దశ అని ఈ సమయంలో విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ తీసుకోవడం ద్వారానే ఉత్తమ పౌరులుగా తయారవుతారని చెప్పారు. గత ప్రభుత్వం విధానాల కారణంగా విద్యా వ్యవస్థ ఇబ్బందులు పాలైందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. స్కూలు విద్య నుంచి కళాశాల విద్య వరకు నాణ్యమైన విద్య అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా ప్రైవేటు కళాశాలలు కూడా యాజమాన్యాలు విశేష కృషి చేస్తున్నాయని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల ద్వారా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం జిల్లాలో వివిధ ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఉన్న అధ్యాపకులను ఎమ్మెల్యే రాధాకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఐఈవో గొల్ల ప్రభాకర్, అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వ్యవస్థాపకులు లక్ష్మీపతి ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకట ప్రసాద్, అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వరరావు, జి.సాంబశివరావు డి.ప్రభాకర్, ఎస్.సి.శేఖర్ రావు, వై. శివ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సహాయం నిండు ప్రాణాలు నిలబెట్టింది..

**తణుకు (మనసులో మాట )అక్టోబర్ 19..** తణుకు జి ఎస్.ఈ హెచం( అనాధ శరణాలయంలో) ఉన్న పాపకు బ్లడ్ ఇన్ఫెక్షను గురికాగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అమ్మ ఆర్గనైజేషన్ ను సంప్రదించగా.. సోషల్ మాధ్యమాల్లో ఫండ్ రైజింగ్ కొరకు పోస్ట్ చేయగా.. అమ్మ ఆర్గనైజేషన్ గ్రూప్ సభ్యులు మరియు నాయకులు, ప్రజల నుండి సుమారు 17,200 రూపాయలు వచ్చిన సొమ్ము జిఎస్.ఈ హెచం నిర్వాహకుల చేతుల మీదుగా అమ్మ ఆర్గనైజేషన్ టీం పాపకు అందజేయడం జరిగింది. ఆర్థిక సహాయం అందించిన వారికి ధన్యవాదములు తెలియజేశారు. వారు చేసే మంచి కార్యక్రమాల్లో ఫుడ్ డొనేషన్, బ్లడ్ డొనేషన్, అనాథ శవాల దహన సంస్కరణలు, అంబులెన్స్ 90% మెడికల్ సర్వీసెస్ ప్రతి ఒక్కరూ భాగస్వాములు .. అమ్మ ఆర్గనైజేషన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా తమ వంతు కృషి చేయాలని కోరారు.






Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*